# పల్లె వెలుగు

తెలుగు
జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 48 | మంగళవారం 18-02-2025 | పేజీలు : 12 | వెల-6


## సార్ మా గ్రామంలో ఒక్క బింద పది రూపాయలు పెడితే నీళ్లు,

## లేదు అంటే నీళ్లు కరువు,,,,

**సచివాలయాలు ఉండి మా గ్రామంలో ఆఫీసర్లు ఉన్నా ఒకటే లేకున్నా ఒకటే,,,,,**

**మా గ్రామాన్ని వైపు చూడండి సార్,,,,**

**ఫోన్ ద్వారా సమస్యలు చెప్పితే బ్లాక్ లిస్ట్ పెట్టిస్తున్న గ్రామ పంచాయతీ అధికారులు ,**



పెద్దకడబూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 17 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కర్నూలు జిల్లా పెద్ద కడుబుర్ లోని ఎంపీడీవో కార్యాలయంలో రాయలసీమ అభ్యుదయ విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లకు వినతిపత్రం అందజేశారు ఈ సందరరేగా విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఖాజా క ృష? మాట్లాడుతూ కంబదహాల్ గ్రామంలో నీటి సమస్య తీవ్రంగా ఉందని ప్రస్తుతం ఉన్న బోర్లలో ఒక బోరు పూర్తిగా ఎండిపోయి నీరు రాకపోవడంతో గ్రామంలో వేసవి ఆరంభంలోనే తీవ్ర నీటి ఎద్దటి ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు ప్రస్తుతం గ్రామంలో ప్రైవేట్ జనరల్ వాటర్ ప్లాంట్ ద్వారా పది రూపాయలు ఒక ఒక బిందె నీటిని కొనుక్కొని ప్రజలు తాగుతున్నారు పంచాయత్ సెక్రెటరీ చూసి చూడకుండగా వ్యవహరిస్తున్నారు ఆఫీసుకు ఎప్పుడు వస్తున్నారో లేదు ప్రజలకు తెలియడం లేదు, పంచాయత్ ఆఫీస్ లకి పరిమితమవుతున్నారు గాని సమస్యలు మాత్రం పక్కదారి పట్టిస్తున్నారు గవర్నమెంట్ గ్రామ సచివాలయాలు గ్రామాల్లో సమస్యల కోసం పెడితే అధికారులు మాత్రం కుర్చీలకే పరిమితం అవుతున్నారు ప్రజలు ఎవరు చెప్పుకోవాలని నీటి సమస్యను పరిష్కరించాలని వారు అధికారులను కోరారు లేనియెడల జిల్లా కలెక్టర్ కార్యాలయంకు ధర్నా చేపడతామని వారు హెచ్చరించారు







**కోడ్ లేని జిల్లాల్లో అర్హులకు వెంటనే రేషన్ కార్డులు జారీ చేయండి** 2లో

**ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిశాక అన్ని జిల్లాల్లో..**

**అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం**

**కొత్త కార్డుల డిజైన్లను పరిశీలించిన సీఎం**

**ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం**

**కలెక్టర్లు, ఎస్పీలకు ముఖ్యమంత్రి ఆదేశం**


రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో లేని జిల్లాల్లో అర్హులైన వారందరికీ వెంటనే రేషన్‌కార్డులు జారీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అ?ధికారులను ఆదేశించారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత మిగిలిన అన్ని జిల్లాల్లో కొత్త కార్డులు ఇవ్వాలని, అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. సోమవారం పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి పౌరసరఫరాల శాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాపాలనలో వచ్చిన అర్జీలు, కులగణనతోపాటు గ్రామసభలు, మీ సేవల్లో వచ్చిన దరఖాస్తులన్నింటినీ పరిశీలించే ప్రక్రియను వేగంగా పూర్తిచేయాలన్నారు. అర్హులైన వారందరికీ కొత్త కార్డులు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు.

## తిరుపతిలో అంతర్జాతీయ దేవాలయాల సదస్సును ప్రారంభించిన సీఎం చంద్రబాబు

**తిరుపతిలో మూడ్రోజుల పాటు అంతర్జాతీయ దేవాలయాల సదస్సు**

**58 దేశాల నుంచి ప్రతినిధుల రాక**

**ముఖ్య అతిథులుగా ఏపీ సీఎం చంద్రబాబు, మహా సీఎం ఫడ్నవీస్, గోవా సీఎం సావంత్** వివరాలు 2లో



## పార్టీ ఏదైనా.. పాగా మాదే!



## ఆక్రమణల చెరలో ప్రభుత్వ భూములు

**తాళ్లూరు మండలంలో వందల ఎకరాలు పరులపరం**

**పట్టించుకోని అధికారులు** 2లో

మండలంలో ప్రభుత్వ భూముల ఆక్రమణల పర్వం జోరుగా సాగుతోంది. ఇప్పటికే వందల ఎకరాలు పరులపాలైంది. రూ.కోట్ల విలువచేసే భూముల్లో పాగా వేసిన కబ్జారాయుళ్లు వాటిలో యథేచ్ఛగా పంటలు సాగు చేస్తున్నారు. కొందరు దర్జాగా బోర్లు సైతం వేశారు. సంబంధిత శాఖల అధికారులు పట్టించుకోకపోవడం వీరికి ఊతం ఇస్తోంది.

## శ్రీశైలం బ్రహ్మోత్సవాలకు సీఎం చంద్రబాబుకు ఆహ్వానం

**ఈ నెల 26న మహా శివరాత్రి**

**శ్రీశైలంలో ఫిబ్రవరి 19 నుంచి మార్చి 1 వరకు బ్రహ్మోత్సవాలు**

**సీఎం చంద్రబాబుకు ఆహ్వానపత్రిక అందించిన శ్రీశైలం ఆలయ ఈవో**



## మహా కుంభమేళాలో మంత్రి లోకేష్ దంపతుల పుణ్యస్నానాలు



ప్రయాగరాజ్ (యుపి): చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 17 పల్లె వెలుగు ప్రయాగరాజ్ మహా కుంభమేళాలో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ దంపతులు పుణ్యస్నానాలు చేశారు. త్రివేణి సంగమం షాహి స్నానఘట్టంలో సాంప్రదాయబద్ధంగా స్నానాన్ని ఆచరించి గంగాదేవికి పూజలు చేసి, హారతులు ఇచ్చారు. పిత ృదేవతలను స్మరించుకుంటూ బ్రాహ్మణులకు వస్త్రదానం చేశారు. పూర్వీకులకు మోక్షమార్గాన్ని ప్రసాదించాలంటూ గంగాదేవిని ప్రార్థించారు. కుంభమేళా ప్రాంగణంలో ప్రతిధ్వనించే కీర్తనలు, నదీ సంగమం వద్ద పవిత్ర పూజల మధ్య ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో లోకేష్ దంపతులు మమేకమయ్యారు. మహా కుంభమేళా ఆధ్యాత్మిక కార్యక్రమం మాత్రమే కాదు.. ఇది భారతదేశ సాంస్క ృతిక, ఆధ్యాత్మిక వారసత్వం. నమ్మకం, ఆచారాలు, ఆధ్యాత్మిక జ్ఞానంతో ముడిపడి ఉన్న శక్తిమంతమైన వేడుక. మానవత్వం, ఆధ్యాత్మికత మధ్య సంబంధాన్ని, లోతుగా నాటుకుపోయిన భారతజాతి విలువలను ప్రతిబింబిస్తుంది. పవిత్ర నదుల్లో ఆచరించే స్నానం, దానం, హ ృదయ పూర్వకమైన భక్తి మోక్ష మార్గాన్ని చూపిస్తాయని కోట్లాదిమంది నమ్మకం. కుంభమేళాలో స్నానాలు, పూజాధికాల అనంతరం లోకేష్ దంపతులు కాశీ విశ్వేశ్వరుని ఆలయాన్ని సందర్శించేందుకు వారణాసి బయలుదేరి వెళ్లారు





ప్రజలే ఫస్ట్ అనే విధానంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, దీనికి అనుగుణంగానే అన్ని శాఖల్లో, స్థాయిల్లో అధికారులు ఉద్యోగుల పనితీరు ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రతి ప్రభుత్వ కార్యక్రమం అమలు పట్ల ప్రజల్లో సంత ృప్తి కనిపించాలన్నారు. ఏదైనా పాలసీలోనో, అమలులోనో లోపాలు, తప్పులు ఉంటే సరిదిద్దాలన్న ఆయన...అమలులో మాత్రం అలసత్వం, నిర్లక్ష్యం, అవినీతిని సహించబోనని తేల్చిచెప్పారు. శాఖల పనితీరుపై నిరంతరాయంగా సర్వేలు జరిపి నివేదికలు తెప్పిస్తామన్నారు. ప్రజలిచ్చే రేటింగ్ ఆధారంగా వారానికి నాలుగు విభాగాలపై చంద్రబాబు సమీక్ష చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులోభాగంగా సోమవారం దీపం పథకం, రేషన్ బియ్యం పంపిణీ, ఆర్టీసీ సర్వీసులు, చెత్త నుంచి కంపోస్ట్ తయారీ వంటి కార్యక్రమాలపై ప్రజా స్పందన తీరును సమీక్షించారు. "మొక్కుబడి పనితీరుతో మార్పు రాదు. అనేక కష్టాలు, సవాళ్లను అధిగమించి సంక్షేమ కార్యక్రమాలు, అభివ ృద్ధి పనులు చేస్తున్నాం. వీటి ఫలితాలు రావాలంటే వాటి అమలు అత్యంత పారదర్శకంగాను, సమర్థవంతంగాను ఉండాలి. గత ప్రభుత్వానికి మా ప్రభుత్వానికి మధ్య పాలనలో స్పష్టమైన వ్యత్యాసం కనిపించేలా మార్పు వచ్చిందనే అభిప్రాయం ప్రజల్లో కలగాలి. ఆ దిశగా అన్ని వ్యవస్థలు పని చేయాలి. అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలి. సాధ్యమైనంత ఎక్కువగా టెక్నాలజీ వాడాలి." అని సీఎం సూచించారు.

-మిగతా 2లో

**ప్రతి స్కీమ్, కార్యక్రమంపై సంతృప్తి కనిపించాలి**

**అలసత్వంతో ఉంటే బాధ్యులపై చర్యలు**

**పథకాల అమలుపై జిల్లాలకూ రేటింగ్**

**వారానికి ఓసారి 4 శాఖలపై సమీక్షిస్తా: సీఎం**

**పాలసీలో తప్పులు ఉంటే సరిదిద్దండి...**

**నిరంతరం అభిప్రాయ సేకరణ జరపాలి**

**అధికారులకు చంద్రబాబు ఆదేశాలు**

## జనసేన ఆవిర్భావ వేడుకలపై కీలక నిర్ణయం



జనసేన ఆవిరావే వేడుకలకు సంబంధించి ఆ పార్టీ కీలక ప్రకటన చేసింది. మార్చి 14న జనసేన ఆవిరావే వేడుకలు జరగనున్నాయి. ఈ వేడుకలను జనసేనాని పవన్ కల్యాణ్ నియోజకవర్గం పిఠాపురంలో నిర్వహించాలని జనసేన నిర?యించింది. సార్వత్రిక ఎన్నికల్లో జనసేన 100 శాతం స్ట్రైక్ రేట్ తో ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. కూటమి ప్రభుత్వ ఏర్పాటులో జనసేన కీలకపాత్రను పోషించింది. ఘన విజయం తర్వాత మొదటి ఆవిరావే సభ కావడంతో... సభకు భారీ ఏర్పాట్లు చేయనున్నారు. పవన్ కల్యాణ్ ప్రతిపాదన మేరకు ఈ నిర?యం తీసుకున్నారు.

**బండి సంజయ్‌కి మహేశ్ కుమార్ గౌడ్ సవాల్**



# ప్రజలే ఫస్ట్.. ఇదే మా విధానం

ప్రతివారం నాలుగు శాఖల్లో పథకాలు, కార్యక్రమాల అమలుపై ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుని దానిపై సమీక్ష చేస్తానని తెలిపారు. ప్రతిశాఖ గాడిన పడాలని, సేవల్లో మార్పు కనిపించాలని కోరారు. ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు అయ్యిందని గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకూ ప్రతి వ్యవస్థలో, విభాగంలో మార్పు కనిపించాలన్నారు. పథకాలు, కార్యక్రమాల అమలు విషయంలో జిల్లాలవారీగా కూడా ర్యాంకులు ఇస్తామని, వెనుకబడి ఉన్న జిల్లాల కలెక్టర్లు దీనికి అనుగుణంగా పని చేయాలని స్పష్టం చేశారు. దీపం పథకం: దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్ల డెలివరీ విషయంలో లబ్ధిదారుల నుంచి అక్కడక్కడా ఫిర్యాదులు రావడంపై చంద్రబాబు అధికారులను వివరణ కోరారు. సిలిండరు డెలివరీ చేసే సమయంలో డబ్బులు అడుగుతున్నట్లు వచ్చిన ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డెలివరీలో ఫిర్యాదులు వస్తే ఏజెన్సీపై వేటు వేయాలన్నారు. సిలిండర్ డెలివరీ అయిన 48 గంటల్లోగా డబ్బు ఖాతాలో పడటం లేదని కొంత మంది ఫిర్యాదు చేశారని తెలిపారు. ఇందుకు కారణాలు విశ్లేషించి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ఆర్టీసీ సర్వీసులు: ఆర్టీసీ బస్సు సమయానికి బయలుదేరి... నిర్దేశించిన సమయానికి గమ్యానికి చేరుకుందా అనేదానిపై ప్రయాణికుల నుంచి తీసుకున్న ఫీడ్‌బ్యాక్‌పై సమావేశంలో చర్చించారు. ప్రయాణికుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవడానికి ప్రతి బస్సులో క్యూఆర్ కోడ్ అందుబాటులో ఉంచాలని సీఎం సూచించారు.

బస్‌స్టాండ్‌లో మౌలిక సదుపాయాలపై (తాగునీరు, టాయిలెట్లు, కుర్చీలు) ప్రయాణి కులు అసంతృప్తి వ్యక్తం చేశారని నివేదిక చెప్పగా.. దాన్ని సరిదిద్దాలని సీఎం సూచించారు. చెత్త నుంచి కంపోస్ట్ తయా రీ : పంచాయతీ రాజ్‌శాఖ పరిధిలో గ్రామాల్లో ఏర్పాటు చేసి న చెత్త నుంచి కంపోస్ట్ తయారీ కేంద్రాల పనితీరుపై సీఎం ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. 'మీ గ్రామంలో కంపోస్ట్ తయారీ కేంద్రం ఉందా? పని చేస్తోందా? అది ఉపయో గపడుతుందా లేదా?' అనే ప్రశ్నలతో గ్రామస్థుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకు న్నారు. 5,859 గ్రామాల నుంచి ఈ మేరకు సమాచారం తీసుకున్నారు. ఈ కేంద్రాలు మరింత ఎఫెక్టివ్‌గా పని చేయాలని ప్రజలు కోరుకుంటున్నట్లు సర్వే ద్వారా వెల్ల డైంది. 2014-19 మధ్య కాలంలో చెత్త నుంచి కంపోస్ట్ తయారీ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఈ కార్యక్రమాన్ని గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని విమర్శించారు. రేషన్ సరుకుల పంపిణీపైనా ఫీడ్ బ్యాక్ ఆధారంగా సమీక్ష జరిపా రు. రేషన్ సరుకుల పంపిణీలో తీసుకోవాల్సిన దాని కంటే ఎక్కువ ధర తీసుకుంటున్నారని అక్కడక్కడా లబ్ధిదారుల నుంచి వచ్చిన ఫిర్యాదులపై అధికారులను సీఎం ప్రశ్నిం చారు. రేషన్ వ్యవహారంలో అవినీతి ఉండకూడదని స్పష్టం చేశారు. రేషన్ బియ్యాం ఇంటింటికీ సరఫరా పై వస్తున్న ఫిర్యాదులపైనా లోతుగా విచారణ జరపాలని అధికారులను సీఎం ఆదేశించారు.

# పార్టీ ఏదైనా.. పాగా మాదే!

ఏపార్టీ అధికారంలో ఉంటే ఆ పంచన చేరి ఆక్రమిత భూములను అనుభవిస్తున్నారు. దేవుని మాన్యాలు, వాగు పోరంబోకు భూములను కూడా వదలడం లేదు. మండలంలోని గుంటిగంగ, నాగంబొట్లపాలెం, బొద్దికూరపాడు, మన్నేపల్లి తదితర గ్రామాల్లో ప్రభుత్వ భూములను పోటీపడి ఆక్రమించుకున్నారు. ఆ భూముల విలువ రూ.కోట్లలో ఉంటుంది. రికార్డుల్లో ప్రభుత్వ భూములుగా ఉన్నా ఆక్రమణదారులు మాత్రం తమవిగా అభివృద్ధి చేసి సాగు చేసుకుంటూ ఫలాలు పొందుతున్నారు.

**కొన్ని చోట్ల పంటల సాగు.. మరికొన్ని చోట్ల ప్లాట్లు** సోమవరప్పాడు గ్రామానికి చెందిన సుబ్బన్న చెరువుసర్వే నంబర్లు 324, 325, 326లలోని 61.24ఎకరాలు, ఆదేగ్రామంలో సర్వేనెంబర్336, 337, 322/1లలోని 23.72 ఎకరాలను ఆక్రమించారు. సొంతంగా బోర్లు వేసుకుని పంటలు, సుబాబుల్ వంటి పంటలు సాగు చేస్తున్నారు. దీనికితోడు వాగుపోరంబోకు భూమిసర్వే నంబర్ 336లో 6.36 ఎకరాలు, 339లో6.72ఎకరాలు, 337లో 5.82 ఎకరాల భూమిని ఆక్రమించి సాగు చేస్తున్నారు. అదంతా రికార్డుల్లో చెరువుగా ఉంది. ఇదే గ్రామ రెవెన్యూ పరిధిలో తూర్పుగంగవరం-చీమకుర్తి ప్రధాన రోడ్డు మార్గంలో గల సర్వే నంబర్ 231/1,231/2లోని 2.36 ఎకరాల వాగు భూమిలో శాశ్వత భవనం, గేదెల షెడ్లు నిర్మించారు. కొంతస్థలంలో ప్లాట్లు వేసి అమ్మకానికి సిద్ధం చేశారు.

**చెన్నకేశవస్వామి ఆలయ భూమి హాంఫట్** మన్నేపల్లి గ్రామంలో చెన్నకేశవస్వామికి చెందిన 63ఎకరాల భూములను దారంవారిపాలెం, విఠలాపురం, మన్నేపల్లి గ్రామాలకు చెందిన ఆక్రమణదారులు సాగు చేస్తున్నారు. చెన్నకేశవ స్వామికి చెందిన సర్వే నంబర్లు 130/1లో 6.02ఎకరాలు, 134లో 12.10ఎకరాలు, 457/1లో14.46 ఎకరాలు, 545లో 16.92 ఎకరాలు, 621/1లో 10.90 ఎకరాలు, 621/3లో0.63, 675/5లో 0.96 ఎకరాలతోపాటు మన్నేపల్లి చెన్నకేశవస్వామికి చెందిన భూములు కూడా అన్యాక్రాంతమయ్యాయి. ఇప్పటికి రెవెన్యూ రికార్డుల్లో చెన్నకేశవస్వామి పేరిటనే ఆ భూములు ఉన్నాయి. బొద్దికూరపాడు గ్రామానికి చెందిన చెరువులో దాదాపు 30 ఎకరాలు ఆక్రమణకు గురైంది. నాగంబొట్లపాలెం గ్రామంలో 675/5 లోని అటవీ భూములు, రెవెన్యూశాఖకు చెందిన పాపిరెడ్డికుంట, రామయ్య కుంటలో దాదాపు 14ఎకరాల భూమిని ఆక్రమించి సాగు చేస్తున్నారు.

**విచారించి చర్యలు తీసుకుంటాం** జె.ఇమ్మానియేల్‌రాజు, ఇన్‌చార్జ్ తహసీల్దార్, తాళ్లూరు ప్రభుత్వ భూములు ఆక్రమణలు జరిగిన గ్రామాల్లో విచారణ చేయిస్తాం. ఆ నివేదికలను జిల్లా యంత్రాంగానికి అందజేస్తాం. వారి సూచన మేరకు ఆక్రమణదారులపై చర్యలు తీసకుంటాం. నొప్పులు అధికమవడంతోపాటు మూడుసార్లు గుండెపోటుకు గురైనట్లు సమాచారం. మరోవైపు వైద్యసేవలు పొందుతూనే ఆమె కోమాలోకి వెళ్లడంతో వెంటిలేటర్ కూడా ఏర్పాటు చేశారు. అయినా ఆమె ఆదివారం సాయంత్రం మృతి చెందారు.

## అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు ఎలాంటి లోపాలు ఉండకూడదు: ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ





**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 17 పల్లె వెలుగు** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి జరగబోయే బ్రహ్మోత్సవాలకు భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పేర్కొన్నారు సోమవారం నంద్యాల లోని ఆర్డీవో కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో రివ్యూ సమావేశం జరిగింది సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో వచ్చే భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూసుకోవాలని పోలీసు మరియు రవాణా శాఖ అధికారులకు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆదేశించారు ఇటీవల చాలా ప్రాంతాల్లోతొక్కిసలాటలో గాయాలు కావడం భక్తులు చాలా ఇబ్బందులకు గురవడం జరుగుతున్నాయని. అలాంటివి లేకుండా అహోబిలం బ్రహ్మోత్సవాలు జరుగుతాయి అన్నారు భక్తులకు ఏమైనా సమస్యలు వచ్చినా ఇబ్బందులకు గురికాకుండా న్యూవే ఫౌండేషన్ చైర్మన్ గౌరు సుబ్బారెడ్డి మరియు యు డి ఎస్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ప్రత్యేకమైన మొబైల్ మెడికల్ వాహనాన్ని అహోబిల క్షేత్రం కోసం ప్రారంభోత్సవం చేశారు డాక్టర్లు సిబ్బందితో కూడిన మొబైల్ మెడికల్ వాహనం ఎప్పటికీ భక్తులకు అందుబాటులో ఉంటుందన్నారు గతంలో తాను టూరిజం మంత్రిగా ఉన్నప్పుడు దిగువ అహోబిలం నుండి ఎగువ అహోబిలం కు రోప్ వే ఏర్పాటు చేయడం జరిగింది గత ప్రభుత్వం దాన్ని రద్దు చేశారు కానీ మళ్ళీ ఇప్పుడు నేను సంబంధిత మంత్రితో మాట్లాడి ఖచ్చితంగా మళ్ళీ రోప్ వే అహోబిలంకు తెప్పించి అహోబిలం ను డెవలప్ చేస్తానని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పేర్కొన్నారు అంతకుముందు అహోబిలం బ్రహ్మోత్సవాల గోడపత్రికను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆవిష్కరించారు .ఈ కార్యక్రమంలో ఆర్డిఓ విశ్వనాథ్ ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోదు సిఐ మురళీధర్ రెడ్డి ఎస్సై హరిప్రసాద్ ఇతర అన్ని శాఖల అధికారులు మఠం సంబంధించిన అధికారులు పాల్గొన్నారు

# ఇంటి భోజనం అనుమతించండి

**జైలు గదిలో మంచం ఇప్పించండి..**
**కోర్టును అభ్యర్థించిన వల్లభనేని వంశీ**
**బెయిల్ కోరుతూ మరో పిటిషన్ దాఖలు..**
**వంశీని కస్టడీకి ఇవ్వాలన్న పోలీసులు..**
**నేటికి తదుపరి విచారణ వాయిదా**
**రెండు గంటలు.. ఏకాంతంగా..**
**వంశీ కేసులో న్యాయాధికారి సమక్షంలో**
**బాధితుడు సత్యవర్ధన్ వాంగ్మూలం**
**వంశీని కస్టడీకి ఇవ్వాలన్న పోలీసులు**

**విజయవాడ, అమరావతి, ఫిబ్రవరి 17ప్రతినిధి :** విజయవాడ జిల్లా జైలులో ఉన్న తనకు ఇంటి భోజనాన్ని అనుమతించాలని గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ కోర్టును కోరారు. జైలులో తనకు కొన్ని సదుపాయాలు కావాలని కోరుతూ విజయవాడలోని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కోర్టులో సోమవారం పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌లో పలు అంశాలను ఆయన తరపున న్యాయవాది పేర్కొన్నారు. వంశీ వెన్నునొప్పితో బాధపడుతున్నారని, ఆయనకు నిద్రపోవడానికి మంచం ఏర్పాటు చేయించాలని కోరారు. అదేవిధంగా ఆరోగ్య కారణాల రీత్యా ఇంటి నుంచి భోజనాన్ని అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. దీంతోపాటు బెయిల్ మంజూరు చేయాలని మరోపిటిషన్ దాఖలు చేశారు. కాగా, గన్నవరంలోని టీడీపీ కార్యాలయంపై జరిగిన దాడికి ప్రత్యక్ష సాక్షి, ప్రధాన ఫిర్యాదుదారు సత్యవర్ధన్‌ను బెదిరించి, కిడ్నాప్ చేసిన కేసులో వల్లభనేని వంశీని పది రోజుల కస్టడీకి ఇవ్వాలని పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కోర్టులో సోమవారం పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై విచారణను ఎస్సీ, ఎస్టీ కోర్టు న్యాయాధికారి హిమబిందు మంగళవారానికి వాయిదా వేశారు.



**ముందస్తు బెయిల్ కోసం హైకోర్టుకు వంశీ** రియల్ ఎస్టేట్ వ్యాపారి, గన్నవరం పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు కాసరనేని వెంకటపాండురంగారావు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా 2024 జనవరి 21న గన్నవరం పోలీసులు నమోదు చేసిన కేసులో తనకు ముందుస్తు బెయిల్ మంజూరు చేయాలంటూ మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ సోమవారం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పాండురంగారావుపై జరిగిన దాడి ఘటనతో తనకు సంబంధం లేదన్నారు. రాజకీయ కారణాలతో తనను ఈ కేసులో నిందితుడిగా చేర్చే అవకాశం ఉందన్నారు. అందువల్ల ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరారు. కాగా, గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో మరో ముగ్గురు లొంగిపోయారు. ఆ కేసులో ఉన్న ఏ-47 షేక్ ఎంఎం కలాం, ఏ-55 షేక్ సర్దార్ జానీ, ఏ-68 రాచేటి రూతమ్మ స్థానిక పోలీస్ స్టేషన్‌లో సరెండర్ అయ్యారు.

**రెండు గంటలు.. ఏకాంతంగా..** న్యాయాధికారి సమక్షంలోసత్యవర్ధన్ వాంగ్మూలం గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ కేసులో బాధితుడు ముదునూరి సత్యవర్ధన్ వాంగ్మూలాన్ని కోర్టు నమోదు చేసింది. అందరినీ బయటకు పంపి ఏకాంతంగా... రెండు గంటల పాటు విజయవాడ రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయాధికారి అప్పారావు ఆయన వాంగ్మూలం నమోదుచేశారు. సీఆర్పీసీ 164 ప్రకారం ఈ ప్రక్రియను పూర్తిచేశారు. పోలీసులు సత్యవర్ధన్‌ను కోర్టుకు తీసుకువచ్చారు. మధ్యాహ్నం తర్వాత ఆయనను న్యాయాధికారి పిలిచారు. తన వద్ద కూర్చోబెట్టుకుని సత్యవర్ధన్ చెప్పిన వివరాలను నమోదు చేసుకున్నారు.

# కార్డులు ఇవ్వండి

రేషన్‌కార్డుల కోసం ఇప్పటికే పలుమార్లు అవకాశం ఇచ్చినా మీసేవ కేంద్రాల వద్ద రద్దీ ఎందుకు ఉంటోందని అధికారులను ప్రశ్నించారు. అయితే దరఖాస్తు చేసిన కుటుంబాలే మళ్లీ చేసుకుంటున్నాయని, అందుకే రద్దీ ఉం టోందని అధికారులు చెప్పారు. దీనిపై సీఎం స్పందిస్తూ.. దరఖాస్తు వచ్చిన వెంటనే కార్డులు జారీ చేసి ఉంటే ఈ పరిస్థితి తలెత్తేది కాదన్నారు. ఇప్పటికైనా ఆలస్యం చేయకుండా వెంటనే కొత్త కార్డుల జారీకి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్నవారు మళ్లీ చేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా కొత్త కార్డులకు సంబంధించి పౌర సరఫరాల విభాగం రూపొందించిన పలు డిజైన్లను ముఖ్యమంత్రి పరిశీలించారు.

**ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం: రేవంత్** రాష్ట్రంలో ఇసుక అక్రమ రవాణా జరుగుతుండడంపై సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టర్లు, ఎస్పీలు ఇసుక రీచ్‌లను తనిఖీ చేయాలని, ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. ఓవర్ లోడ్, అక్రమ రవాణాపై విజిలెన్స్ విభాగం దాడులు నిర్వహించాలని, అక్రమార్కులు ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. కాగా, "ఇసుక రీచ్‌ల్లో ఇష్టారాజ్యం" శీర్షికన సోమవారం 'ఆంృర?ధజ్యోతి'లో కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే.

## తిరుపతిలో అంతర్జాతీయ దేవాలయాల సదస్సును ప్రారంభించిన సీఎం చంద్రబాబు

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుపతిలో అంతర్జాతీయ దేవాలయాల సదస్సును ప్రారంభించారు. ఈ దేవాలయాల మహాకుంభ్ సమావేశం మూడు రోజుల పాటు జరగనుంది. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా ఏపీ సీఎం చంద్రబాబు, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, గోవా సీఎం ప్రమోద్ సావంత్, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు హాజరయ్యారు. ఆ భారీ ఆధ్యాత్మిక సదస్సులో ప్రపంచంలోని 58 దేశాల నుంచి వచ్చిన 1,581 ఆలయాలకు సంబంధించిన ప్రతినిధులు పాల్గొంటున్నారు. ఈ సదస్సులో 15 వర్క్ షాప్ లు నిర్వహించనున్నారు. 60 స్టాళ్లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఒకరోజు కేరళ గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హాజరుకానున్నారు. ఈ నెల 19న ఏపీ మంత్రి నారా లోకేశ్ హాజరు కానున్నారు. కాగా, ఇవాళ సదస్సు ప్రారంభోత్సవం సందర్భంగా... ముంబయిలో టీటీడీకి స్థలం కేటాయించాలని మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫడ్నవీస్ ను టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు కోరారు. ముంబయిలో అమ్మవారి ఆలయం నిర్మాణం, బాంద్రాలో టీటీడీ సమాచార కేంద్రం కోసం స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఏపీ సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ఫడ్నవీస్ కు వినతి పత్రం అందించారు.

## విద్యార్థులకు కళ్లద్దాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ





**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 17 పల్లె వెలుగు** పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా ఆందోత్వ నివారణ సంస్థ అధ్యక్షతన నిర్వహించిన జాతీయ అందత్వ నివారణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు సోమవారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ముఖ్యంగా పిల్లలు ఎక్కువగా కంటిచూపు కనిపించకపోవడానికి కారణాలు సెల్ ఫోన్ చూడడమేనని అలాగే బయట ఆటలాడుకున్న తర్వాత చేతులు శుభ్రపరచుకోకుండా కళ్ళు నొప్పుకోవడం వలన ఆ డస్ట్ కలుషితం వల్ల కూడా కంటి చూపు సమస్యలు ఎక్కువ రావచ్చన్నారు కనుక మీ పరిశ్రమల ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకొని మీ ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు ఆడపిల్లలు ఆహారంలో కూరగాయలు ఆకుకూరలు గుడ్లు, పాలు ఎక్కువగా తీసుకోవాలన్నారు అనంతరం కంటిచూపు సమస్యతో బాధపడుతున్న విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ చేశారు ప్రభుత్వం చదవడానికి ఎన్నో అవకాశాలు కల్పిస్తున్నారని అవన్నీ ఉపయోగించుకొని మంచి స్థాయికి ఎదగాలని ఆమె కోరారు ఆళ్లగడ్డ తాలూకాలో 11 200 మందికి కంటిచూపు వైద్య పరీక్షలు చేయగా 514 మందికి అద్దాలు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ హుస్సేన్ భాష ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు



## రాబోయే మూడు నెలలు అప్రమత్తంగా ఉండాలి: రేవంత్ రెడ్డి




వేసవి నేపథ్యంలో రాబోయే మూడు నెలల పాటు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్లు, ఇరిగేషన్ అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. వివిధ ప్రాజెక్టుల కింద సాగు అవుతున్న పంటలకు ప్రణాళిక ప్రకారం నీటిని విడుదల చేయాలని ఆదేశించారు. సంబంధిత అధికారులతో సీఎం, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈరోజు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేవంత్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఎండలు పెరిగే కొద్దీ తలెత్తే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అధికారులు క్షేత్ర స్థాయికి వెళ్లి పరిస్థితులను పరిశీలించాలని... రైతులు ఇబ్బంది పడకుండా, పంటలు ఎండిపోకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. కృషా? జలాలను వినియోగించుకునే విషయంలో అప్రమత్తంగా ఉండాలని... నిరీ?త కోటా కంటే ఎక్కువ నీటిని ఏపీ తరలించకుండా అడ్డుకట్ట వేయాలని అన్నారు. దీనికి టెలిమెట్రీ విధానాన్ని అమలు చేయాలని సూచించారు.

# ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి శ్రీశైలంకు పయనం

**ఈ నెల 23 న కాలినడకన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి శ్రీశైలంకు పయనం**

**రెండు వేల మందితో నల్లమల అడవిలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి శ్రీశైలం పాదయాత్ర**

**ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అడవిలో కాలినడకనపై ఆత్మకూరు పోలీసులు, అటవీ అధికారుల అప్రమత్తం.**

శ్రీశైలం ఫిబ్రవరి 17 పల్లె వెలుగు అష్టాదశ శక్తి పీఠం, జ్యోతిర్లింగ క్షేత్రం రెండు ఒకే చోట వెలసి, భూకైలాసంగా విరాజిల్లుతూ, నిత్య పూజలందుకుంటూ భక్తుల కోర్కెలు తీరుస్తున్న శ్రీ భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్ల దర్శనం కోసం శ్రీశైల పుణ్య క్షేత్రంకు మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి కాలినడకన వెళుతున్నారు. తనతో పాటు సుమారు రెండు వేల మందితో ఈ నెల 23 వ తేదీన శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండలం వెంకటాపురం గ్రామం నుంచి నిషేధిత పులుల అభయారణ్యం ( కోర్ ఏరియా ) దట్టమైన నల్లమల గుండా కాలినడకన రెడ్డి రాజులు నిర్మించిన మెట్ల మార్గం ( తాపల గుండా ) శ్రీశైలం వెళ్ళనున్నారు. అడవిలోనే సుమారు 40 కిలోమీటర్లు సాగే ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పాదయాత్రకు అటవీ అధికారుల అనుమతి తో బైరెడ్డి అనుచరులు మూడు బృంధాలుగా ఏర్పడి అన్ని వసతులు చేస్తున్నారు. ఈ నెల 23 వ తేదీ ఉదయం 6 గంటలకు నల్లమల అరణ్య సమీపం గ్రామం వెంకటాపురంలో శ్రీ మల్లేశ్వరస్వామి, తదితర దేవతలకు ప్రత్యేక పూజలు చేసి, సమీపంలోని గోసాయికట్ట శ్రీ వీరాంజనేయస్వామికి విశేష పూజల అనంతరం కాలినడక మొదలై ముర్తుజావలి దర్గాలో కొబ్బరికాయకొట్టి, నాగలూటిచెంచు గూడెంలో గిరిజనులతో వారి సమస్యలపై ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సమావేశమై చెంచు విద్యార్థుల కు ఫలహారం అందించి సమీపంలోని బైర్లూటి అటవీ రేంజ్ పరిధిలోని ఫారెస్ట్ బేస్ క్యాంప్ వద్ద ఎంపీ శబరి, ఆమె వెంట కాలినడకన వచ్చే వారికి టిఫిన్ ఏర్పాటు చేస్తున్నారు. అక్కడి నుంచి పురాతన నాగలూటి శ్రీ వీరభద్రస్వామి ఆలయం చేరుకొని అక్కడి కోనేరు భక్తుల పుణ్య స్నానం అనంతరం స్వామి వార్లకు పూజలు చేసి 1325 – 1448 కాలంలో రెడ్డి రాజులు కాలినడక భక్తుల కోసం నిర్మించిన తాపలు ( రాతి మెట్ల ) ద్వారా కొండపైకి నడిచి, అక్కడి నుంచి పంగిడి బీట్ వద్ద ఫారెస్ట్ బేస్ క్యాంప్ లో కొద్దిసేపు సేదతీరి అక్కడి నుంచి దట్టమైన అడవి మధ్యలో ఉన్న పెచ్చేరువు చెంచుగూడెంలో మధ్యాహ్నం భోజనం, కొద్దిసేపు విశ్రాంతి, అక్కడ నుంచి మఠం భావి, ప్రకృతి రమనీయమైన భీముని కొలను, అక్కడి నుంచి అతి కష్టంగా రెండు కిలోమీటర్లు చాలా జాగ్రత్తగా ఎగువకు కొండ ఎక్కి కైలాస ద్వారం చేరుకొని, పాలధారా , పంచదారా, హటకేశ్వరం, సాక్షి గణపతి, టోల్ గేట్ మీదుగా శ్రీ భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లను దర్శించు కుంటారు. మహా శివరాత్రి, కార్తీక పౌర?మి, ఉగాది ఉత్స వాల సందర్భంగా మహా రాష్ట్ర, కర?టక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ లోని రాయలసీమ జిల్లాల నుంచి లక్షలాది మంది శివ దీక్ష స్వాములు, భక్తులు ఈ నల్లమల అడవి మార్గం ద్వారా కాలినడక శ్రీశైలం చేరుకోవడం పూర్వం నుంచి వస్తోంది. అయితే గతానికి భిన్నంగా ప్రస్తుత నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ప్రత్యేక చొరవతో కాలినడక భక్తుల కష్టాలు ప్రభుత్వానికి నివేదించి ప్రభుత్వం అనుమతితో రెవిన్యూ, పోలీస్, అటవీ, దేవాధాయ తదితర శాఖల సమన్వయంతో వెంకటాపురం నుంచి శ్రీశైలం వెళ్లే 40 కిలోమీటర్లు కాలినడకన వచ్చే లక్షలాది భక్తులకు ఆహారం, తాగునీరు, వైద్య సేవల కోసం కోర్ ఏరియాలో ( పులుల అభయారణ్యం) నిషేదిత ప్రాంతంలో 12 చోట్ల వసతులు కల్పించి, అవసరమైన భక్తులకు అందుబాటులో అంబులెన్సులు కూడా అందుబాటులో ఉంచుతున్నారు . ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఈ మార్గం గుండా కాలినడకన వెళ్తూ శ్రీశైల మల్లన్న భక్తులకు అడవిలో ప్రభుత్వం అందిస్తున్న సేవలను పరిశీలించి అవసరమైన అదనపు సేవలకోసం ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లేలా ప్రణాళిక చేపట్టారు. కోర్ ఏరియాలో ( నిషేదిత ప్రాంతం ) ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి 40 కిలోమీటర్లు కాలినడకన అడవిలో వెళ్ళు తున్నారన్న సమాచారంతో ఆత్మకూరు అటవీ, పోలీస్ అధికారులు అప్రమత్తమై ముందస్తు ప్రణాళిక రూపొందిస్తున్నారు. శ్రీశైలం వెళ్ళుటకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి రూటు మ్యాపు వెంకటాపురం నుంచి అడవి మార్గము (6 కి.మీ.) గోసాయికట్ట వీరాంజనేయస్వామి గుడి అడవి మార్గము (9 కి.మీ.) నాగలూటి వీరభద్రస్వామి దేవాలయము (తాపలు )మెట్ల మార్గము (8 కి.మీ.) దామెర్ల కుంట (వన్యప్రాణుల ఆవాసము) అడవి మార్గము (2 కి.మీ.) నల్లమల దట్టమైన అరణ్యం మధ్యలో ఉన్న పెద్ద చెరువు చెంచు గూడెం కొండ మార్గము (6 కి.మీ.) మఠం బావి కొండ మార్గము (3 కి.మీ.) ప్రకృతి రమనీయమైన భీముని కొలను మెట్ల మార్గము 2 కి.మీ. చాలా జాగ్రత్తగా ఎగువకు అతి కష్టంగా కొండ ఎక్కవలయును కైలాస ద్వారము రోడ్డు మార్గము (4 కి.మీ.) శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి వార్ల దేవస్థానము మొత్తం 40 కిలోమీటర్లు కాలినడక మార్గం ముగింపు. రెండు వేల మందితో నల్లమల అడవిలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి శ్రీశైలం పాదయాత్ర ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అడవిలో కాలినడకనపై ఆత్మకూరు పోలీసులు, అటవీ అధికారుల అప్రమత్తం. అష్టాదశ శక్తి పీఠం, జ్యోతిర్లింగ క్షేత్రం రెండు ఒకే చోట వెలసి, భూకైలాసంగా విరాజిల్లుతూ, నిత్య పూజలందుకుంటూ భక్తుల కోర్కెలు తీరుస్తున్న శ్రీ భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్ల దర్శనం కోసం శ్రీశైల పుణ్య క్షేత్రంకు మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి కాలినడకన వెళుతున్నారు. తనతో పాటు సుమారు రెండు వేల మందితో ఈ నెల 23 వ తేదీన శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండలం వెంకటాపురం గ్రామం నుంచి నిషేదిత పులుల అభయారణ్యం ( కోర్ ఏరియా ) దట్టమైన నల్లమల గుండా కాలినడకన రెడ్డి రాజులు నిర్మించిన మెట్ల మార్గం ( తాపల గుండా ) శ్రీశైలం వెళ్ళనున్నారు. అడవిలోనే సుమారు 40 కిలోమీటర్లు సాగే ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పాదయాత్రకు అటవీ అధికారుల అనుమతి తో బైరెడ్డి అనుచరులు మూడు బృంధాలుగా ఏర్పడి అన్ని వసతులు చేస్తున్నారు. ఈ నెల 23 వ తేదీ ఉదయం 6 గంటలకు నల్లమల అరణ్య సమీపం గ్రామం వెంకటాపురంలో శ్రీ మల్లేశ్వరస్వామి, తదితర దేవతలకు ప్రత్యేక పూజలు చేసి, సమీపంలోని గోసాయికట్ట శ్రీ వీరాంజనేయస్వామికి విశేష పూజల అనంతరం కాలినడక మొదలై ముర్తుజావలి దర్గాలో కొబ్బరికాయకొట్టి, నాగలూటిచెంచు గూడెంలో గిరిజనులతో వారి సమస్యలపై ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సమావేశమై చెంచు విద్యార్థుల కు ఫలహారం అందించి సమీపంలోని బైర్లూటి అటవీ రేంజ్ పరిధిలోని ఫారెస్ట్ బేస్ క్యాంప్ వద్ద ఎంపీ శబరి, ఆమె వెంట కాలినడకన వచ్చే వారికి టిఫిన్ ఏర్పాటు చేస్తున్నారు. అక్కడి నుంచి పురాతన నాగలూటి శ్రీ వీరభద్రస్వామి ఆలయం చేరుకొని అక్కడి కోనేరు భక్తుల పుణ్య స్నానం అనంతరం స్వామి వార్లకు పూజలు చేసి 1325 – 1448 కాలంలో రెడ్డి రాజులు కాలినడక భక్తుల కోసం నిర్మించిన తాపలు ( రాతి మెట్ల ) ద్వారా కొండపైకి నడిచి, అక్కడి నుంచి పంగిడి బీట్ వద్ద ఫారెస్ట్ బేస్ క్యాంప్ లో కొద్దిసేపు సేదతీరి అక్కడి నుంచి దట్టమైన అడవి మధ్యలో ఉన్న పెచ్చేరువు చెంచుగూడెంలో మధ్యాహ్నం భోజనం, కొద్దిసేపు విశ్రాంతి, అక్కడ నుంచి మఠం భావి, ప్రకృతి రమనీయమైన భీముని కొలను, అక్కడి నుంచి అతి కష్టంగా రెండు కిలోమీటర్లు చాలా జాగ్రత్తగా ఎగువకు కొండ ఎక్కి కైలాస ద్వారం చేరుకొని, పాలధారా , పంచదారా, హటకేశ్వరం, సాక్షి గణపతి, టోల్ గేట్ మీదుగా శ్రీ



భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకుంటారు. మహా శివరాత్రి, కార్తీక పౌర?మి, ఉగాది ఉత్సవాల సందర్భంగా మహా రాష్ట్ర, కర?టక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ లోని రాయలసీమ జిల్లాల నుంచి లక్షలాది మంది శివ దీక్ష స్వాములు, భక్తులు ఈ నల్లమల అడవి మార్గం ద్వారా కాలినడక శ్రీశైలం చేరుకోవడం పూర్వం నుంచి వస్తోంది. అయితే గతానికి భిన్నంగా ప్రస్తుత నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ప్రత్యేక చొరవతో కాలినడక భక్తుల కష్టాలు ప్రభుత్వానికి నివేదించి ప్రభుత్వం అనుమతితో రెవిన్యూ, పోలీస్, అటవీ, దేవాధాయ తదితర శాఖల సమన్వయంతో వెంకటాపురం నుంచి శ్రీశైలం వెళ్లే 40 కిలోమీటర్లు కాలినడకన వచ్చే లక్షలాది భక్తులకు ఆహారం, తాగునీరు, వైద్య సేవల కోసం కోర్ ఏరియాలో ( పులుల అభయారణ్యం) నిషేదిత ప్రాంతంలో 12 చోట్ల వసతులు కల్పించి, అవసరమైన భక్తులకు అందుబాటులో అంబులెన్సులు కూడా అందుబాటులో ఉంచుతున్నారు . ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఈ మార్గం గుండా కాలినడకన వెళ్తూ శ్రీశైల మల్లన్న భక్తులకు అడవిలో ప్రభుత్వం అందిస్తున్న సేవలను పరిశీలించి అవసరమైన అదనపు సేవలకోసం ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లేలా ప్రణాళిక చేపట్టారు. కోర్ ఏరియాలో ( నిషేదిత ప్రాంతం ) ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి 40 కిలోమీటర్లు కాలినడకన అడవిలో వెళ్ళు తున్నారన్న సమాచారంతో ఆత్మకూరు అటవీ, పోలీస్ అధికారులు అప్రమత్తమై ముందస్తు ప్రణాళిక రూపొందిస్తున్నారు. శ్రీశైలం వెళ్ళుటకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి రూటు మ్యాపు వెంకటాపురం నుంచి అడవి మార్గము (6 కి.మీ.) గోసాయికట్ట వీరాంజనేయస్వామి గుడి అడవి మార్గము (9 కి.మీ.) నాగలూటి వీరభద్రస్వామి దేవాలయము (తాపలు )మెట్ల మార్గము (8 కి.మీ.) దామెర్ల కుంట (వన్యప్రాణుల ఆవాసము అడవి మార్గము (2 కి.మీ.) నల్లమల దట్టమైన అరణ్యం మధ్యలో ఉన్న పెద్ద చెరువు చెంచు గూడెం కొండ మార్గము (6 కి.మీ.) మఠం బావి కొండ మార్గము (3 కి.మీ.) ప్రకృతి రమనీయమైన భీముని కొలను మెట్ల మార్గము 2 కి.మీ. చాలా జాగ్రత్తగా ఎగువకు అతి కష్టంగా కొండ ఎక్కవలయును కైలాస ద్వారము రోడ్డు మార్గము (4 కి.మీ.) శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి వార్ల దేవస్థానము మొత్తం 40 కిలోమీటర్లు కాలినడక మార్గం ముగింపు.

## అత్యంత ప్రాచీన ఆలయాల్లో తంజావూరు బృహదీశ్వర ఆలయం ఒకటి.



మంత్రాలయం ఫిబ్రవరి 17 పల్లె వెలుగు (ప్రతినిధి)11వ శతాబ్దంలో చోళరాజులు నిర్మించిన ఈ ఆలయం ప్రపంచ వారసత్వ ప్రదేశంగా యునెస్కో గుర్తించింది. ఇక్కడ అణవణువూ అంతుచిక్కని రహస్యమే.. తంజావూరులో ఉన్న 74 దేవాలయాల్లో శ్రీ బృహదేశ్వర ఆలయం అత్యదుతమైనది. మొత్తం గ్రానైట్ రాయితో నిర్మించిన మొదటి శివాలయంగా గుర్తింపు పొందింది. తంజావూరు పర్యటనకు వెళ్లేవారు తప్పనిసరిగా దర్శించుకోవాల్సిన ఆలయం ఇది. వాస్తు, ఆగమ శాస్త్రం ప్రకారం నిర్మించిన ఈ ఆలయంలో ప్రధాన దైవం శివుడు అయినప్పటికీ ఆలయంలో గోడలపై సర్వ దేవతల విగ్రహాలు ఉంటాయి. దక్షిణామూర్తి, సూర్యుడు, చంద్రుడు విగ్రహాలు పెద్దగా కనిపిస్తాయి. వీరితో పాటూ అష్ట దిక్పాలకులైన ఇంద్రుడు, అగ్ని, యముడు, నిరృతి, వరుణుడు, వాయువు, కుబేరుడు, ఈశానుడు విగ్రహాలను కూడా దర్శించు కోవచ్చు. అష్ట దిక్పాలకులు కొలువైన అరుదైన దేవాలయాల్లో బృహదీశ్వర ఆలయం ఒకటి.ద్రవిడ వాస్తు, శిల్ప కళా నైపుణ్యానికి నిలువుటద్దం లాంటి ఈఆలయంలో ఎత్తైన గోపురం, విశాలమైన కోటను తలపించే ప్రాంగణం, పెద్ద ప్రధాన ఆలయం, దాని చుట్టూ నిర్మించిన మందిరాలు అదుతంగా కనిపిస్తాయి. మొత్తం మూడు ప్రధాన ప్రవేశ ద్వారాలు ఉన్నాయి. ఆలయం చుట్టూ ఉన్న భారీ ప్రహరీ కోట గోడను తలపిస్తుంది. రెండో ద్వారాన్ని కేరళాంతకన్ తిరువాల్ అని, మూడో ద్వారాన్ని రాజరాజన్ తిరువాసల్ అంటారు. వీటిలో కేరళాంతకన్ తిరువాల్ అనే ద్వారాన్ని రాజ రాజ చోళుని విజయ స్మారకంగా నిర్మించారు. ఈద్వారం దాటిన తర్వాత చెప్పులు విడిచి నడవాల్సి ఉంటుంది. తర్వాత వచ్చే ద్వారానికి ఇరువైపులా ద్వారపాలక రాతి విగ్రహాలు పహరాగా ఉంటాయి. ఇక్కడి చెక్కిన ప్రతి శిల్పం వెనుకా ఓపురాణ గాథ చెబుతారు. ఈద్వారం దాటిన తర్వాత పెద్ద నంది విగ్రహంకనిపిస్తుంది. గరగుడిలో శివ, శ్రీవిమాన మూర్తులను దర్శించుకోవచ్చు. ఆలయం నిర్మాణంలో ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి..వేల ఏళ్ల క్రితం నిర్మించిన ఈ ఆలయం ఇప్పటికీ కొత్తగానే కనిపిస్తుంది. దేశంలో అతి పెద్ద శివలింగం ఉన్న శివాలయం కూడా ఇదే. ఈ ఆలయ నిర్మాణానికి ఉక్కు, సిమెంట్ వాడలేదు వినియోగించలేదు. మొత్తం గ్రానైట్ రాయితోనే భారతదేశంలోనే ఎక్కడా లేని విధంగా 13 అంతస్థులు ఉన్న ఏకైక ఆధ్యాత్మిక క్షేత్రం బృహదీశ్వర ఆలయం స్వామి శివలింగం ఎత్తు 3.7 మీటర్లు, నందీశ్వరుని విగ్రహం ఎత్తు 2.6 మీటర్లు.ఆలయ గోపుర కలశం 80 టన్నుల ఏకశిలతో నిర్మించడం విశేషం. ఆలయ గోపురం నీడ ఎక్కడా పడకపోవడం మరో విశేషం. చుట్టూ గుడినీడ కనిపిస్తుంది కానీ గోపురం నీడమాత్రం కనిపించదు. ఈ ఆలయం చుట్టూ ఉన్న రాతితోరణాల్లో ఆరు మిల్లీమీటర్ల కన్నా తక్కువ పరిమాణంలో ఉండే రంధ్రాలు కనిపిస్తాయి. ఈ రంధ్రాలు ఎందుకు పెట్టారన్న విషయం ఇప్పటికీ అంతు చిక్కని రహస్యమే. ఆలయం వెలుపలి గోడలపై 81 రకాల భరతనాట్య భంగిమ శిల్పాలు ఉంటాయి. ఈఆలయానికి ఎన్నో రహస్య సొరంగ మార్గాలున్నాయి.. ఇవన్నీ ఇతర ఆలయాలకు అనుసంధానించి ఉన్నాయని చెబుతారు. ఈ ఆలయం ప్రత్యేకతల్లో మరో విశేషం ఏంటటే ఇక్కడి ప్రాంగణ ద్వారాలు ప్రధాన గోపురం కన్నా ఎత్తుగా ఉంటాయి. దక్షిణ భారత ఆలయ నిర్మాణాలకు భిన్నమైన శైలి. ఇది తంజావూరు బృహదీశ్వర ఆలాయాన్ని పూర్తిగా చూడాలి అంటే కనీసం రెండు గంటలైనా కేటాయించాలి. ఉదయాన్నే కానీ సాయంత్రం కానీ ఆలయ సందర్శనకు వెళ్లడం మంచిది. ఎందుకంటే సీజన్ ఏదైనా తంజావూరు ఎప్పుడూ వేడిగానే ఉంటుంది. మధ్యాహ్న సమయంలో ఆ వేడిని భరించడం కష్టమే. అదే సమయంలో ఇక్కడ వాన ఎప్పుడు పడుతుందో కూడా అంచనా వేయలేరు.

## శ్రీశైల దేవస్థానం హుండీల లెక్కింపు



కార్యనిర్వహణాధికారివారి కార్యాలయం పల్లె వెలుగు (17,02,2025) జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ.2,18,94,000/-నగదు రాబడిగా లభించింది. ఈ హుండీ ఆదాయాన్ని భక్తులు గత 17 రోజులలో (31012025 నుండి 18.02.2025 వరకు) సమర్పించడం జరిగింది. ఈ నగదుతో పాటు 152 గ్రాముల 400 మిల్లీగ్రాముల బంగారం, 2కేజీల 150 గ్రాముల వెండి అదేవిధంగా యుఎస్ఏ డాలర్లు 123, మలేసియా రింగిట్స్ 108, యూకే పౌండ్స్-20, సింగపూర్ డాలర్లు -10, జింబాబే - 120, కెనడా డాలర్లు 50, సౌదీ అరేబియా రియాల్స్ 20, థాయిలాండ్ భట్స్- 20 మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించాయి. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య వీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమములో దేవస్థానం అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు తదితరులు పాల్గొన్నారు.





## ఆవృద్ధుడు చెప్పిన మాటలు ఒక్కసారి చదవండి

మంత్రాలయం ఫిబ్రవరి17 పల్లె వెలుగు (ప్రతినిధి) ఓవృద్దుడు తన బ్రతుకు గురించి చెబుతూ మెతుకు విలువ చెప్పాడు. విందులు విలాసాల కోసం లక్షలకు లక్షలు ఖర్చుపెట్టి ఆహారాన్ని వృధాగా మట్టిపాలు చేసే ఎందరికో కనువిప్పు కలిగిస్తాయి. ఆహారాన్ని వృధా చేసే ముందు ఒక్కసారి ఆలోచించుకునేలా చేస్తాయి. మేము వృద్ధులకు, దివ్యాంగులకు అన్నదానం చేస్తున్న సమయంలో ఒక వృద్ధుడు తనపళ్ళెంలో మిగిలిన అన్నాన్ని కళ్ళకు అద్దుకుంటూ తనతో పాటు తెచ్చుకున్న ఒక పాత్రలో ( గిన్నెలో) వేసుకున్నాడు. నేను దానిని చూసి ఎందుకలా చేస్తున్నావని అడిగితే అయ్యా చాలా




మందికి అన్నం దొరకక నానా కష్టాలు పడుతున్నారు. నేను అలాంటి వాళ్ళను చాలా మందిని చూసానయ్యా. నేను కూడా పిడికెడు కూటికి లేక నానాబాధలు పడ్డానయ్యా అందుకే ఈమిగిలిన అన్నాన్ని వృధా చేయడం ఇష్టంలేక, గిన్నెలోకి తీసుకొని తర్వాత ఆకలైనప్పుడు మళ్ళీ తింటానయ్యా, నాప్రక్కనున్న వాళ్లకు ఎవరికైనా ఆకలయితే వాళ్లకు కూడా పెడతానయ్యా అని అన్నాడు. ఆకలి విలువ , అన్నం విలువ తెలిసిన వ్యక్తి కాబట్టే, మిగిలిన ఆ అన్నాన్ని మట్టిపాలు కానివ్వలేదు. అతని మాటలు విన్నతర్వాత, అలాంటి వ్యక్తులకుఅన్నదానం చేసినందుకు నామనసుకు ఎంతో ఆనందం, ఆత్మత ృప్తి కలిగింది. ఈపెద్దాయనలా ప్రతి ఒక్కరమూ ఆలోచిస్తే ఆహారం వృధా కాకపోవడమే కాకమన చుట్టూ ఉన్నవాళ్ళకు కడుపు నింపిన వాళ్ళమౌతాం. గోపిరెడ్డి జగదీశ్వరరెడ్డి అధ్యక్షులు స్నేహహస్తం డెవలప్ మెంటు సొసైటీ.

## ఏళ్లతరబడి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన తహసిల్దార్ అనీల్ కుమార్ యాదవ్.

**తహసిల్దార్ కి ధన్యవాదాలు తెలిపిన ఇంటి పట్టాదారురాలు.**

మద్రిపాడు ఫిబ్రవరి 17 పల్లె వెలుగు : మద్రిపాడు మండల కేంద్రంలో ముస్లింల ఇంటికి సంబంధించి ఆక్రమణకు గురైన స్థలసమస్యను తహసీల్దార్ అనీల్ కుమార్ యాదవ్ పరిష్కరించారు.1993లో ఆనం రామనారాయణ రెడ్డి హయాంలో ముస్లింలకు ఇంటినివేశ స్థలాలకు పట్టాలు మంజూరు చేసి ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేశారు. షేక్ మస్తాన్ బి కి సర్వే నెంబర్ 1101-1లో ఇంటి నివేశ పట్టానుఅందజేశారు. ఇళ్ళు మంజూరు చేసి సిమెంట్ కూడా అందజేశారు. ఆర్ధిక సమస్యలు వల్ల ఇంటి నిర్మాణం ఆగిపోయింది. అదే కాలనీలో షేక్ చాంద్ బాషా కు సర్వే నెంబర్ 1102-1 ఫేక్ పొజిషన్ సర్టిఫికెట్ మంజూరు చేసినట్లు చూపించి నాడు. ఆక్రమంలో మస్తాన్ బి ఇంటిదారిని ఆక్రమించి సిమెంటు రాళ్లు తో నిర్మాణం చేపట్టారు. వెంటనే ఆమె తహసీల్దార్ కు వినతి పత్రం ఇచ్చి సమస్యను పరిష్కరించాలని వేడుకున్నారు. స్పందించిన తహసీల్దార్ కాలనీలోని ఇళ్ల ప్లాట్లను పరిశీలించి చాంద్ బాషా అక్రమ నిర్మాణం చేపట్టారని వెంటనే రాతి సిమెంట్ రాళ్లను ను తొలగించాలని సమయం ఇవ్వగా తొలగించక పోవడంతో పోలీసుల సహాయంతో జెసిబి ని పెట్టి సిమెంట్ రాళ్లను తొలగించారు. గతంలో మద్రిపాడు ఎస్ఐ విశ్వనాథ్ రెడ్డి ఎలాంటి కట్టడాలు కట్టొద్దన్న అతని మాట లెక్క చేయకుండా సిమెంట్ రాళ్లతో అక్రమంగా షేక్ మస్తాన్ బి ఇంటి దారిని ఆక్రమించాడు. ఇంటి ప్లాట్ సమస్యను పరిష్కరించడంతో ఆమె తహసీల్దార్ కు ధన్యవాదాలు తెలియజేశారు.



# అంగన్వాడీలకు వేతనాలు పెంచి గ్రాట్యూటీ అమలు చేయాలి.





## -ఏపీ అంగన్వాడి వర్కర్స్ యూనియన్

**కొత్తపల్లి: పల్లె వెలుగు** అంగన్వాడీలకు సమ్మె ఒప్పంద హామీలు అమలు చేసి వేతనాలు పెంచి, గ్రాట్యూటీ అమలు చేయాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకురాళ్లు హరిత, నాగమణి, శ్రీదేవిలు అన్నారు. సోమవారం మండల తాసిల్దార్ కార్యాలయం ముందు ఏపీ అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీలకు ప్రభుత్వం సమ్మెకాలపు ఒప్పందహామీలను అమలు తూచా తప్పకుండా అమలు చేయాలని సూచించారు. పేద గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు అనేక సేవలు అందిస్తున్నారన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 2019 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదన్నారు. వేతనాలు పెంచాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మారుస్తూ జీవో ఇవ్వాలని డిమాండ్ చేశారు. 42 రోజులపాటు చారిత్రాత్మక సమ్మె నిర్వహించామని. సమ్మె ముగింపు సందర్భంగా అంగన్వాడీలకు 2024 జులైలో వేతనాలు పెంచుతామని అదేవిధంగా ఇతర సమస్యల పరిష్కరిస్తామని చెప్పారన్నారు. కానీ ఇంతవరకు సమస్యలు పరిష్కరించలేదని ఎద్దేవ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అంగన్వాడీలకు కూడా అమలు చేయాలని అన్నారు. సాధికారిక సర్వేలో ప్రభుత్వ ఉద్యోగులు అనే పదాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న సెంటర్ల అద్దెలు, టిఏ బిల్లులు వెంటనే మంజూరు చేయ్యాలని కోరారు. అన్ని యాప్లు కలిపి ఒకే యాప్ గా మార్పు చేయాలన్నారు. అనంతరం తహసీల్దార్ ఉమారాణికి కొన్ని షరతులతో కూడిన వినతి పత్రాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు నాగమణి, విజయమ్మ, లక్ష్మీదేవి. మైమూన్, సునీత, ప్రభావతి, సరస్వతి, పార్వతి, లక్ష్మి,పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య తలెత్తకుండా చూస్తాం

## -ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మహమ్మద్ జుబేర్

కొత్తపల్లి వేసవిలో మండలంలోని గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా "ముందుగానే నివారణ చర్యలు తీసుకుంటున్నామని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మహమ్మద్ జుబేర్. ఇన్చార్జ్ ఈవోఆర్డి పార్థసారథి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన కొత్తపల్లి,ఎం. లింగాపురం, గోకవరం గ్రామాల్లో నీటి సమస్యపై సర్పంచులు పంచాయతీ కార్యదర్శులతో చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలో ఉన్న ఆయా గ్రామాలకు తాగునీటి సమస్య నివారణ కోసం ముందస్తు చర్యలు చేపట్టడం జరుగుతుంది అన్నారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తాగునీటి సమస్య నివారణ కోసం కొన్ని గ్రామాలను గుర్తించామన్నారు. తాగునీటి ఎద్దడి ఎక్కువగా మండలంలోని గువ్వలకుంట్ల, జి వీరాపురం, శివపురం, ఎర్రమరం, పాత మాడుగుల, నందికుంట గ్రామాల్లో ఉన్నట్లు గుర్తించామన్నారు. ఈ గ్రామాలలో ప్రతి గ్రామానికి రూ.4 లక్షల నివేదికలను సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపించామన్నారు. నిధులు మంజూరైన వెంటనే గ్రామాల్లో బోర్లు, మోటార్లు ఏర్పాటుచేసి నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఇంకా మండలంలో వివిధ గ్రామాలలో తాగునీటి సమస్య పై ప్రత్యేక దృష్టి సారించి వేసవి పూర్తయ్యే దాకా తాగునీటి సమస్య రాకుండా చూస్తామన్నారు. ఇప్పటి నుంచే ప్రతిరోజు గ్రామాలకు వెళ్లి సంబంధిత పంచాయతీ కార్యదర్శులు సర్పంచుల, తో కలిసి తాగునీటి సమస్యపై చర్చిస్తున్నామన్నారు.వీరి వెంట గోకవరం సర్పంచ్ మారెన్న పంచాయతీ కార్యదర్శి ప్రవంతి, ఇంజనీర్ అసిస్టెంట్లు, గ్రామస్తులు ఉన్నారు.



# సిఎస్ఆర్ నిధులతో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్నాం





## రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి వర్యులు టి.జి. భరత్

**కర్నూలు పల్లె వెలుగు ..** – సిఎస్ఆర్ నిధులతో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్నాం అని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి వర్యులు టి.జి. భరత్ తెలిపారు.. సోమవారం స్థానిక బుధవారపేట, ఇందిరాగాంధీ నగర్ లో కోకో కోలా బెవరేజెస్ కంపెనీ ద్వారా సిఎస్ఆర్ నిధులతో పునరుద్ధరించిన అంగన్వాడి కేంద్రాలను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి వర్యులు టి.జి. భరత్, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ప్రారంభించారు..ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కో కో కోలా బెవరేజెస్ కంపెనీ ద్వారా సిఎస్ఆర్ నిధులతో జిల్లలోపలు రకాల అభివృద్ధి పనులు చేయించడం జరిగిందని తెలిపారు ..పలు మల్టీ నేషనల్ కంపెనీలతో సమావేశమై సందరాలేలో కర్నూలు జిల్లాలో కూడా సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనులను చేపట్టాలని కోరామన్నారు..అందులో భాగంగానే కో కో కోలా బెవరేజెస్ కంపెనీ ఆధ్వర్యంలో సిఎస్ఆర్ నిధుల కింద 50 లక్షల రూపాయలతో పలు రకాల అభివృద్ధి పనులు చేశారన్నారు.. ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో అదనంగా 2 మినరల్ వాటర్ ప్లాంట్ల ఏర్పాటుతో పాటు, అంగన్వాడి కేంద్రాల అప్గ్రేడేషన్ పనులు చేయడం జరిగిందని మంత్రి కోకో కోలా కంపెనీ వారికి ధన్యవాదాలు తెలియజేశారు... రాయలసీమ ప్రాంతం చాలా వెనుకబడిన ప్రాంతమని, ఇక్కడ ఎక్కువ శాతం పరిశ్రమలు వచ్చేందుకు ప్రమోట్ చేయాల్సిన అవసరం ఉందన్నారు.. ఇప్పటికే 8 నెలల్లో దాదాపు 6 లక్షల కోట్ల పైన పెట్టుబడులకు కమిట్మెంట్ అవ్వడం జరిగిందన్నారు.. దాదాపు 5 సంవత్సరాల్లో చేయాల్సిన పనులు కేవలం 8 నెలల్లోనే చేశామని, దీనికి ముఖ్య కారణం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు అన్నారు...సూపర్ 6 లో ఇచ్చిన హామీలన్నటిని అమలు చేసే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గారు చర్యలు తీసుకుంటున్నారన్నారు.. రానున్న రోజుల్లో మరిన్ని పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు, అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి పేర్కొన్నారు.. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ కో కో కోలా బెవరేజెస్ కంపెనీ ద్వారా సిఎస్ఆర్ నిధుల కింద 50 లక్షల రూపాయలతో ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని సదరం క్యాంప్, ఓపి విభాగం వద్ద 2 మినరల్ వాటర్ ప్లాంట్లు, 2 చెత్త సేకరణ ఎలెక్ట్రిక్ వాహనాలను, అంగన్వాడి భవనాల పునరుద్ధరణ వంటి పలు రకాల అభివృద్ధి పనులను ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు... జిల్లా అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి మంత్రి కృషి చేస్తున్నారని, రానున్న రోజుల్లో జిల్లాలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని కలెక్టర్ తెలిపారు.. తొలుత మంత్రి, కలెక్టర్ బుధవారపేట లోని పునరుద్ధరించిన అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభించి కాసేపు చిన్నారులతో ముచ్చటించారు.. అనంతరం కో కో కోలా కంపెనీ ఆధ్వర్యంలో సేల్స్ అండ్ మార్కెటింగ్, డిజిటల్ లిటరసీ అంశాల్లో శిక్షణ ఇచ్చినవిద్యార్థులకు, మహిళలకు సర్టిఫికెట్లను అందజేశారు.. కార్యక్రమంలో కర్నూల్ ఆర్టీవో సందీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, కోకో కోలా కంపెనీ మేనేజర్ ముకుంద్ త్రివేది, కర్నూలు వైద్య కళాశాల ప్రిన్సిపాల్, డా.చిట్టి నరసమ్మ, ఆసుపత్రి సూపరింటెండెంట్, డాక్టర్. కె.వెంకటేశ్వర్లు, సిఎస్ ఆర్ ఎం ఓ, డాక్టర్. వెంకటేశ్వరరావు, ఎమ్ ఓ, ఆర్ ఇ హెచ్ సూపరింటెండెంట్, డాక్టర్ పృథ్వీ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు..






## మాజీ జెడ్పి చైర్మన్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎం.పి బస్తిపాటి నాగరాజు



**కర్నూలు పల్లె వెలుగు ....**గద్వాలలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సరిత నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆయన సరితా తిరుపతయ్య దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు... అనంతరం వారితో కలిసి ఎం.పి పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు... అంతకు ముందు స్థానిక కురువ సంఘం నాయకులు ఎం.పి నాగరాజు ను కలిసి శాలువాలు, పూలమాలలతో సత్కరించారు...

## ప్రతి ఒక్క రైతు ప్రత్యేక విశిష్ట సంఖ్య(యూనిక్ నెంబర్)ను రిజిస్టర్ చేసుకోవాలి.

### తహసిల్దార్ అనిల్ కుమార్ యాదవ్



**మద్రిపాడు ఫిబ్రవరి 17 పల్లె వెలుగు** : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతి రైతుకు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య (యూనిట్ నెంబర్) ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను స్వల్పతనం చేసే సంక్షేమ పథకాలను మరింత పారదర్శకంగా అందుబాటులోకి తీసుకుని రావడానికి వ్యవసాయ రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని రైతు యొక్క అన్ని వివరాలు రిజిస్టర్ పోర్టర్ లో నమోదు చేసిన తర్వాత వ్యవసాయ భూమి గల ప్రతి రైతుకు ప్రత్యేక విశిష్ట సంఖ్య కేటాయించడం జరుగుతుందని రైతు సంక్షేమ పథకాలు సబ్సిడీలు మరియు ఇతర వ్యవసాయ సంబంధిత సేవలు పొందడానికి ఈ సంఖ్య అధికారిక పనిచేయబడునని కావున రైతులు వారి గ్రామాలలో ఉన్న రైతు సేవ కేంద్రాలలోని గ్రామ వ్యవసాయ సహాయకులతో కలిసి తమ ఆధార్ నెంబర్, ఆధార్ అనుసంధానతమైన ఫోన్ నెంబర్ను మరియు పట్టాదారు పాస్ పుస్తకము సమర్పించి ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య (యూనిక్ నెంబర్ )కోసం నమోదు చేసుకోవలసినదిగా తహసిల్దార్ అనిల్ కుమార్ యాదవ్ ఓ ప్రకటనలో కతెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా అందించే భూఆదారిత పథకాలైన పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పంటల బీమా పై వడ్డీ రాయితీ సబ్సిడీతో వ్యవసాయ యంత్ర పరికరాలు, పంట రుణాలు పెట్టుబడి సాయం, సూపర్ సేద్యంపై రాయితీ పొందేందుకు ఈ సంఖ్య ఎంతగానో ఉపయోగకరమని కావున మండలంలోని రైతులందరూ ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని త్వరగతిన ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్యను పొందగలరని తహసిల్దార్ అనిల్ కుమార్ యాదవ్ కోరారు.

## అనాధ సాధువుకు అంత్యక్రియలు నిర్వహించిన ఆ నలుగురు స్వచ్ఛంద సేవా సంస్థ.



**బేతంచెర్ల ఫిబ్రవరి 17 పల్లె వెలుగు .** బేతంచెర్ల మండలం, బేతంచెర్ల ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా, గుర్తుతెలియని అనాథ సాధువు, అనారోగ్య కారణాలతో ఆదివారం రాత్రి సమయంలో మృతి చెందాడు .మృతుడు అనాథ అయినందున,ఆ నలుగురు స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు, బేతంచెర్ల పోలీసు వారికి, నగర పంచాయతీ వారికి సమాచారం ఇచ్చి,మృతదేహానికి,సోమవారం నాడు బేతంచెర్ల లోని స్థానిక స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆ నలుగురు స్వఛరేద సేవా సంస్థ సభ్యులు, నాగేశ్వరరెడ్డి, మహేష్, అక్బర్, వెంకటేశ్వర్లు,డాక్టర్ సద్దాం, పుల్లంరాజు, షేక్షావలి, భాస్కర్ రెడ్డి, వన్నూరు భాష , జబీబుల్లా, నారాయణరెడ్డి, నభిరసూల్ మరియు, తదితరులు పాల్గొన్నారు.



## 2000 మంది రైతులకు విశిష్ట సంఖ్య జారీ.



**వెలుగోడు పల్లె వెలుగు** మోత్కూరు గ్రామం నందు ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ పరిశీలించారు. వారు మాట్లాడుతూ.. మండలంలో ఇప్పటిదాకా 2000 మంది రైతులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసి వారికి విశిష్ట సంఖ్య జారీ అయినది, రైతుల పేర్లను రిజిస్ట్రీలో నమోదు చేసి విశిష్ట సంఖ్య(యూసీ) ద్వారా ఆధార్ తరహాలో ప్రతి రైతుకు 11 నెంబర్లతో యూనిక్ కోడ్ కేటాయించాలని కేంద్ర ప్రభుత్వం నిర?యించిది. కావున భూమి ఉన్న ప్రతి రైతు పట్టాదారు పాసుపుస్తకం లేదా 1బి, ఆధార్ కార్డు, ఆధార్ కార్డు లింక్ చేసిన మొబైల్ తో గ్రామ, వార్డు సచివాలయాల్లో ఫిబ్రవరి 25 తేదీలోగా నమోదు చేసుకోవాలని ఏఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో తోపాటు సెరికల్చర్ అసిస్టెంట్ నాగలింగం పలువురు రైతులు పాల్గొన్నారు.

# నాడు పుణీతను.. నేడు కలుషితను







**-ఒకప్పుడు నీనీట స్నానంచేస్తే రుగ్మతలు తొలగేవి**

**-నేడు స్నానం చేస్తే చర్మవ్యాధులు సంక్రమిస్తాయి.**

**-మానవతప్పిదాలు కాక నాలోపం లేదే....**

**-పావన తుంగభద్రనది మూగ నివేధన**

మంత్రాలయం ఫిబ్రవరి17పల్లె వెలుగు (ప్రతినిధి) నాడు పుణ్య భూమిలో పుణీతను, నేడు కర్మభూమిలో కలుషితనౌతున్నాను. మానవ విచక్షణారహిత తప్పిదాలతో కలుషితనౌతున్నాను. నాలో కలుస్తున్న కాలుష్యాలతో పవిత్రతను కోల్పోయి నిర్జీవమౌతున్నానంటున్న తుంగభద్రమ్మ మూగ నివేధన వినే నాథుడేడీ..? తుంగమ్మ మూగనివేధనకు అక్షరరూపమే ఈకథనం. శ్రీమహావిష?వు అవతారమైన నారసింహ్మ స్వామి కోరలనుంచి కర్నాటక రాష్ట్రంలోని సహ్యాద్రి కొండల్లో జాలువారి తుంగ, భద్ర అనే రెండునదుల సంగమమే తుంగభద్రనది. ఈనది సహ్యాద్రి కొండకోనల్లో ఔషదగుణాలు కల్గిన మొక్కలను పెనవేస్తూ ఔషదాల సమ్మిలితమై ముందుకు సాగి వస్తోంది. అలా విశేషమైన వన మూలికల సారాన్ని సొంతం చేసుకొన్న తుంగభద్రనది జలాల్లో స్నానంచేస్తే జీవకోటి శారీరక రుగ్మతలు తొలగి పోతాయన్న విషయం పురాణాల్లో కనిపిస్తుంది. అంతటి విశిష్టతను సొంతం చేసుకొన్న తుంగభద్రనది పుణ్యనదిగా పిలువబడు తోంది. ఈ కారణంగా ఈనదీతీరంలో అనేక పుణ్యక్షేత్రాలు వెలిశాయి. ఈకారణంగా తుంగభద్రనది మహిమాన్వితమైన పుణ్యనదిగా వాసిగాంచింది.

**తుంగాతీరం చతుర్యగ చారిత్రక విజయకేతనం:-** తుంగభద్రనదీ తీరంలో వెలసి విరాజిల్లిన విజయనగర సామ్రాజ్యాన్ని పరిపాలించిన చక్రవర్తి శ్రీకృష?దేవరాయల శౌర్య పరాక్రమాలకు అద్ధంపడుతూ నవరత్నాలు అనే కవులకు వేదికైనది తుంగభద్రనదీ తీరం. కారణజన్ములు, జగద్గురువు శ్రీరాఘవేంద్రస్వామి సజీవంగా కొలువైన పుణ్యభూమి. కృతయుగంలో రాక్షసరాజు హిరణ్యకశిపుని కుమారుడిగా ప్రహ్లాదరాయలు యజ్ఞ మొనర్చిన యాగభూమి తుంగాతీరం. త్రేతాయుగంలో సీతాన్వేషణలో అలసిన శ్రీరామచంద్రుడిని సేద తీర్చేందుకు వేదికైన తుంగభద్ర నది పుణీతం. ద్వాపర యుగంలో అనుసాల్వుడను రాజు పాండవుల అశ్వమేధ యాగాశ్వాన్ని బంధించి మహావీరుడైన అర్జునుడితో చేసిన యుద్ధం కారణంగా రణభూమిగా మారిన కర్మభూమి తుంగాతీరం.ఇలా చతుర్యగాలకు సజీవసాక్ష్యంగా నిలిచిన పుణ్యనది తుంగభద్ర. ఇంతటి విలక్షణమైన తుంగభద్రనది నేడు మానవ తప్పిదాలతో... కాలుష్యాల కలయికతో కలుషితమౌతోంది. మానవతప్పిదాలవల్లే నదిలో కాలుష్యాల కలయికతో కలుషితమౌతోంది.

**మానతప్పిదాలే నదికాలుష్య కారకాలు:-** తుంగాతీరంలో వెలసిన గ్రామాల ఔషదగుణాలకు బదులు వ్యాధికారకాలతో దీనంగా మారుతున్నాయి. తీరగ్రామాలప్రజలు మురుగునీటిని నదిలోకి వదలటం వల్ల ఔషదగుణాలు పోయి విషతుల్యమైన వ్యాధుల కారకాలుగా నదీజలాలు మిగిలి పోతున్నాయి. అదే విధంగా తీరంలో వెలసిన పుణ్యక్షేత్రాల నిర్వాహకుల అనాలోచిత చర్యల వల్ల కల్మషాలు నదుల్లో చేరటం వల్ల ఔషధగుణాలు సంతరించుకొన్న పావన జలాలు విషతుల్యం అవుతున్నాయి. పుష్కలమైన జలాలతో జీవనదిలా కదలివచ్చిన తుంగభద్ర నేడు జలకలను కోల్పోయి మురుగునీటి కుంటలతో దయనీయంగా మారింది. ఒకప్పుడు జీవరాసి శారీరక రుగ్మతలను రూపుమాపిన నదీజలాలు విషతుల్యమై వ్యాధికారకమౌతోంది. ఈ కారణంగా భక్తులు ఈ జలాలలో పుణ్యస్నానాలు చేయడానికిభయపడతున్నారు.

**ఈనదిని ప్రక్షాళనచేసే నాథుడే కరువైనాడు:-** తరతరాలుగా తుంగభద్రనది భక్తుల వారసత్వ సంపదగా మానవాళికి మేలు చేస్తున్న తుంగభద్రనది కాలుష్యాలతో కుంగిపోతున్నా పట్టించుకొన్న నాధుడే కరువైనాడని చెప్పవచ్చు. నాడు భారత ప్రధాని మోది గంగానది ప్రక్షాళనకు పూనుకొన్నట్లు నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా తుంగభద్ర నది దయనీయతపై దృష్టి సారించి నది ప్రక్షాళనకు శ్రీకారం చుడితే నది కాలుష్య కష్టాలు తప్పుతాయని చెప్పవచ్చు. నది ప్రక్షాళనకు శ్రీకారం చుడితే మంత్రాలయంకు వచ్చే భక్తులకు నది కాలుష్యకష్టాలు తప్పుతాయని చెప్పవచ్చు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

బనగానపల్లె ఫిబ్రవరి 17పల్లె వెలుగు కోవెలకుంట్ల మండల సర్వసభ్య సమావేశం మంగళవారం ఉదయం నిర్వహించబడునని మండల పరిషత్ అభివృద్ధి అధికారి వరప్రసాద్ తెలిపారు.ఈ సమావేశం సర్పంచి మెట్ల సరళ అధ్యక్షతన నిర్వహించబడునని ఆయా శాఖల అధికారులందరూ పూర్తి సమాచారంతో సమావేశమునకు హాజరుకావాలని ఆయన తెలియజేశారు

## కంబాలపల్లెలో మస్తాన్ వలి దర్గా ఉరుసు.





పాములపాడు ఫిబ్రవరి 17 పల్లె వెలుగు - పాములపాడు మండలంలోని, కంబాలపల్లె గ్రామంలో ఈనెల 20,21వ తేదీలలో మస్తాన్ వలి దర్గా ఉరుసు మహోత్సవము జరుగుతుందని ముజావర్ షేక్. బాదుల్లా సాహెబ్, గ్రామ పెద్దలు, కార్యనిర్వాహక కమిటీ సభ్యులు విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈసంద ర్భంగా మస్తాన్ వలి దర్గా ముజావర్ షేక్.బాదుల్లా సాహెబ్ మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన గంధం మహోత్సవము, 21వ తేదీన శుక్రవారం ఉరుసు మహోత్సవము, ఇదే రోజు రాత్రి 10 గంటలకు ఖవ్వాలి ఉంటుందన్నారు. 22వ తేదీ శనివారము ఉదయం 7 గంటలకు జియారత్ నందు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలకు,భక్త గ్రేసరులకు, సోదరి, సోదరీమణులందరికీ, గ్రామ పెద్దల కమిటీ కలిసి తీర్థ ప్రసాదములు ఇవ్వబడునన్నారు. ఇది 67వ గంధం నిషాన్ ఉరుసు మహోత్సవానికి అందరికీ ఆహ్వానం అన్నారు. మరిన్ని వివరాలకు దర్గా ముజావర్ జనాబ్ షేక్.బాదుల్లా సాహెబ్ సెల్ నెంబర్-88 97 866053, 9573110291 లకు ఫోన్ చేసి కనుక్కోవచ్చునన్నారు.

# ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించండి



**నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు**

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 14 వినతులు**

కర్నూలు పల్లె వెలుగు... నగరంలో పలు సమస్యలు దృష్టికి వచ్చినప్పటికీ అపరిష్కృతంగా ఉన్నాయని, వాటి పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అధికారులకు సూచించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుండి 14 వినతుల రాగ, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. క్రిష?, మేనేజర్ ఎన్.చిన్నరాముడు, ప్రజారోగ్యధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఎంఈలు సత్యనారాయణ, శేషసాయి, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

**వచ్చిన విన్నపాల్లో కొన్ని..** 1. నగరపాలక పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న 200 మంది తాత్కాలిక కార్మికుల వేతనాలు 15 వేలకు పెంచాలని, బకాయిలు వెంటనే చెల్లించాలని, పని భారం ఎక్కువగా ఉన్నందున కార్మికుల సంఖ్య 400కు పెంచాలని, పిఎఫ్, ఈయస్ఐ సక్రమంగా జమ చేయాలని కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.వి. నారాయణ నేతృత్వంలో కార్మికులు వినతిపత్రం సమర్పించారు. 2. వెంకటరమణ కాలనీ 2వ లైన్‌లో పూడికతీత పనులు చేపట్టాలని, ఖాళీ స్థలంలో చెత్తాచెదారం తొలగించాలని స్థానికులు వై.రాజేంద్ర, బి.వీరేంద్ర కుమార్ విన్నవించారు. 3. బిర్లా కాంపౌండ్‌లోని విష? అపార్ట్మెంట్ నందు కోతుల బెడద ఎక్కువ ఉందని స్థానికులు సి.మంజుల, ప్రకాష్ బాబు తదితరులు విన్నమించారు. 4. ల్యాండ్ మార్క్ అవెన్యూ వెంచర్ నందు పైప్‌లైన్ ఉంది గానీ, నీటి సరఫరా లేదని, సరఫరాకు చర్యలు తీసుకోవాలని స్థానికులు మధు, అశోక్, తదితరులు కోరారు. 5. 19 వార్డు మారుతి నగర్ జ్యూడిషియల్ ఎంప్లాయీస్ కాలనీలో రహదారులు, మురుగు కాలువలు నిర్మించాలని స్థానికులు హబీబున్నీసా, మహబూబ్



సాహెబ్ విన్నవించారు. 6. కల్లూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్ 217/1, 217/3 సర్వే భూముల్లో ప్రభుత్వం తమకు ఇళ్ల స్థలాలు ఇచ్చిందని, అందులో తాము ఇళ్లను సైతం నిర్మించుకుని 15 సంవత్సరాలుగా 100 కుటుంబాలు నివాసం ఉంటున్నాయని, అయితే ఎలాంటి మౌలిక వసతులు లేవని, తమకు తాగునీటి సౌకర్యం, రహదారులు, మురుగు కాలువలు, ప్రాథమిక పాఠశాలల, ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలని స్థానికులు శారద, శ్రీదేవి, మంజుల తదితరులు కోరారు. 7. విఠల్ నగర్ నందు పైపులైన్ లీకేజీకి మరమ్మతులు చేపట్టాలని, కాలనీ మురుగు కాలువను ప్రధాన మురుగుకలోకి అనుసంధానం చేయాలని స్థానికులు సి. కేదార్నాథ్ విన్నవించారు. 8. లేపాక్షి నగర్ నందు మురుగు బయటకు వెళ్లేందుకు ఆస్కారం లేనందున, తమ కాలనీలోని మురుగు కాలువను ఎఫ్‌సిఐ కాలనీ 2 వరకు పొడిగించాలని స్థానికులు రామన్నాయుడు, శ్రీనివాసులు తదితరులు కోరారు.

## విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం ...

### కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు.



ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 102 ఫిర్యాదులు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ. కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ గారి క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ గారు మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 102 ఫిర్యాదులు వచ్చాయి.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...** 1) రూ. 3 లక్షల 50 వేలు తీసుకొని అగ్రికల్చర్ డెవలప్మెంట్ కో - ఆపరేటివ్ సొసైటిలో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి నమ్మించి వెంకటాపురం కు చెందిన శేఖర్ , సుధాకర్ లు మోసం చేశారని దేవనకొండ మండలం, బేతపల్లి గ్రామం కు చెందిన రాజ శేఖర్ రెడ్డి ఫిర్యాదు చేశారు. 2) రూ. 2 లక్షల 80 వేలు తీసుకొని నకిలీ ఇళ్ళ పట్టాలు ఇప్పించి రమేష్ అనే వ్యక్తి మోసం చేశాడని పెద్దకడుబూరు కు చెందిన బోయ నరసింహులు ఫిర్యాదు చేశారు. 3) కొడుకు రాజేష్ ప్రతి రోజు మద్యం సేవించి వచ్చి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, కౌన్సిలింగ్ చేయాలని కర్నూలు, జోహారాపురం కు చెందిన నాగరాజు ఫిర్యాదు చేశారు. 4) కర్నూలు ఎన్టీఆర్ బిల్డింగ్స్ కు చెందిన మునాఫ్ అనే వ్యక్తి నాతో వివాహేతర సంబంధం ఏర్పరచుకుని రూ. 4 లక్షలు, 5 తులాల బంగారు తీసుకొని అన్యాయం చేశాడని కర్నూలు కు చెందిన నందిని ఫిర్యాదు చేశారు. 5) కర్నూలుకు చెందిన వీరస్వామి రూ. 8 లక్షలు, 5 తులాల బంగారు తీసుకొని హెూంగార్డు ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి మోసం చేశాడని కర్నూలు, ఆర్ కె స్ట్రీట్ కు చెందిన నాగరాజు ఫిర్యాదు చేశారు. 6) పాత కక్షల పేరుతో పోలకల్లు కు చెందిన సుంకన్న, శామ్ సోన్ , ఇతరులు కలిసి నన్ను కొట్టి, కిడ్నాప్ చేసి రూ. 1 లక్ష 50 వేలకు కర్నూలు, కొత్తబస్టాండ్ దగ్గర ప్రామిసరి నోటు రాయించుకుని మోసం చేసి వదిలి వేశారని కర్నూలు, సోమిశెట్టి నగర్ కు చెందిన రాజు ఫిర్యాదు చేశారు. 7) కుమ్మరి నాగేష్ బ్యాంకు ఏజెంట్ గా పని చేస్తున్నానని, అగ్రిమెంట్ రాసుకుని నా కారు ను నెల బాడుగకు తీసుకున్నాడు. నాలుగు నెలల బాడిగా ఇవ్వకుండా తిరిగి వేరే వారికి కారును తాకట్టు పెట్టి మోసం చేశాడని కర్నూలు, గౌలిగేరికి చెందిన బి. లాలన్న ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీ హుస్సేన్ పీరా, ట్రైనీ డిఎస్పీ ఉషశ్రీ, సీఐలు శ్రీనివాస నాయక్ , శివశంక **జిల్లా పోలీస్ కార్యాలయం, కర్నూల్.**

## విద్యుత్తు మీటర్ రీడింగ్ వర్కర్స్ కి ఉద్యోగ భద్రత కల్పించండి.

ఎమ్మిగనూరు పల్లె వెలుగు. : విద్యుత్తు స్మార్ట్ మీటర్లు తీసుకొచ్చి వేలాదిమంది విద్యుత్తు మీటర్ రీడింగ్ తీసే వర్కర్ల పొట్టలు కొడతారా ముఖ్యమంత్రి గారూ ఎ.పి విద్యుత్తు మీటర్ రీడర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె.ఎస్.డి శివారెడ్డి మరియు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ మండిపడ్డారు. ఈరోజు ఉదయం డి.ఎన్.ఆర్ అమర్ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎ.పి విద్యుత్తు మీటర్ రీడర్స్ యూనియన్ ( ఏఐటీయూసీ అనుబంధం ) రాష్ట్ర ప్రధమ మహాసభ గోడ పత్రికలు విడుదల చేయడం జరిగింది. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు సింగంపల్లి శ్రీనివాసరావు, పసుమర్తి శ్రీకాంత్ (ఎస్. కోట సబ్ డివిజన్), విజయనగరం సబ్ డివిజన్ నుంచి బాసిన దివాకర్, గోక రమణ, సువ్వాడ శ్రీను, బెల్లాన రాము, పట్నాయకుని సతీష్ కుమార్, ఎమ్.డి యాసిన్, బొట్ట జగదీష్, పి.ఎస్.ఎన్ భూషణరావు, కూనిబిల్లి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.






## అందుబాటులో ప్రకృతి వ్యవసాయ ఆహారోత్పత్తులు...

### ప్రతి రైతుకు గుర్తింపు కార్డు..

వెలుగోడు పల్లె వెలుగు. వెలుగోడు మండలం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శనను పరిశీలించిన ఏవో పవన్ కుమార్ ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి. వారు మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పథకాలకు రైతు గుర్తింపు కార్డు తప్పనిసరి కావున వ్యవసాయ భూములు కలిగిన రైతులు సంబంధిత రైతు సేవ కేంద్రం వద్ద రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, వెలుగోడు మండలంలోని గుంతకందాల వేల్పనూరు గ్రామ రైతులు మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పెద్ద శివన్న శీలం వెంకటేశ్వర్లు తదితరులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో సాగు చేసిన కూరగాయలు ఆహార ఉత్పత్తులు వినియోగానికి అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రసాయన రహిత ఆహార ఉత్పత్తుల వినియోగంతో దీరకాలిక ఆరోగ్యం



సమస్యను తగ్గించి, ఆరోగ్యం పెంపొందించు కోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు ఈఓఆర్టి మురారి, ఐసిడిఎస్ సూపర్వైజర్ కోమల వినోలియా,ఎంఈఓ బ్రహ్మ నాయక్ నాగ బ్రహ్మయ్య, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది నజీర్ శ్రీనివాసులు కృష?స్వామి శివమ్మ రామయ్య తులసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కంటి చూపు పదిలం:

### వైద్యాధికారిని దివ్య:

సిరివెళ్ల.పల్లె వెలుగు. సోమవారం నాడు స్థానిక పిహెచ్సి పరిధిలోని దృష్టిలోపం గల 153 మంది విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మరియు జిల్లా అంధత్వ నివారణ సంఘం ఆధ్వర్యంలో పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు జిల్లా అందత్వ నివారణ సంఘం కంటి వైద్యాధికారి జి కృష?మోహన్ రెడ్డి ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించారని దృష్టిలోపం గల విద్యార్థిని విద్యార్థులను గుర్తించి ఉచితంగా కంటి అద్దాలు సరఫరా చేయడము జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు దివ్య మరియు కృష?మోహన్ రెడ్డి మాట్లాడారు. విద్యార్థిని విద్యార్థులు దృష్టిలోపములు ఏర్పడకుండా ఉండాలంటే చదువుకునే పుస్తకములను 25 నుంచి 30 సెంటీమీటర్ల వరకు వ్యత్యాసంలో మాత్రమే మంచి వెలుతురులో చదువుకొనవలెనని తెలిపారు. దృష్టిలోపం గల పిల్లలు కంటి అద్దాలు వాడుతూ కంటిచూపులు పదిలంగా ఉంచుకోవా లన్నారు. సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఎక్కువగా ఆండ్రాయిడ్ సెల్ ఫోన్స్ గాడ్జెట్స్ ఎలక్ట్రానిక్ టీవీ పరికరాలను ఎక్కువసేపు చూడరాదని ముఖ్యముగా పోషక విలువలు కలిగిన ఆకుపచ్చని ఆకుకూరలను ఆహారంగా తీసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఇస్రాత్ బేగం కేజీబీవీ ప్రిన్సిపల్ జ్యోతి మరియు ఆరోగ్యసిబ్బందిపాల్గొన్నారు.



## కొలనుభారతి దేవి ఆలయంలో భక్తుల విశేష పూజలు

కొత్తపల్లి:పల్లె వెలుగు.పవిత్ర పుణ్యక్షేత్రమైన కొలనుభారతిదేవి ఆలయంలో భక్తులు విశేష పూజలు చేసుకొన్నారు. సోమవారం రోజున కోధి నామ సంవత్సరం మాఘ మాసం ఉత్తరాయణం కృష? పక్షం, శిశిర ఎలీలీతువు శ్రావణ కార్తె బహుళ పంచమి రోజున సుదూర ప్రాంతాలనుంచి భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన చిన్నారులచే అమ్మవారి సన్నిధిలో బీజాక్షరాలు లిఖింప చేసి సాముహిక అక్షరాభ్యాసాలను ఆలయ పురోహితులు నిర్వహించారు.



పల్లె వెలుగు
మంగళవారం 18-02-2025

# నివాసాల మధ్య శవాన్ని పూడ్చడం అమానుషం..



## భాకరాపేట ఘటనపై ఉన్నతాధికారులతో విచారణ జరిపించాలి: సిపిఐ డిమాండ్

## రెవిన్యూ ,పోలీస్ అధికారుల నిర్లక్ష్య ఫలితమే ఈ ఘటన.

## స్మశానాలు, గ్రామాల అభివృద్ధికి సిపిఐ ఎప్పుడు వ్యతిరేకం కాదు

**బద్వేల్ ఫిబ్రవరి 17 పల్లె వెలుగు :** బద్వేల్ మండలం లోని ఇల్లు లేని నిరుపేదలు గత పది నెలల క్రితం భాకరాపేట చెరువు సమీపంలో ప్రభుత్వ భూమిలో చిన్నపాటి గుడిసెలు, రేకుల షెడ్లు నిర్మించుకుని జీవనం సాగిస్తూ ఉండగా నిన్నటి రోజున భాకరాపేట గ్రామంలో ఒక మహిళ అనారోగ్యంతో చనిపోయిన శవాన్ని అంత్యక్రియలు జరపడానికి అక్కడికి తీసుకురాగా అక్కడ ఉన్న జనం ఇండ్లకు దగ్గరలో కాకుండా కొద్ది దూరంలో చేసుకోండి అని అభ్యర్థించగా వారు మా భూమిలో మీరు ఉంటూ మమ్మల్ని ఇక్కడికి రావద్దు అంటారా అని కాలనీ ప్రజలపై విచక్షణారహితంగా దాడి చేసి అసభ్య పదజాలంతో దూషించడంతో గొడవ జరిగిన తప్ప మరొకటి కాదని ఈ ఘటన పరిశీలించడానికి సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ) కడప జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పరిశీలించారు అనంతరం పత్రికా మీడియాతో మాట్లాడుతూ.... నిన్నటి ఘటన జరగడం బాధాకరమని చింతిస్తున్నామని అయితే దీనికి ప్రధానం నుండి కారణం కొంతమంది స్థానిక రాజకీయ నాయకులు భూ కబ్జాదారులు కారణమని శవం తాలూకు బంధువులను రెచ్చగొట్టి ఏదో ఒక విధంగా ఈ స్థలాన్ని ఖాళీ చేయించాలని దురుద్దేశంతోనే ఇలా చేయించారని గ్రామస్తులకు సిపిఐ ఎప్పుడు వ్యతిరేకం కాదని ప్రతి ఒక్కరు అర్థం చేసుకోవాలని ఆయన కోరారు గత నెల రోజులుగా ఏదో ఒక విధంగా ఇక్కడ నివసిస్తున్న 80 శాతం దళితులను బయటికి పంపించి ఈ స్థలాన్ని మా స్వాధీనం తెచ్చుకోవాలని కుట్రపూరితంగా ఎప్పటికప్పుడు రెవెన్యూ పోలీస్ యంత్రాంగాన్ని ఒత్తిడి తీసుకొస్తున్నారని వాస్తవంగా దళితులు పైన అగ్రవరా?ల ఆధిపత్యం సరికాదని ఈ నియోజకవర్గంలో బద్వేలు చుట్టుపక్కల ప్రాంతాలలో విలువైనటువంటి ప్రభుత్వ భూములలో దళితులు ఉండకూడదని భావిస్తున్నారని అందుకు కాబట్టే ఏదో ఒకటి కుట్రపూరితంగానైనా చేసి ఇక్కడి నుంచి వీరుని ఖాళీ చేయించే దుర్మార్గ ఆలోచన నుంచి అటు రెవెన్యూ పోలీస్ యంత్రాంగం మానుకోవాలని అంటే భూమి మీద జీవించే హక్కు దళితులకు లేదా అదేవిధంగా రెండు సెంట్లు ఇంటి స్థలం రెండు ఎకరాల ప్రభుత్వ భూమి వీరు తీసుకుని అర్హులు కాదా! అని ఆయన ప్రశ్నించారు దేశంలో ఎక్కడా లేనివిధంగా జనావాసాల మధ్య పోలీస్ రెవిన్యూ సమక్షంలో శవాన్ని పూడ్చివేసిన ఘటన పైన ఉన్నత స్థాయి అధికారులతో విచారణ జరిపించాలని దీనిపై రాబోవు అతి తక్కువ రోజుల్లోనే ఉద్యమ కార్యచరణ రూపొందించి జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని రాజకీయ పక్షాలు ప్రజా సంఘాలతో అఖిలపక్ష కమిటీ నీ ఇక్కడికి తీసుకొస్తామని వారి యొక్క మద్దతు కూడగడతామని ఆయన తెలిపారు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా మొత్తం మీకు అండగా విన్నుదున్నుగా ఉంటుందని ఎవరు కూడా విశ్వాసం కోల్పోకుండా ఇక్కడే పూర్తిస్థాయి కాపురాలు ఉంటూ మనము ఎంచుకున్న ప్రజా పోరాటాలను ముందుకు తీసుకుపోవాలని ఆయన కోరారు రెవిన్యూ అధికారులకు మరొకసారి హెచ్చరిక



చేస్తున్నాము నిజంగా మీరు చిత్తశుద్ధిగా పనిచేస్తుంటే చుట్టుప్రక్కల వారు ఎకరాలకు ఎకరాలు ఆక్రమించుకొని కంచెలు వేసుకొని వారి సాధనం చేసుకుంటే వారి నుంచి ఒక్క ఎకరం కూడా మీరు స్వాధీనం చేసుకున్నారా ఇక్కడ నివసిస్తున్న పేదలు దళితులపైన ఆగమేఘాలపైన ఖాళీ చేయించే ప్రయత్నం చేస్తున్నారే ఇది దుర్మార్గం కాదా అందుకే ఈ పేదలు దళితుల పక్షాన అవసరమైతే రాష్ట్ర హెూం మంత్రి గారిని రెవిన్యూ రెవిన్యూ మంత్రిని, ఎస్సీ కమిషన్ మానవ హక్కుల కమిషన్ లోకాయుక్తను సైతం ఆశ్రయిస్తామని జిల్లా కలెక్టర్ గారు ఈ సమస్య పట్ల సానుకూలంగా స్పందించి సమస్యను జఠలంకాకుండా పేదల భూ పోరాటాలపై కక్ష సాధింపు చర్యలు చేపట్టకుండా చూడాలని కోరుతున్నామని అట్ల కాదు కూడదు అని రెవిన్యూ పోలీస్ యంత్రాంగం పేదల జోలికొస్తే ఎంతవరకైనా తిరుగుబాటు చేయడానికి లెక్క చేయమని ఇప్పటికే పార్టీ నాయకుల పై అనేక అక్రమ కేసులు బనయించారని గత ప్రభుత్వంలో వైసిపి నాయకులు చేసిన వందల కొద్ది అక్రమాలు ఉంటే ఒక్కటైనా బడికి తీశారని ఆయన ప్రశ్నించారు అధికారులు మానవతా దృక్పథంతో ప్రజల పక్షా నిలబడాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీర శేఖర్ , బాదుల్లా,ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్ ఏరియా కార్యవర్గ సభ్యులు పి బాలు, పడిగే వెంకటరమణ, పి.వి రమణ, ఇమ్మానియేల్ పెంచలయ్య విజయమ్మ నాయకులు పొంగూరునాగరాజు వెంకటేశు సుబ్బారెడ్డి రాజశేఖర్ ,హరి ఓబులమ్మ లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన అందరికీ రుణాలు అందించండి.

## డిప్యూటీ కమిషనర్ అమరయ్య



**తిరుపతి చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 17పల్లె వెలుగు** అర్హులైన ప్రతి ఒక్కరికీ సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ అమరయ్య బ్యాంకర్లను ఆదేశిం చారు. వివిధ కార్పొరేషన్లకు సంబంధించిన రుణాల పంపిణీపై సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో బ్యా%శీ%కర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీసీ కార్పొరేషన్, బ్రాహ్మిన్, ఈ.బీ.సీ, కమ్మ, క్షత్రియ, రెడ్డి, వైశ్య మరియు కాపు కార్పొరేషన్ల రుణాల మంజూరు పై చర్చించడం జరిగింది. ఈ రుణాల మంజూరుకు 2021 తర్వాత కులధృవీకరణ పత్రం తీసుకొని ఉండాలని, రేషన్ కార్డ్ పట్టణ పరిధిలోనే ఉండవలెనని తెలిపారు. బ్యాంకు మరియు బ్రాంచి వారిగా బీసీ కార్పొరేషన్ నందు సబ్ క్యాస్ట్ బిసి- ఏ, బి, డి %ఇ% ఈ మరియు బ్రాహ్మణ, రెడ్డి కార్పొరేషన్, క్షత్రియ కార్పొరేషన్, వైశ్య కార్పొరేషన్, ఈ.బి.సి కార్పొరేషన్ మరియు కాపు కార్పొరేషన్ వారిగా టార్గెట్స్ ని విభజించి, బ్యాంకు, బ్రాంచ్ వారిగా ఇచ్చామని అన్నారు. యూనిట్లు ముందుగానే ఉన్నవారికి మరియు కొత్త యూనిట్లు (యూనిట్ ఏర్పాటుకు వీలున్న వారికి) కూడా మంజూరు చేయవచ్చునని తెలిపారు. కాపు కార్పొరేషన్ వారికి 50% సబ్సిడీ, మిగిలిన బిసి మరియు ఇతర కార్పొరేషన్ వారికి స్లాబ్ -1 : 0-15 లక్షలు 50% సబ్సిడీ, స్లాబ్ -2 : 1.25 లక్షలు/ 50% సబ్సిడీ, స్లాబ్ -3 : 2.00 లక్షలు/ 50% సబ్సిడీ, **కాపు కార్పొరేషన్:** స్లాబ్ -1 : 1.00 లక్షలు 50% సబ్సిడీ, స్లాబ్ -2 : 1.50 లక్షలు/ 50% సబ్సిడీ, స్లాబ్ -3 : 2.50 లక్షలు/ 50% సబ్సిడీ, జనరిక్ మెడికల్ షాప్ కు 4 లక్షలు,

%మీావీజు%-10.00 లక్షల సబ్సిడీ అని తెలిపారు. ఇందులో ఏది తక్కువ ఉంటే వారికి ప్రాధాన్యత కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో యల్.డి.యం. విశ్వనాథ రెడ్డి, బీసీ కార్పొరేషన్ ఆఫీసర్ బాబు రెడ్డి, మెప్మా సూపరింటెండెంట్ శ్రీ సుధాకర్, సి.యం.యం లు యస్.కృష?వేణి, యస్.సోమకుమార్, మరియు బ్యాంకర్లు పాల్గొన్నారు

# బడ్జెట్ సమావేశంలో అసెంబ్లీలో మాట్లాడతా..

## ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 17 పల్లె వెలుగు** అంగన్వాడి టీచర్లు, ఆయాల సమస్యలపై బడ్జెట్ సమావేశంలో అసెంబ్లీలో తప్పకుండా మాట్లాడుతానని ఆళ్లగడ్డ శాసనసభ్యులు భూమా అఖిలప్రియ అన్నారు. సోమవారం శాసన సభ్యుల నివాస గృహంలోని చాంబర్లో అంగన్వాడి నాయకురాలు అంగన్వాడి టీచర్లు వినతి పత్రం సమర్పించారు. ఏఐటీయూసీ అనుబంధ సంస్థ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు వసుంధర దేవి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రకళ వినతి పత్రాన్ని సమర్పిస్తూ తమ తమ సమస్యలను శాసన సభ్యులకు విపులంగా వివరించారు. గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో 2023 డిసెంబర్ నుంచి 2024 జనవరి వరకు అంగన్వాడి టీచర్లు, ఆయాలు పలు డిమాండులు నెరవేర్చాలని నిరగదిక సమ్మె చేయడం జరిగిందన్నారు. రూ 26, వేలు వేతనం మంజూరు చేస్తూ పని భారం తగ్గించాలని , రాజకీయ వేధింపులు ఆపాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పలు సమస్యలు పరిష్కరించాలన్నారు. 42 రోజులు సమ్మె చేస్తున్న అంగన్వాడి కార్యకర్తలు సమ్మెను ఆపాలని అనేక నిర్బంధాలతో పాటు ఎస్మా చట్టాన్ని జగన్ ప్రభుత్వం ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. చివరకు చర్చలు జరిపి ఒక ఒప్పందానికి రావడం జరిగిందని అఖిలప్రియ కు వివరించారు. సమ్మెలో తెలుగుదేశం పార్టీ మద్దతు ఇచ్చి అన్ని విధాల సహకరించడం జరిగిందన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష హెూదాలో ఉన్న చంద్రబాబు లోకేష్ లు పవన్ కళ్యాణ్ తో పాటు అంగన్వాడీ కార్యకర్తలకు సంపూర? మద్దతు ఇవ్వడం జరిగిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే వేతనాలు పెంచి అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. ప్రభుత్వం వచ్చి 8 మాసాలు గడుస్తున్నా సమస్యలపై స్పందన లేదని అంగన్వాడి కార్యకర్తలు శాసనసభ్యులు ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఫిబ్రవరిలో జరిగే బడ్జెట్ సమావేశంలో అసెంబ్లీలో తమ సమస్యలను చర్చించి పరిష్కరించాలని కోరారు. తప్పకుండా అసెంబ్లీలో అంగన్వాడి సమస్యలపై చర్చించడానికి సహకరిస్తామని శాసనసభ్యులు భూమా అఖిలప్రియ హామీ ఇవ్వడం జరిగింది. వినతిపత్రం సమర్పించే కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ కాకి సుజాత, ఇందుమతి రాజేశ్వరి, తిరుపతమ్మ, నాగేంద్రమ్మ, సువర?మ్మ, సుశీల, సుమలత సునీత తదితరులు ఉన్నారు.

# ఆర్ బి ఎస్ కె వాహనాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 17 పల్లె వెలుగు** పిల్లలలో చక్కటి ఆరోగ్యం మంచి విద్యకు బాటలు వేస్తుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. సోమవారం భీమవరం శ్రీ చింతలపాటి బాపిరాజు స్మారకోన్నత పాఠశాల (ఎస్ సి హెచ్ బి ఆర్ ఎం స్కూల్) ప్రాంగణం నందు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన "రాష్ట్రీయ బాలల స్వాస్థ్య కార్యక్రమం (ఆర్ బి ఎస్ కే) వాహనాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జెండా ఊపి లాంచనంగా ప్రారంభిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ రాష్ట్రీయ బాలల స్వాస్థ్య కార్యక్రమం కింద శిక్షణ పొందిన మొబైల్ హెల్త్ టీమ్ ద్వారా పుట్టినప్పటి నుండి 18 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు 4డి గా పిలిచే పుట్టుకతో వచ్చే లోపాలు, వ్యాధులు, ఇతర లోపాలు, ఎదుగుదలలో లోపాలు ఇలా తదితర 32 సాధారణ ఆరోగ్య పరిస్థితులను ముందుగానే గుర్తించడం, ఉచిత చికిత్స, నిర్వహణ, అవసరమైన వారికి శస్త్రచికిత్సలతో సహా స్క్రీనింగ్ చేయడం జరుగుతుందన్నారు. వీరిని కేంద్ర ప్రభుత్వం సమకూర్చిన ప్రత్యేక వాహనం ద్వారా తణుకు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు ఏర్పాటుచేసిన జిల్లా బాలల సత్వర చికిత్స కేంద్రం (డిఇఐసి)కి పంపి వారికి అవసరమైన చికిత్సను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ డిఇఐసి కేంద్రంను ప్రత్యేకంగా పిల్లల వైద్యులు, మెడికల్ అధికారి, డెంటల్ సర్జన్, ఫిజియోథెర్పిస్ట్, సైకాలజిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్, ఆడియోలాజిస్ట్ మరియు స్పిచ్ తెర్పిస్ట్, ఆప్తోమీటరిస్ట్, స్పెషల్ ఎడ్యుకేటర్, స్టాఫ్ నర్సులు, తదితర 14 మంది సిబ్బందితో ఏర్పాటు చేయడం జరిగింది తెలిపారు. జిల్లాలో అందుబాటులో లేని వైద్య సేవలకు రాష్ట్ర స్థాయి హాస్పటల్స్ కు రిఫర్ చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలోని విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిం చేందుకు టైం షెడ్యూల్ ను రూపొందించి అందుకు అనుగు ణంగా పరీక్షలను నిర్వహించడం జరుగుచున్నదని తెలిపారు. పిల్లలలోని అనారోగ్య లోపాలను ముందస్తుగా గుర్తిస్తే తగిన చికిత్స చేయడానికి వీలవుతుందన్నారు. తద్వారా వారు మంచి ఆరోగ్యంతో చదువుపై దృష్టిసారించి మంచి భవిష్యత్ ను పొందగలరన్నారు. కొన్ని అనారోగ్య కారణాలను తొలి దశలో గుర్తించకపోతే జీవితాంతం అనారోగ్యంతో బాధపడే అవకాశం ఉందని స్పష్టం చేశారు. పిల్లల తల్లిదండ్రులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకునేందుకు వారి పిల్లలకు ధైర్యం చెప్పి వైద్య పరీక్షలకు సహకరించాలన్నారు. సొంతంగా వైద్యం చేయించాలంటే ఇటువంటి అనారోగ్య చికిత్సలకు వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి ఉంటుందని, దీనిని ఉచితంగా ప్రభుత్వమే అందించడం ద్వారా పిల్లలకు ఎంతో మేలు చేకూరుస్తుందని ఆమె తెలిపారు. జిల్లాలోనీ అంగన్వాడి, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లోని 1,98,895 పిల్లలకుగాను తొలి దశలో ఏఎన్ఎం, పారామెడికల్ సిబ్బంది ఫిబ్రవరి 12 నాటికి 1,39,811 మంది పిల్లల సర్వేను పూర్తి



చేసి, 5,801 మంది పిల్లలలో అనారోగ్య కారణాలను గుర్తించడం జరిగిందని తెలిపారు. వీరిలో 3,416 మంది పిల్లలను మెడికల్ అధికారి స్క్రీనింగ్ చేసి 4 డిఎస్ పరిదిలో వున్న అనారోగ్య సమస్యలను 1,043 మంది పిల్లల్లో గుర్తించి తణుకులోని జిల్లా బాలల సత్ర చికిత్స కేంద్రం నందు వైద్య సహాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. తొలుత జిల్లా కలెక్టర్ ఎస్ సి హెచ్ బి ఆర్ ఎం స్కూల్ నందు 4 డిఎస్ పరిధిలోకి వచ్చే చికిత్సలకు గుర్తించిన విద్యార్థులతో స్వయంగా మాట్లాడి వారికి ఉన్న అనారోగ్య సమస్యలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. రక్తహీనతతో బాధపడేవారు ఆకుకూరలు తింటే ఆరోగ్యవంతులు అవుతారని తెలిపారు. ప్యాక్డ్ ఫుడ్స్ వంటి కురుకురేలు, ఫాస్ట్ ఫుడ్స్, కూల్ డ్రింక్స్ తీసుకోవడం బాగా తగ్గించాలని, పూర్తిగా మానేస్తే ఇంకా మంచిదని హితవు పలికారు ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భాను నాయక్, ఆర్ బి ఎస్ కే కోఆర్డినేటర్ డాక్టర్ బి.భావన, డీఈవో ఇ.నారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనివాసరావు, కరస్పాం డెంట్ కె.రామకృష?ంరాజు, డిఎన్ఆర్ విద్యాసంస్థల సెక్రటరీ గాదిరాజు సత్యనారాయణ రాజు, ఏఎన్ఎంలు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం ప్రారంభం







**ప్యాపిలి పల్లె వెలుగు** మండల పరిధిలోని పెద్ద పోదిళ్ళ ( పెద్ద పూజర్ల ) గ్రామంలో ఎల్ 3 క్యాడర్ రాశి పోగుల సుధాకర్ " సుధాకర్ పకృతి వ్యవసాయ వనరుల కేంద్రం" అనే పేరు మీద ఎన్ పి ఎం ( ఎన్పీఎం )షాపును ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతానికి ఆర్థిక ఇబ్బందులు ఉండడం వలన మినీ షాపుగా ఏర్పాటు చేయడం జరిగిందని కావున ఆర్ వై ఎస్ ఎస్ సంస్థ తరఫునుంచి ప్రభుత్వం నుండి ఏమైనా సబ్సిడీ ఎళీళీణము మంజూరు చేయించగలిగితే త్వరలోనే ఈ షాపును గ్రామస్థాయి నుండి మండల స్థాయికి తీసుకెళ్లి ప్యాపిలి మండలంలో మెగా ఎన్పీఎం షాపుగా తీర్చిదిద్దుతామని అన్నారు. ప్రస్తుతానికి కేంద్రము నందు ప్రకృతి వ్యవసాయమునకు సంబంధించిన నవధాన్యాలు, ఘనజీవామృతం,కషాయాలు,ద్రావణాలు, బయోకల్చర్స్,లింగాకర్షక బుట్టలు,పసుపు తెలుపు జిగురు అట్టలు, పంచగవ్య,వేప గింజల కషాయం ,దేశీ రకం విత్తనాలు ప్రకృతి వ్యవసాయంలో పండించిన ఆహార ఉత్పత్తులు మరియు రైతులకు కావలసిన అన్ని రకాల ఆకుకూరలు కూరగాయల విత్తనాలు అందుబాటులో ఉంచుతామని అన్నారు. అదేవిధంగా వేప గింజల ప్రాసెసింగ్ కొరకు నీమ్ పల్వరైజర్ మరియు ఘనజీవామృతం తయారీకి మిషనరీని అందించాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైనటువంటి ప్యాపిలి మం డల క్యాడర్ ఎం ఎం టీ ఎల్ భీమేష్ మాట్లాడుతూ షాపు అభివృద్ధికి ఆయన తో పాటు తన మండల టీం అందరూ కూడా సహాయ సహకారాలు అందించగలమని ఈ సందర్భంగా షాపు యజమాని సుధాకర్ కు హామీ ఇచ్చినట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో ప్యాపిలి మండల ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎం ఎం ఎల్ టీ భీమేష్, ఎం టీ రామాంజనేయులు, ఎల్ 1 క్యాడర్స్ చెన్నప్ప, పులికొండ రంగడు, మోడల్ మేకర్ బలరాముడు, డిజిటల్ ఐసీఆర్పీ దయానంద్, యూనిట్ ఇంచార్జిలు బి. హరిబాబు , కె .వెంకటప్ప, వెంకటేష్,చిన్న పుల్లయ్య, రాజేశ్వరి, ఎల్ 3 ఐసీఆర్పీ లు జి . పులికొండ, టి.బాల లింగన్న, చిన్న హనుమేష్, ఎం. ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించండి.





## అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి

**తిరుపతి చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 17 పల్లె వెలుగు**

ప్రజాపిర్యాదుల పరిష్కార వేదికలో ప్రజల నుండి వచ్చే వినతులను వెంటనే పరిష్కరించాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి అన్నారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫోన్ ద్వారా 15 మంది, నేరుగా మరో 27 మంది వచ్చిన వినతులను అందించారు. టౌన్ క్లబ్ కు టి.డి.ఆర్ బాండు ఇప్పించాలని, వార్డుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, సచివాలయ కార్యదర్శుల బదిలీలకు అవకాశం కల్పించాలని డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి. మునికృష?, కార్పొరేటర్లు నరసింహ ఆచారి, నరేంద్ర, అన్నా అనిత, రేవతి, కల్పన, శైలజలు వినతి పత్రం అందించారు. నగరపాలక సంస్థ ఉద్యోగులకు తోకివాకం వద్ద ఇంటిస్థలాలు ఇవ్వాలని యూనియన్ నాయకులు కోరారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ గృహాల కోసం డబ్బులు కట్టామని, ఇవ్వలేదు ఇప్పించాలని, టి.డి.ఆర్. బాండ్లు ఇప్పించాలని, గోవింద నగర్ లో అక్రమంగా బోర్ వేసి వినియోగిస్తున్నారు చర్యలు తీసుకోవాలని, కొర్లగుంట మారుతీనగర్ నందు మురుగునీటి కాలువలు పునర్నిమించాలని, బి.పి.ఎస్. చేసుకున్న నీటి పన్ను ఎక్కువ వస్తోందని, రవీంద్ర నగర్ నందు వాటర్ లైన్ ఏర్పాటు చేయాలని, ఫుట్ పాత్ ఆక్రమణలు తొలగించాలని, వినాయక సాగర్ నందు త్రాగునీటి వసతి కల్పించాలని ప్రజలు కోరారని తెలిపారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.సి. పి. మహాపాత్ర, రెవెన్యూ ఆఫీసర్స్ సేతుమాధవ్, రవి, వెటర్నరీ ఆఫీసర్ నాగేంద్ర, ఉద్యానవన శాఖ అధికారి హరికృష?, డి.ఈ.లు, ఏ.సి.పి.లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

# సిఎస్ఆర్ నిధులతో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్నాం

## రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి వర్యులు టి.జి. భరత్



**కర్నూలు, పల్లె వెలుగు** ...సిఎస్ఆర్ నిధులతో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్నాం అని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి వర్యులు టి.జి. భరత్ తెలిపారు.. సోమవారం స్థానిక బుధవారపేట, ఇందిరాగాంధీ నగర్ లో కోకో కోలా బెవరేజెస్ కంపెనీ ద్వారా సిఎస్ఆర్ నిధులతో పునరుద్ధరించిన అంగన్వాడి కేంద్రాలను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి వర్యులు టి.జి. భరత్, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ప్రారంభించారు.. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కో కో కోలా బెవరేజెస్ కంపెనీ ద్వారా సిఎస్ఆర్ నిధులతో జిల్లలోపలు రకాల అభివృద్ధి పనులు చేయించడం జరిగిందని తెలిపారు ..పలు మల్టీ నేషనల్ కంపెనీలతో సమావేశమై సందరాలేలో కర్నూలు జిల్లాలో కూడా సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనులను చేపట్టాలని కోరామన్నారు..అందులో భాగంగానే కో కో కోలా బెవరేజెస్ కంపెనీ ఆధ్వర్యంలో సిఎస్ఆర్ నిధుల కింద 50 లక్షల రూపాయలతో పలు రకాల అభివృద్ధి పనులు చేశారన్నారు.. ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో అదనంగా 2 మినరల్ వాటర్ ప్లాంట్ల ఏర్పాటుతో పాటు, అంగన్వాడి కేంద్రాల అప్గ్రేడేషన్ పనులు చేయడం జరిగిందని మంత్రి కోకో కోలా కంపెనీ వారికి ధన్యవాదాలు తెలియజేశారు... రాయలసీమ ప్రాంతం చాలా వెనుకబడిన ప్రాంతమని, ఇక్కడ ఎక్కువ శాతం పరిశ్రమలు వచ్చేందుకు ప్రమోట్ చేయాల్సిన అవసరం ఉందన్నారు.. ఇప్పటికే 8 నెలల్లో దాదాపు 6 లక్షల కోట్ల పైన పెట్టుబడులకు కమిట్మెంట్ అవ్వడం జరిగిందన్నారు.. దాదాపు 5 సంవత్సరాల్లో చేయాల్సిన పనులు కేవలం 8 నెలల్లోనే చేశామని, దీనికి ముఖ్య కారణం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబునాయుడు గారు అన్నారు...సూపర్ 6 లో ఇచ్చిన హామీలన్నటిని అమలు చేసే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గారు చర్యలు తీసుకుంటున్నారన్నారు.. రానున్న రోజుల్లో మరిన్ని పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు, అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి పేర్కొన్నారు.. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ కో కో కోలా బెవరేజెస్ కంపెనీ ద్వారా సిఎస్ఆర్ నిధుల కింద 50 లక్షల రూపాయలతో ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని సదరం క్యాంప్, ఓపి విభాగం వద్ద 2 మినరల్ వాటర్ ప్లాంట్లు, 2 చెత్త సేకరణ ఎలెక్ట్రిక్ వాహనాలను, అంగన్వాడి భవనాల పునరుద్ధరణ వంటి పలు రకాల అభివృద్ధి పనులను ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు... జిల్లా అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి మంత్రి కృషి చేస్తున్నారని, రానున్న రోజుల్లో జిల్లాలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని కలెక్టర్ తెలిపారు.. తొలుత మంత్రి, కలెక్టర్ బుధవారపేట లోని పునరుద్ధరించిన అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభించి కాసేపు చిన్నారులతో ముచ్చటించారు.. అనంతరం కో కో కోలా కంపెనీ ఆధ్వర్యంలో సేల్స్ అండ్ మార్కెటింగ్, డిజిటల్ లిటరసీ అంశాల్లో శిక్షణ ఇచ్చినవిద్యార్థులకు, మహిళలకు సర్టిఫికెట్లను అందజేశారు.. కార్యక్రమంలో కర్నూల్ ఆర్డీవో సందీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, కోకో కోలా కంపెనీ మేనేజర్ ముకుంద్ త్రివేది, కర్నూలు వైద్య కళాశాల ప్రిన్సిపాల్, డా.చిట్టి నరసమ్మ, ఆసుపత్రి సూపరింటెండెంట్, డాక్టర్. కె.వెంకటేశ్వర్లు, సిఎస్ ఆర్ ఎం ఓ, డాక్టర్. వెంకటేశ్వరరావు, ఎమ్ ఓ, ఆర్ ఇ హెచ్ సూపరింటెండెంట్, డాక్టర్ పృథ్వి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు..

# రైతుల సమక్షంలోనే రీ సర్వే పనులు నిర్వహించాలి: జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి



**తాడేపల్లిగూడెం: ఫిబ్రవరి 17 పల్లె వెలుగు** రీ సర్వే పనులు వేగవంతం చేసి, రైతులు సమక్షంలోనే రీ సర్వే పనులను నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు సోమవారం తాడేపల్లిగూడెం మండలం నవాబుపాలెం గ్రామంలో రికార్డుల ప్రకారం జరుగుచున్న రీ సర్వే గ్రౌండ్ ట్రూతినింగ్ పనులను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రీ సర్వే పనులు వేగవంతం చేయాలన్నారు. రైతులు సమక్షంలో పనులు జరగాలని సంబంధిత శాఖల అధికారులు ఆదేశించారు. ఈ సందర్భంలో ఆయన రైతులతో మాట్లాడి రీ సర్వే పై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు అనుమానాలను ఆయన నివృత్తి చేశారు. అధికారులు ముందుగా మీకు నోటీసులు అందజేస్తున్నారా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. రీ సర్వే పనులు ఎలా జరుగుతున్నాయి అని అడిగి తెలుసుకుని అధికారులకు పలు సూచనలు చేశారు. రీ సర్వే కు సంబంధించి ఇప్పటివరకు రైతులకు స్వయంగా ఎన్ని నోటీసులు ఇచ్చారు, పోస్ట్ ద్వారా ఎన్ని పంపించారు అని విచారించి, పంపిన నోటీసుల వివరాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. నోటీసులు అందజేసి నప్పటికీ గ్రామంలో ఆరుగురు రైతులు రావడంలేదని గ్రామ సర్వేయర్ జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వెంటనే జేసి స్పందిస్తూ రీ సర్వేకు హాజరు కానీ ఆరుగురు రైతులను పిలిచి మాట్లాడి, సర్వే పనులు పూర్తయ్యేలా చూడాలని ఆర్డిఓ, తాహసిల్దాను జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు.

అధికారులు ముందుగా రైతులకు నోటీసులు అందజేసి వారి సమక్షంలో రీసర్వే పనులను చేయాలని, భూ యజమానులకు తెలియకుండా ఎట్టి పరిస్థితుల్లోనూ సర్వే పనులు చేయరాదని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. భూమి విషయంలో దీరకాలికంగా ఉన్న సమస్యలను ముందుగా అధికారులకు తెలియజేసి పరిష్కరించుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఖతీబ్ కౌసర్ భానో, జిల్లా సర్వే అధికారి కె.జాషువా తహసిల్దార్ ఎం.సునీల్ కుమార్, మండల సర్వే అధికారి, సర్వే డిటి, వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్ లు, రైతులు, తదితరులు ఉన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జలజీవని మిషన్ పథకాన్ని అమలు చేయాలి,,,

## సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న,,,





**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 17** గ్రామాలలో ప్రతి ఒక్క ఇంటికి త్రాగునీటి కుళాయి ఇవ్వాలని ,కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జలజీవన మిషన్ పథకాన్ని తక్షణమే ఎమ్మిగనూరు మండలంలో అమలు చేయాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఏం.సత్యన్న డిమాండ్ చేశారు. సోమవారం నాడు స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలో రురల్ వాటర్ సెక్షన్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం అసిస్టెంట్ ఇంజినీర్ గారికి వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జల జీవన మిషన్ పథకం ద్వారా గ్రామాలలో మంచినీటి కొరకు ప్రతి ఇంటికి తాగునీటి కుళాయిలు ఇవ్వాలని పథకాన్ని ప్రారంభించారని తెలిపారు. కానీ ఇంతవరకు ఎమ్మిగనూరు మండలంలో ఏ గ్రామంలో కూడా అమలు చేయడంలో పూర్తిగా పంచాయతీరాజ్ అధికారులు విఫలమయ్యారని తెలిపారు. వేసవికాలం సమీపిస్తుందని తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉంటుంది కాబట్టి, ప్రజల దాహార్తిని దృష్టిలో ఉంచుకొని తక్షణమే అధికారులు జలజీవన మిషన్ పథకాన్ని ఎమ్మిగనూరు మండలంలో అమలు చేయాలని కోరారు. పంచాయతీరాజ్ అధికారులు గ్రామాల్లోకి వెళ్లి, పరిశీలన చేసి తాగునీటి సమస్య లేకుండా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎమ్మిగనూరు పరిసర ప్రాంతాల్లో ప్రజలు తాగునీటి సమస్యకి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అనేకసార్లు విన్నవించిన నిమ్మకు నీరెత్తినట్లు అధికారులు వ్యవహరించడం సరికాదని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జల జీవన మిషన్ పథకంలో అమలు చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఐ. ఎఫ్.టి.యు జిల్లా నాయకులు ఎస్.బాలరాజు,బాబు,ఏఐకెఎంఎస్ జిల్లా నాయకులు పెద్దారెడ్డి,సురేష్, నాగరాజు, మునెప్ప తదితరులు పాల్గొన్నారు.

# మకరతోరణం మరియు అఖండదీపం సమర్పణ





**17 పల్లె వెలుగు** యం రామచంద్రరావు మరియు కుటుంబసభ్యులు, కృషా? జిల్లా వారు బంగారుపూత కలిగిన మకరతోరణాన్ని దేవస్థానమునకు సమర్పించారు. 250గ్రాముల బరువుగల ఈ మకరతోరణం విలువ సుమారు రూ. 24,45,000/- లని దాతలు పేర్కొన్నారు. అదేవిధంగా శ్రీ కొడాలి కృష? చైతన్య తెనాలి వారు వెండితో తయారు చేసిన శాఖండ దీపపు సమ్మును సమర్పించారు. 8 కేజీల వెండితో తయారు చేయించిన ఈ అఖండ దీపపు సెమ్మె విలువ సుమారు 8.48,000/-5ని దాతలు పేర్కొన్నారు. అమ్మవారి





ఆలయప్రాంగణంలోని ఆశీర్వచనమండపంలో దాతలు మకరతోరణం మరియు అఖండదీపాన్ని ప్రధానారకులు శివప్రసాద్వమి. యం.ఉమానాగేశ్వరశాస్త్రి పర్యవేక్షకులు సి. మధుసూదన్ రెడ్డి, ఆయ్యన్ని ఆరియ ఆనె స్పెక్టర్ మల్లికార్జునరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా సమర్పకులకు శ్రీస్వామివార్ల శేషవస్త్రం, ప్రసాదాలు అందజేయబడ్డాయి.

# ఏబీఎన్ కెమెరామెన్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### - మంత్రి టీజీ భరత్ ను కోరిన ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధులు

**కర్నూలు, పల్లె వెలుగు ...** ఏబీఎన్ - ఆంధ్ర జ్యోతి స్టాఫ్ కెమెరామెన్ సురేంద్ర ఏ చిన్నా కుటుంబాన్ని ప్రభుత్వం తరుపున ఆదుకోవాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఏపీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ ను తన కార్యాలయంలో కలసి వినతి పత్రం అందజేయడం జరిగింది. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న చిన్నా ఆకస్మిక మరణంతో ఆ కుటుంబం దిక్కులేని కుటుంబంగా మారిందని ఐజేయూ జాతీయ సమితి సభ్యులు కొండప్ప, కే నాగరాజు, జిల్లా గౌరవ సలహాదారులు వైవీ కృషా? రెడ్డి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఈ.ఎన్.రాజు, శ్రీనివాస్ గౌడ్, ఏబీఎన్ స్టాఫ్ రిపోర్టర్ సుంకన్న, జిల్లా సహాయ కార్యదర్శి శివ రాజ్ కుమార్, వీడియో జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు స్నేహాల్ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన మంత్రి గతంలో ఆకస్మికంగా మృతి చెందిన జర్నలిస్టుల కు ప్రభుత్వం తరుపున ఏ విధంగా సాయం చేశారో..? ఆ వివరాలు ఇవ్వాలని కోరారు. అలాగే చిన్న భార్య కు ప్రభుత్వాసుపత్రిలో ఖాళీలు ఉంటే నర్సుగా చేర్పించడానికి సిఫార్సు చేస్తానని చెప్పారు. పూర్తి వివరాలతో మళ్ళీ కలవాలని, తప్పకుండా న్యాయం చేస్తానని చెప్పారు. మంత్రిని కలసిన వారిలో యూనియన్ నాయకులు సూర్యబాబు, ఇంతియాజ్, ప్రదీప్ తదితరులు ఉన్నారు.

# జిల్లాలో మొత్తం 99 ఆధార్ కేంద్రాలలో ప్రత్యేక ఆధార్ క్యాంపులు ఏర్పాటు: జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం: చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 17, పల్లె వెలుగు** జిల్లాలోని అంగన్వాడి పిల్లల నమోదుకు ఏర్పాటుచేసిన ప్రత్యేక మొబైల్ ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. జిల్లాలోని అన్ని అంగన్వాడి కేంద్రములలో నమోదు కాబడిన 0 - 6 సంవత్సరముల పిల్లలకు కొత్త ఆధార్ కార్డు నమోదు చేయుటకు ప్రత్యేక మొబైల్ ఆధార్ క్యాంపులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఫిబ్రవరి 18 నుండి ఫిబ్రవరి 21 వరకు మరియు ఫిబ్రవరి 24 నుండి ఫిబ్రవరి 28 వరకు అంగన్వాడి కేంద్రములలో 0- 6 సంవత్స రముల పిల్లల కొరకు క్యాంపులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా జిల్లాలోని మొత్తం 99 ఆధార్ కేంద్రాలలో ప్రత్యేక ఆధార్ క్యాంపులు ఏర్పాటు చేసి జిల్లాలోని ఆధార్ కార్డు లేని పిల్లలు ఉన్న అన్ని అంగన్వాడి కేంద్రములలో షెడ్యూల్ ప్రకారం ఆధార్ క్యాంపులు నిర్వహించాలన్నారు. అంగన్వాడి వర్కర్లు ఐసిడిఎస్ సూపర్వైజర్లు, సిడిపిఓలు అంగన్వాడి కేంద్రములోని పిల్లల తల్లితండ్రులకు తెలియజేసి అవసరమైన ధృవ పత్రాలతో ప్రత్యేక ఆధార్ క్యాంపులో కొత్త ఆధార్ కార్డులకు నమోదు చేసుకోనేలా ప్రోత్సహించాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు ఆధార్ కార్డులు లేని పిల్లలందరికీ నూరు శాతం కొత్త ఆధార్ కార్డుల నమోదుకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ మండలాల్లో ఆచంట -2, ఆకివీడు- 4, అత్తిలి-3, భీమవరం-6, యలమంచిలి-5, గణపవరం-5, పెంటపాడు-3, ఇరగవరం-2, కాళ్ళ-4, మొగల్తూరు-4, నరసాపురం-4, పాలకొల్లు-4, పాలకోడేరు-3, పెనుగొండ-3, పెనుమంట్ర-3 పోడూరు-4, తాడేపల్లిగూడెం-6, తణుకు-2, ఉండి-4, వీరవాసరం-4 ఆధార్ కేంద్రాలను, అర్బన్ మండలాల్లో భీమవరం-5, నరసాపురం-4, పాలకొల్లు-4, తాడేపల్లిగూడెం-5, తణుకు-6 ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రివర్యులకు ఆహ్వానం



**శ్రీశైల మహాక్షేత్రంలో ఫిబ్రవరి 10 పల్లె వెలుగు** నుండి మార్చి 1 వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా ఈ రోజు 17.02.2025) ముఖ్యమంత్రివారి నివాసంలో గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారాచంద్రబాబునాయుడు గారిని కలిపి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం జరిగింది. శ్రీశైలం నియోజకవర్గం గౌరవ శాసనసభ్యులు శ్రీ బుడ్డారాజశేఖరరెడ్డి, దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, అర్చకులు, వేదపండితులు గౌరవ ముఖ్యమంత్రి వారిని కలిసి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు దేవస్థానం తరుపున ఆహ్వానించారు. ఈ కార్యక్రమములో ముఖ్యమంత్రివర్యులకు వేద ఆశీర్వచనంతో శేషవస్త్రాలు, ప్రసాదాలు, శ్రీస్వామిఅమ్మవార్ల జ్ఞాపిక అందజేయడం జరిగింది.



# రిసెప్షన్ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వై, ప్రదీప్ రెడ్డి ,,,,,

**కౌతాళం పల్లె వెలుగు ఫిబ్రవరి 17** కౌతాళం మండలంలో రొడురు గ్రామంలో వైఎస్సార్సీపీ నాయకులు ఆర్ యం సత్యనారాయణ రెడ్డి కూతురు సుష్మ,రాంకిషోర్ రెడ్డి రిసెప్షన్ కార్యక్రమంలో వైయస్సార్ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు వై ,ప్రదీప్ రెడ్డి పాల్గొన్నారు



# తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజవర్గం ఏలూరు జిల్లాలో 66 పోలింగ్ కేంద్రాలు..

ఏలూరు చీఫ్ బ్యూరో,ఫిబ్రవరి,17: పల్లె వెలుగు తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజవర్గం ఏలూరు జిల్లాలో 66 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. ఏలూరు జిల్లా పరిధిలో 42,282 మంది ఓటర్లు ఉండగా వారిలో పురుషులు 24,704 మంది, మహిళలు 17,571 మంది, ట్రాన్స్ జెండర్లు 7గురు ఉన్నారు. వీరు ఓటుహక్కు వినియోగించుకునేందుకు 66 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. కుకునూరు జిల్లా పరిషత్ పాఠశాల(పోలింగ్ కేంద్రం నెం.249), వేలేరుపాడు జిల్లా పరిషత్ పాఠశాల(250), జీలుగుమిల్లి జెడ్పి హైస్కూల్(251), బుట్టాయిగూడెం లోజెడ్పి హైస్కూల్లో రెండు పోలింగ్ కేంద్రాలు(252,253), పోలవరంలో గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో రెండు పోలింగ్ కేంద్రాలు(254, 255), కొయ్యలగూడెంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలోరెండు పోలింగ్ కేంద్రాలు(262, 263), జంగారెడ్డిగూడెంలో జెడ్పిబాలుర హైస్కూల్లోనాలుగు పోలింగ్ కేంద్రాలు(264,265, 266,267), జంగారెడ్డిగూడెం శ్రీమతి గద్దే లక్ష్మీనరసమ్మ జెడ్పి బాలికల పాఠశాలలో మూడు పోలింగ్ కేంద్రాలు(268,269,270), టి. నర్సాపురంలో జెడ్పి హైస్కూల్లో రెండు పోలింగ్ కేంద్రాలు(271,272), చింతలపూడి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మూడు పోలింగ్ కేంద్రాలు(273,274,276), చింతలపూడి ప్రభుత్వ హైస్కూల్లో ఒక పోలింగ్ కేంద్రం(275), లింగపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్లో రెండు పోలింగ్ కేంద్రాలు(277, 278), కామవరపుకోట జెడ్పి హైస్కూల్లో రెండు పోలింగ్ కేంద్రాలు(279,280), ద్వారకాతిరుమలలో మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్లో రెండు పోలింగ్ కేంద్రాలు(281,282), ద్వారకాతిరుమల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఒక పోలింగ్ కేంద్రం(283), ఉంగుటూరు జెడ్పి హైస్కూల్లో రెండు పోలింగ్ కేంద్రాలు(318,319), ఉంగుటూరు కమ్యూనిటీ హాలులో ఒక పోలింగ్ కేంద్రం(320), భీమడోలు యంపిపి పాఠశాలలో రెండు పోలింగ్ కేంద్రాలు(321,323), భీమడోలు గ్రామ పంచాయితీ ఆఫీసులు ఒక పోలింగ్ కేంద్రం(322), పెదవేగి జెడ్పి హైస్కూల్లో రెండు పోలింగ్ కేంద్రాలు(324,325), పెదవేగి యంపిపి స్కూల్లో రెండు పోలింగ్ కేంద్రం(326,327), పెదపాడు ప్రభుత్వ జూనియర్ కాలేజిలో రెండు పోలింగ్ కేంద్రాలు(328,329), పెదపాడు యంపిపి ఎలిమెంటరీ పాఠశాలలో ఒక పోలింగ్ కేంద్రం(330), ఏలూరు గాంధీనగర్ మున్సిపల్ హైస్కూల్లో నాలుగు పోలింగ్ కేంద్రాలు(331,332,333,334), ఏలూరు కోటదిబ్బలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నాలుగు పోలింగ్ కేంద్రాలు(335,335ఎ,336,336ఎ,) ఏలూరు రూరల్ గుడివాకలంకలో యంపిపి ఎలిమెంటరీ పాఠశాల ఒక పోలింగ్ కేంద్రం(337), ఏలూరు అశోక్ నగర్ లో ఎస్ పి డిబిటి జూనియర్ కళాశాలలో రెండు పోలింగ్ కేంద్రాలు(338,339), ఏలూరు సెయింట్ జేవిఆర్ ఇంగ్లీషుమీడియం హైస్కూల్లో



రెండు పోలింగ్ కేంద్రాలు(340,340ఎ), ఏలూరు సెయింట్ జేవిఆర్ ప్రైమరీ స్కూల్ లో మూడు పోలింగ్ కేంద్రాలు(341,341ఎ, 342), ఏలూరు లక్ష్మీవారపుపేట ఎఆర్ డిజికె మున్సిపల్ హైస్కూల్లో నాలుగు పోలింగ్ కేంద్రాలు(343,344,345,346), దెందులూరు శ్రీమతి గారపాటి హైమావతి దేవి జెడ్పి హైస్కూల్ లో రెండు పోలింగ్ కేంద్రాలు(347,348), దెందులూరు యంపిపి ఎలిమెంటరీ పాఠశాలలో ఒక పోలింగ్ కేంద్రం(349), నిడమర్రు ఎస్ జిజి కెఆర్ జెడ్పిహెచ్ స్కూల్లో ఒక పోలింగ్ కేంద్రం(పోలింగ్ స్టేషన్ నెం.350) ఏర్పాటు చేశారు.

# గ్రామ పరిశుభ్రతే గ్రామ ప్రజారోగ్యం



బేతంచెర్ల ఫిబ్రవరి 17 పల్లె వెలుగు . గ్రామ పరిశుభ్రతే గ్రామ ప్రజా రోగ్యం అని బేతంచెర్ల మండలం గొర్మానుకొండ గ్రామ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు అన్నారు. గొర్మానుకొండ గ్రామ వీదులను,గ్రామ పరిసర ప్రాంతాలను స్థానిక పారిశుధ్య కార్మికులతో కలిసి సోమవారం గ్రామ పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. కాలువలను శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్ ను చల్లించారు. ఆరోగ్యమే మహాభాగ్యం అను సూక్తితో మన గ్రామాన్ని ఎంత శుభ్రంగా చేసుకుంటే,మన గ్రామ ప్రజల ఆరోగ్యం అంత బాగుగా ఉంటుందని,గ్రామ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు అన్నారు.

# సమస్యల పరిస్కారమే లక్ష్యం

## -తహసిల్దారు ఉమారాణి

కొత్తపల్లి: పల్లె వెలుగు ప్రజా సమస్యలను పరిస్కరించడమే అధికారుల లక్ష్యమని తహసీల్దార్ ఉమారాణి అన్నారు. సోమవారం స్థానిక కార్యాలయంలో ఆయా శాఖల మండల అధికారులతో కలసి ప్రజా సమస్యల పరిస్కారవేధిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలు, రైతుల సమస్యల పరిస్కరించేందుకు ప్రతి అధికారి కృషి చేయాలన్నారు. పీజేఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా నలుగురు రైతుల నుంచి భూముల ఆన్లైన్ విషయమై, ఇద్దరు రైతుల నుంచి భూముల కొలతల కొరకు వినతులు వచ్చాయని చెప్పారు. ఈ సమస్యలను వెంటనే పరిస్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

# సామాన్య భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చక్కని దర్శనం కలిగేలా ఏర్పాట్లు చేయాలి







**తొక్కిసలాట జరగకుండా క్యూ లైన్ల నిర్వహణ జరగాలి**


**ఫెర్రీ వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటలు జరగకుండా ఏర్పాట్లు చేయాలి**

**త్రాగునీరు, పారిశుధ్యంనకు ప్రాధాన్యత ఇవ్వాలి**

**పట్టిసీమ మహాశివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లపై అధికారులతో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సమీక్ష**

పోలవరం/ఏలూరు చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 17: పల్లె వెలుగు పట్టిసీమ మహాశివరాత్రి ఉత్సవాలలో సామాన్య భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చక్కని దర్శనం కలిగేలా ఏర్పాట్లు చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఈనెల 26న పట్టిసీమలో జరుగు శ్రీ భద్రకాళి సమేత వీరేశ్వర స్వామి వారి మహాశివరాత్రి ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి , జిల్లా జాయింట్ కలెక్టర్ పి. దాత్రి రెడ్డి తో కలిసి సోమవారం పట్టిసం రివర్ ఇన్ లో సమీక్షించారు. ఈ సందరరేగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ పట్టిసీమలో ఈనెల 25 నుండి 27వ తేదీ వరకు మహాశివరాత్రి ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. సామాన్య భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా నిర్వహించేందుకు శాఖల సమన్వయంతో పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని, క్యూ లైన్లలో భక్తులు ఎక్కువసేపు వేచి ఉండకుండా త్వరితగతిన దర్శనం కలిగేలా క్యూ లైన్లు నిర్వహించాలన్నారు. భక్తుల మనోభావాలకు తగిన రీతిలో ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ముఖ్యంగా క్యూ లైన్లలో తొక్కిసలాట జరగకుండా క్యూ లైన్ల నిర్వహణకు ప్రత్యేకంగా సిబ్బందిని నియమించి పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఆలయం వద్ద, ప్రధాన రహదారుల్లో రాకపోకలకు అంతరాయం కలుగకుండా, తొక్కిసలాట జరుగకుండా ట్రాఫిక్ నియంత్రణ, బారికేడ్ల ఏర్పాటు చేపట్టాలన్నారు. ఉత్సవాల సందరరేగా ఆలయ పరిసరాల్లో పారిశుధ్య పనులను ప్రాధాన్యతతో నిర్వహించాలని, భక్తుల రద్దీకి తగ్గట్టుగా భద్రతా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. అలాగే త్రాగునీరు, ప్రథమ చికిత్స శిబిరాలు, ముఖ్యంగా గోదావరి వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన రక్షణ ఏర్పాట్లు చేపట్టాలన్నారు. భక్తులు స్నానం ఆచరించే , గోదావరి వద్ద గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలన్నారు. భక్తుల కొరకు తాత్కాలిక మరుగుదొడ్లు, స్త్రీలు బట్టలు మార్చుకునే గదులు, చలవ పందిళ్లు, రాత్రి పూట ఆలయ ప్రాంగణాల్లో విద్యుత్ దీపాలు, భక్తులకు వివిధ సమాచారం అందించేందుకు సమాచార కేంద్రాలు, సిసి కెమెరాలతో పర్యవేక్షణ ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ఈ ఉత్సవాలకు వివిధ జిల్లాల నుండి పెద్దఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉన్న దృష్ట్యా, భక్తుల సంఖ్యకు అనుగుణంగా వివిధ డిపోల ద్వారా ఆర్టీసీబస్సులు నడపాలన్నారు. , త్రాగునీరుకు హ్యాండ్ పంపులు, విద్యుత్తుకు ఎటువంటి అంతరాయం కలగకుండా జనరేటర్లు ఏర్పాటు చేయాలనీ, , ఈ ఉత్సవాల సమయంలో మద్యం అమ్మకాలు జరగకుండా షాపులు తప్పనిసరిగా మూసివేయాలన్నారు. వాహనాల పార్కింగ్ కు ప్రత్యేక ప్రదేశాలు ఏర్పాటు చేయాలన్నారు. నదీ స్నానం ఘాట్లు, పిండ ప్రధానం ఘాట్లు, మహిళల స్నానాల ఘాట్లకు మార్గాలు తెలియజేసే బోర్డులు ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తులను నదిని దాటించే సమయంలో ఫెర్రీ వద్ద ఎటువంటి ప్రమాదాలు జరగకుండా సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అత్యవసర సమయంలో సహాయం అందించేందుకుగాను గోదావరి నది వెంబడి 108 వాహనాలు, వైద్య కేంద్రాలు, మోటారు బోట్లు, గత ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలన్నారు. మూడు రోజులలో గోదావరి నదిలో భక్తులను తరలించేందుకు భక్తుల సంఖ్య ను దృష్టిలో ఉంచుకుని పంట్లు, లాంచీలను ఏర్పాటు చేయాలనీ, వాటి సామర్థ్యానికి మించి ప్రజలను ఎక్కించకుండా అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న దృష్ట్యా త్రాగునీటి ఎక్కడా కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అంతకుముందు పట్టిసీమ ఆలయంలో క్యూ లైన్లు, తదితర ఏర్పాట్లను కలెక్టర్, జేసీ పరిశీలించారు. జంగారెడ్డిగూడెం ఆర్డీఓ వెంకటరమణ, డిపిఓ అనురాధ, డీ ఎస్పీ వెంకటేశ్వరరావు, ఆలయధర్మకర్త మండలి చైర్మన్ కుంచనచర్ల జగన్నాధరావు, ఆలయ కమిటీ సభ్యులు వీరభద్రరావు, దేవాదాయశాఖ అసిస్టెంట్ కమీషనర్ రంగారావు, ఆలయ ఈఓ చాగంటి సురేష్, సర్పంచ్ శ్రీరామమూర్తి, తహసీల్దార్ , ఎంపిడిఓ, వివిధ శాఖల అధికారులు, ప్రభృతులు పాల్గొన్నారు.-

# ఆర్డీవో ఛాంబర్ లో దరఖాస్తు లను పరిశీలించిన :జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి



తాడేపల్లిగూడెం: చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 17 పల్లె వెలుగు ఆర్డీవో కార్యాలయం సందర్శించిన జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తాడేపల్లిగూడెం మండలం నవాబుపాలెంగ్రామంలో జరుగుచున్న రీ సర్వే పనులు క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం తాడేపల్లిగూడెం ఆర్డిఓ కార్యాలయం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందరరేగా ఆర్డీవో చాంబర్లో ఆర్డిఓ, జిల్లా సర్వే అధికారి, తహసిల్దార్ సమక్షంలో గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి పరిశీలించవలసిన కో రిలేషన్ రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ రెవిన్యూ సదస్సులు, రీ సర్వే గ్రామ సభల్లో స్వీకరించిన అర్జీలను త్వరిత గతిన పరిష్కరించాలన్నారు. వివిధ రెవెన్యూ అంశాలకు సంబంధించిన పనులను పెండింగ్ లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను సిబ్బందిని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డిఓ ఖతీబ్ కౌసర్ భానో, జిల్లా సర్వే అధికారి కె .జాషువా, తహసిల్దార్ ఎం.సునీల్ కుమార్, సిబ్బంది, ఉన్నారు.

# పట్టిసీమ భద్రకాళి సమేత శ్రీ వీరేశ్వర స్వామి మహాశివరాత్రి ఉత్సవ ఏర్పాట్లపై సమీక్ష :జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి



పోలవరం/ఏలూరు, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి, 17 :పల్లె వెలుగు పట్టిసీమలోని భద్రకాళి సమేత శ్రీ వీరేశ్వరస్వామి వారి మహాశివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించేందుకు పట్టిసీమ ఆలయానికి చేరుకున్న జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి లకు ఆలయ ఈ ఓ, ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలు, మంగళవాయిద్యాలతో పూర?కుంభంతో స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ లకు అంతరాలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం చేసి, కలెక్టర్, జేసీ లకు దుశ్శాలువాతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని,. తీర్థ, ప్రసాదాలను అర్చకులు అందించారు. జంగారెడ్డిగూడెం ఆర్డీఓ వెంకటరమణ, డిపిఓ అనురాధ, ఆలయధర్మకర్త మండలి చైర్మన్ వీరభద్రరావు, దేవాదాయశాఖ డిప్యూటీ కమీషనర్ ఆర్. విజయరాజు, ఆలయ ఈఓ ఎం.ఎస్. శర్మ, సర్పంచ్ శ్రీరామమూర్తి, తహసీల్దార్ , ఎంపిడిఓ, ప్రభృతులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదాలను అరికట్టుటకు సూచనలపై వీడియో, ఆడియో, గోడపత్రాలు మరియు కరపత్రాలు ఆవిష్కరణ

## జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి


కడప చీఫ్ బ్యూరో- ఫిబ్రవరి 17పల్లె వెలుగు విద్యుత్ ప్రమాదాలను అరికట్టుటకు సూచనలపై వీడియో, ఆడియో, గోడపత్రాలు మరియు కరపత్రాలను సోమవారం కడప, కలెక్టరేట్ సభా భవన్ లో జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ డా.శ్రీధర్ చెరుకూరి ప్రారంభించారు. విద్యుత్ ప్రమాదాలను అరికట్టుటకు ప్రజలలో అవగాహన కల్పించేందుకు వీడియో, ఆడియో, గోడ పత్రాలు మరియు కరపత్రాలు దోహదపడతాయని తెలియజేశారు. కేబుల్ నెట్వర్క్ టీవీల ద్వారా ప్రొజెక్టర్ల ద్వారా విద్యుత్ భద్రత నియమాల వీడియో ప్రదర్శించడం వలన ఆకర్షణీయంగా మరియు అర్థం చేసుకోవడానికి సులభంగా ఉంటుంది కాబట్టి విద్యుత్ ప్రమాదాల పై ప్రజలలో అవగాహన మరింత పెంచగలిగి విద్యుత్ ప్రమాదాలను నివారించవచ్చని తెలియజేశారు. ప్రతి ఇంటికి విధిగా ఎర్తింగ్, ప్రమాణాలు కలిగిన విద్యుత్ పరికరాలను ముఖ్యంగా వ్యవసాయ బోర్ల వద్ద భద్రత నియమాలు మరింత విధిగా పాటించాలని అతుకులు లేని వైర్లను ఉపయోగించాలని తెలియజేశారు. అధిక శాతం విద్యుత్ ప్రమాదాలు నిర్లక్ష్యంతోనే సంభవిస్తున్నాయి, కావున ఒక్క క్షణం ఆలోచించి విద్యుత్ భద్రతా నియమాలు విధిగా పాటించి విలువైన ప్రాణాన్ని కాపాడుకోవాలని తెలియజేశారు. ఇటీవల కాలంలో జిల్లాలో జరిగిన విద్యుత్ ప్రమాదాలు తీవ్ర దుఃఖాన్ని కలిగించిందని మరియు బాధిత కుటుంబాలను శోకసంద్రంలో ముంచెత్తిందని తెలియజేస్తూ మన సమాజ భద్రత మరియు శ్రేయస్సు అత్యంత ముఖ్యమైనవని మరియు మన ఇల్లు మన పరిసరాలు విద్యుత్ ప్రమాదాల నుండి సురక్షితంగా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ప్రాణం చాలా విలువైనదని ఒక ఇంటి పెద్దని కోల్పోతే ఆ కుటుంబ సభ్యులు పడే వేదన ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితి ఇలా ప్రతిదానిపై ప్రభావం చూపుతుందని గుర్తించి ప్రమాదాల నివారణ లక్ష్యంగా విద్యుత్ భద్రత నియమాలు పాటించి విద్యుత్ ప్రమాదాలను అరికట్టాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. విద్యుత్ భద్రతా నియమాలపై విస్తృతంగా ప్రచారం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమము లో



జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, జడ్పి సీఈవో ఓబులమ్మ, విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎస్ రమణ మరియు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుసూదన్, ఎపిటీఎస్ ఎస్ ఐ ఎస్.లు మధుసూదన్ రెడ్డి, హుస్సేన్ బాషా, అసిస్టెంట్ ఇంజనీర్ నీరజ, శ్రీధర్ పాల్గొన్నారు.

# డి ఈ ఓ శామ్యూల్ పాల్ పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ,,,,

ఎమ్మిగనూర్ పల్లె వెలుగు ఫిబ్రవరి 17 జిల్లాలో కొంత మంది ఉపాధ్యాయులు పాఠశాలలో వెళ్లకుండా డిప్టేషన్లో పేరుతో డీఈఓ కార్యాలయం చుట్టూ తిప్పుకుంటూ వారికి అనుకూలంగా వ్యవహరిస్తున్న డీఈవో శామ్యూల్ పాల్ పై విచారణ చేసి ఆయనపై తగు చర్యలు తీసుకోవాలని డి ఎస్ యు రాష్ట్ర కార్యదర్శి రాజేష్ సోమవారం ప్రజావేదికలో జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందరరేగా మాట్లాడుతూ వలసలకు నిలయం కర్నూలు జిల్లా ఇలాంటి ప్రాంతంలో కొన్ని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సోషల్,ఇంగ్లీష్,హిందీ వంటి సబ్జెక్టులకు సంబంధించిన ఎంఈఓ లు డీప్ స్టేషను పేరుతో డీఈఓ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు వారికి డీఈవో శామ్యూల్ పాల్ అండగా ఉంటున్నారు ఆ పాఠశాలలో ఆయా సబ్జెక్టులకు ఎవరిని పెట్టకుండా విద్యార్థుల భవిష్యత్ ను జిల్లా విద్యాఅధికారే నాశనం చేస్తున్నారు అన్నారు. ప్రభుత్వం విద్యార్థులు సంఖ్య తక్కువగా ఉన్న పాఠశాలను విలీనం చేస్తున్న తరుణంలో ఇప్పుడు ఇలాగా పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులను డీఈఓ కార్యాలయంకు అవసరం పేరుతో ఇలా చేస్తున్నారు దీని వలన విద్యార్థుల చాలా నష్టపోతారు అన్నారు డీఈఓ విద్యార్థి సంఘాలు విద్యార్థి సమస్యలు ఏ ఫిర్యాదు చేసిన విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారు అన్నారు కానీ ఏ సమస్యలను పరిష్కరించడం లేదు అన్నారు.ఉపాధ్యాయులను అక్రమ బదిలీల్లో డబ్బులు తీసుకొని చేస్తున్నారు ఇలాంటి డీఈఓ సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనియెడల ఆందోళనలో ఉదృతంగా చేస్తామని తెలిపారు కార్యక్రమంలో నాయకులు అంజి, మస్తాన్ ,వీరేష్, రాజు అభి ,చిన్న తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు








కడప చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 17, పల్లె వెలుగు జన వికాస్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్ ఎం డీ తాహిర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం కడప నగరంలో పెద్ద ఎత్తున సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఖున్ కా రిష్తా ఆధ్వర్యంలో బృహదా బ్లడ్ బ్యాంక్ నందు ఉచిత రక్తదాన శిబిరం, అనాధ పిల్లల వసతిగృహంలో, అన్ని ఆశ్రమాల్లో అల్పాహార కార్యక్రమం, నిరాశ్రయుల వసతిగృహంలో అన్నదాన కార్యక్రమాలు, అలాగే చాంద్ బీ ట్రస్ట్ అధినేత టిడిపి నగర ఉపాధ్యక్షుడు మన్సూర్ అలీఖాన్ ఆధ్వర్యంలో క్యాన్సర్ బాధితుడికి అక్షరాల 20000 రూపాయలు అందజేశారు. అలాగే రిమ్స్ హాస్పిటల్ నందు మానసిక రోగులకు, క్యాన్సర్ బాధితులకు, టిబి వ్యాధిగ్రస్తులకు, కాన్పు మహిళలకు బ్రెడ్ మరియు పండ్ల పంపిణీ కార్యక్రమం, వస్త్ర ధారణ కార్యక్రమం, అన్నదాన కార్యక్రమాలు, నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ చిన్నవయసులోనే ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మన్ననలు పొందిన వ్యక్తి తాహిర్ అన్నారు. యువత ఆయన ను స్ఫూర్తిగా తీసుకోవాలని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పి వి రమణ, టిడిపి నగర అధ్యక్షుడు లయన్ పి.మన్సూర్ అలీఖాన్, డాక్టర్ శ్రీనివాసులు, నూనె నాగేష్, జన వికాస్ ప్రతినిధులు సీ.ఎస్ నాసిర్ అలీ, రాహుల్ ప్రకాష్, అబ్దుల్ వాజిద్, జె. కె యూత్ అధ్యక్షుడు ఖాదర్ బాషా, షేక్ మస్తాన్, నరసింహా, వెంకటేష్, ఖూన్ కారిస్టా అధ్యక్షుడు తారిఖ్ అలీ, గౌస్, అమీన్, గౌస్ నగర్ టిడిపి ఇన్చార్జ్ ఖాదర్ బాషా, అబూబకర్ సమీ పలు సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలు వద్దు - ఆరోగ్యమే ముద్దు: డి.ఎస్.పి భావన

**ప్రొద్దుటూరు చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 17 పల్లె వెలుగు** మాదక ద్రవ్యాలు నిర్మూలనకు అందరూ ముందుకు రావాలని ముఖ్యంగా యువత కలసి రావాలని చెడు వ్యసనాలకు బానిసై ఉజ్వల భవిష్యత్తు ను నాశనం చేసుకోవద్దని ప్రొద్దుటూరు డీఎస్పీ భావన తెలిపారు. డి వై ఎఫ్ ఐ ఆధ్వర్యంలో కడప జిల్లా కమిటీ ముద్రించిన డ్రగ్స్ వద్దు - ఆరోగ్యమే ముద్దు పోస్టర్ ను ప్రొద్దుటూరు డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ భావన ఆవిష్కరించారు.ఈ సందర్భరేగా డీఎస్పీ భావన మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో యువత మత్తు పదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్ ను నాశనం చేసుకుంటున్నారని అన్నారు.యువత దేశ భవిష్యత్ కు బాటలు అన్నారు.మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రభుత్వం,పోలీసు యంత్రాంగం క ృషి చేస్తుందని ఎవరైనా మత్తు పదార్థాలు వాడినా,అమ్మిన వారిపై కఠిన చర్యలు తప్పవని అన్నారు.ఇటువంటి చైతన్య కరమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్న డివైఎఫ్ఐ సంఘం వారికి అభినందనలు తెలిపారు.అనంతరం సీఐటీయూ కార్యదర్శి సత్యనారాయణ, డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు,కార్యదర్శి మేరి కుమార్, విశ్వనాథ్ లు మాట్లాడుతూ యువతను చైతన్య పరిచే కార్యక్రమాలను ముందు నుండి చేస్తుందని అన్నారు.పోరాటాలు,ఆందోళనలు కాకుండా సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తుందని అన్నారు.డ్రగ్స్ నిర్మూలనకు ప్రభుత్వం,పోలీసు యంత్రాంగం గట్టి చర్యలు చేపట్టాలని యువత కూడా వాటి వైపు వెళ్లకుండా వుండాలని భవిష్యత్ లో విద్యా సంస్థల లో అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామని అన్నారు.కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు విజయ్ కుమార్,రాఘవ,ఆటో వర్కర్స్ యునియన్ నాయకులు శేఖర్ నాయకులు శ్రీను,రమేష్ పాల్గొన్నారు.




# సచివాలయ ఉద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పిన మంత్రి



**విజయవాడ చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 17 పల్లె వెలుగు** గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి శుభవార్త చెప్పారు. గ్రామ వార్డు సచివాలయగా ఉద్యోగ సంఘలతో మంత్రి డోలా సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో వారి నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. అనంతరం మంత్రి బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులను ఎవరిని తొలగించమని వదంతులు నమ్మవద్దని సూచించారు.మహిళా పోలీసుల విషయంలోనూ త్వరలోనే నిర?యం తీసుకుంటామన్నారు.

# పకృతి పంటలతో ఆరోగ్యం



**జూపాడుబంగ్లా ఫిబ్రవరి 17 పల్లె వెలుగు** పక ృతి వ్యవసాయం సాగు పంటలను తినడంతో ఆరోగ్యముగా ఉండ వచ్చునని తాహసిల్దార్ చంద్ర శేఖర్ నాయక్, ఎంపీడీవో గోపిక ృష? తెలిపారు. ఈ సందర్భరేగా వారు మాట్లాడుతూ ఈ పక ృతి వ్యవసాయంతో పండించిన కూరగాయలు, ఆకుకూరలు తినడం వల్ల మన ఆరోగ్యం బిపి, షుగర్, ఒంటి దీరెకాల వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చని అన్నారు. ప్రతి గ్రామంలో ప్రక ృతి వ్యవసాయ ఉత్పత్తులు పండించడం వల్ల మంచి గిరాకీ కూడా ఉం టుందని తెలిపారు. పక ృతి వ్యవసాయ పద్ధతులు పాటించి తక్కువ ఖర్చుతో అధిక ఆదాయాలు మన ఆరోగ్యాలతో పాటు నేల ఆరోగ్యం కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీసీ కరన్న, ఐ సి ఆర్ పి లు ఎస్. పార్వతి, రాధిక వెంకట్ శేషమ్మ, జయమ్మ పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**జూపాడుబంగ్లా ఫిబ్రవరి 17 పల్లె వెలుగు** మండల పరిధిలోని భాస్కరాపురం గ్రామానికి చెందిన ప్రకాశం 17-2-2025 తేదీన అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలియడంతో ప్రకాశం మృతదేహానికి గోవిందు పూలమాలవేసి నివాళు లర్పించారు. ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ఉద్దేశముతో అందరూ కలిసి ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. భాస్కరాపురం గ్రామానికి చెందిన బోయ జయరాముడు ఐదు వేల రూపాయలు కుటుంబ సభ్యులకు అందజేశారు. సర్పంచి యూత్ 5000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకొని తోడ్పాటు అందించి తమ ఔనత్యాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కదిరి పుల్లయ్య, నరసింహ, ధర్మన్న, అంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మహానంది క్షేత్రంలో వైభవంగా పల్లకీ ఉత్సవం



**మహానంది, ఫిబ్రవరి 17పల్లె వెలుగు** మహానంది క్షేత్రంలో సోమవారం రాత్రి పల్లకీ ఉత్సవాన్ని ఆలయ వేదపండితులు వైభవంగా నిర్వహించారు.ఆలయ కళ్యాణ మండపంలో వేద పండితులు,ఆధ్వర్యంలో అర్చకులు స్వామి,అమ్మవార్ల ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి,పల్లకిలో కొలువదీర్చి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు జరిపారు.అనంతరం భక్తుల శివనామస్మరణ మధ్య ఆలయ ప్రాంగణంలో వైభవంగా పల్లకీ సేవ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు,సిబ్బంది,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ప్రొద్దుటూరు టౌన్ రూరల్ రాజుపాలెం మండల అధ్యక్షులు నియామకం



**ప్రొద్దుటూరు పల్లె వెలుగు ఫిబ్రవరి. 17** భారతీయ జనతా పార్టీ గత కొన్ని రోజులుగా చేస్తున్నటువంటి సభ్యత్వ నమోదు కార్యక్రమం అయిన తర్వాత క్రియాశీలక సభ్యత్వాలను పూర్తిచేసుకుని తర్వాత కార్యక్రమంలో భాగంగా ప్రొద్దుటూరు టౌన్ అధ్యక్షులు, రూరల్ మండల అధ్యక్షులు, రాజుపాలెం మండల అధ్యక్షులు కు సంబంధించి ఎన్నిక నిర్వహించడం జరిగింది. స్థానిక గీతా ఆశ్రమం నందు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు వంగల శశి భూషణ్ రెడ్డి గారు మరియు జిల్లా క్రియాశీలక సభ్యత్వాల ప్రముఖ్ శ్రీనాథ్ రెడ్డి గారు సభ్యత్వాల ఆర్వో ప్రదీప్ రెడ్డి గారు జిల్లా ప్రధాన కార్యదర్శి సుబ్బారెడ్డి గారు, ప్రొద్దుటూరు పట్టణ సభ్యత్వాల ప్రముఖ్ జయలక్ష్మి గారు ఈ ఎన్నిక భాగాన్ని సమీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జరిగినటువంటి పోటీ నందు ప్రొద్దుటూరు టౌన్ 1 విభాగానికి వంకధార నరేంద్రరావు అధ్యక్షులుగా ఎన్నికయ్యారు పొద్దుటూరు టౌన్ 2 విభాగానికి పాలెం కిరణ్ కుమార్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు మండల అధ్యక్షులుగా సుదీర్ గారు ఎన్నిక కావడం జరిగింది. పొద్దుటూరు అసెంబ్లీ నియోజకవర్గం లో భాగంగా రాజుపాలెం మండలం అధ్యక్షులుగా ముళ్ళ అస్మత్ గారు ఎన్నిక కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అరకటవేముల హరినారాయణ గారు ప్రొద్దుటూరు అసెంబ్లీ కో కన్వీనర్ పర్లపాడు గౌరీ శంకర్ బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్ గారు ఎన్నిక కార్యక్రమంలో పాల్గొని అధ్యక్షులను ప్రకటించడం జరిగింది .అధ్యక్షుల నియామకం తర్వాత జిల్లా అధ్యక్షులు శశి భూషణ్ రెడ్డి గారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ భిన్నత్వంలో ఏకత్వంగా అందరినీ కలుపుకొని ముందుకెళ్తుంది అందుకే పొద్దుటూరు నియోజకవర్గ పరిధిలో ఉన్నటువంటి అధ్యక్షులను కుల మత భేదం లేకుండా నిష్పక్షపాత వైఖరితో పార్టీకి వారు చేసినటువంటి సేవలను ద ృష్టిలో పెట్టుకొని నియమించడం జరిగిందని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో గురు ప్రసాద్, రవిశంకర్, రామసుబ్బయ్య కొండయ్య, సుధాకర్ రెడ్డి, విక్రాంత్ ,ప ృథ్వినారాయణ మరియు భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

## అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు.

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**కడప చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి,17 : పల్లె వెలుగు** ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం సభ భవన్ లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భరేగా మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ?ంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంత ృప్తి చెందేలా నిరీ?త గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారి నే వెళ్లాలని అర్జీదారుడు సంత ృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని. కడప మండలం దౌలతాపురం కు చెందిన సీతంగారి నాగరాజు అభయ హస్తం పెన్షన్ మంజూరు చేయసలని అభ్యర్తించారు.వి.ఎన్. పల్లి మండలం కీర్తిపల్లి కు చెందిన రామ లింగా రెడ్డి తన భూమి బెంగుళూరు - విజయవాడ రోడ్డు విస్తరణ లో పోయిందని నష్టపరిహారం వచ్చేలాగున చర్యలు తీసుకోవాలని కోరారు. కడప అక్కాయపల్లికి చెందిన వి. స్వరూప జనన ద ృవీకరణ పత్రం ఇప్పించాలని అభ్యర్తించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు, జడ్పి సీఈవో ఓబులమ్మ, డీఆర్డీఏ పిడి ఆనంద్ నాయక్, మెప్మా పిడి, ఎస్డీసి వెంకటపతి, శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# శివాలయం ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గిత్త జయసూర్య.



**నందికొట్కూరు ఫిబ్రవరి 17 పల్లె వెలుగు** పగిడ్యాల మండల పరిధిలోని ఎం గణపురం గ్రామంలో సోమవారం నూతనంగా నిర్మించిన శివాలయ ప్రతిష్ట కార్యక్రమము గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గిత్త జయ సూర్య హాజరయ్యారు. ప్రత్యేక పూజలు అనంతరం ధ్వజస్తంభ ప్రతిష్టా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మండ్రా సురేంద్ర నాథ్ రెడ్డి. రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్, టిడిపి మండల కన్వీనర్ పలు చాని మహేశ్వరరెడ్డి, నాయకులు రమేష్ రెడ్డి, చంద్రష్, గ్రామ మరియు మండల టిడిపి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పెరుగుతున్న సైబర్ మోసాలు: ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**కర్నూలు పల్లె వెలుగు.** ....పెరుగుతున్న సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కర్నూలు ట్రాఫిక్ %జ× ూ%. మన్సరుద్దీన్ హెచ్చరించారు.కెనరా బ్యాంక్ రీజనల్ ఆఫీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సైబర్ నేరాల అవగాహన ర్యాలీని ప్రారంభించిన సందర్భరేగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ప్రస్తుతం నేరగాళ్లు పోలీసు, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల పేరుతో ఫోన్లు చేసి, “డిజిటల్ అరెస్ట్” పేరుతో బెదిరిస్తూ, ఖాతాదారుల నుండి డబ్బులు కాజేస్తున్నారు. డిజిటల్ అరెస్ట్ అంటే, నేరగాళ్లు మిమ్మల్ని వీడియో కాల్‌లో బెదిరించి, మీరు ఏదో నేరం చేశారని నమ్మించి, డబ్బు గుంజడం. వీడియో కాల్స్ ద్వారా కూడా మోసాలకు పాల్పడుతున్నారు. లు, నకిలీ వెబ్‌సైట్‌లు, సోషల్ మీడియా మోసాల ద్వారా కూడా ప్రజలను మోసగిస్తున్నారు. కావున ప్రజలు ఎటువంటి అనుమానాస్పద ఫోన్ కాల్స్, మెసేజ్‌లు వచ్చినా స్పందించవద్దని సూచించారు ఏదైనా సైబర్ నేరం జరిగిన వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు లేదా జాతీయ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ లో ఫిర్యాదు చేయాలని, మీ బ్యాంకును సంప్రదించాలని ఆయన తెలిపారు. కెనరా బ్యాంక్ రీజనల్ మేనేజర్ సుశాంత్ కుమార్ మాట్లాడుతూ, ఖాతాదారులకు 100 సంవత్సరాల చరిత్ర కలిగిన కెనరా బ్యాంకులో సురక్షితమైన సేవలు అందిస్తున్నామని, సురక్షితమైన పెట్టుబడుల కోసం కెనరా బ్యాంక్‌లో డిపాజిట్ చేయాలని సూచించారు. ఆన్లైన్ బెట్టింగులు, ప్రైవేట్ వ్యక్తులు, మోసపూరిత చిట్‌ఫండ్ సంస్థల బారిన పడకుండా ఉండాలని సూచించారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీ రామచంద్రరావు, ముఖ్య సూచనలు చేశారు: అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌ల పట్ల జాగ్రత్త వహించండి. మీ వ్యక్తిగత, ఆర్థిక సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దు. అనుమానాస్పద లింక్‌లపై క్లిక్ చేయవద్దు. మీ బ్యాంక్ ఖాతాను క్రమం తప్పకుండా పర్యవేక్షించండి. ఏదైనా అనుమానం వస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయండి. కెనరా బ్యాంకు ఉద్యోగులు ర్యాలీ చేస్తున్న సందర్భరేలో ప్రజలకు కెనరా బ్యాంక్ అందిస్తున్న వివిధ పథకాలపై అవగాహన కల్పిస్తూ ముందుకు సాగారు. సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ఈ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ కాలేజ్ గ్రౌండ్స్ నుండి ప్రారంభమై, ఐదు రోడ్ల జంక్షన్, పార్క్ రోడ్డు,హోటల్ మీదుగా కెనరా బ్యాంక్ రీజినల్ ఆఫీస్‌కు చేరుకుంది. కెనరా బ్యాంకు కర్నూలు రీజినల్ ఆఫీస్ డివిజనల్ మేనేజరు గౌతమ్, సురేష్ మరియు టౌన్ బ్రాంచ్ మేనేజర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే తీవ్ర పరిణామాలు

## కూటమి ప్రభుత్వానికి హెచ్చరించిన ప్రొద్దుటూరు కాంగ్రెస్ ఇంచార్జ్ ఇరాన్ బాషా

**ప్రొద్దుటూరు పల్లె వెలుగు.ఫిబ్రవరి. 17** శ్రీనివాస్ నగర్ ఇళ్ళ పక్కన సబ్ స్టేషన్ నిర్మాణ పనులు తక్షణమే ఆపాలని ప్రొద్దుటూరు కాంగ్రెస్ ఇంచార్జ్ ఇరాన్ బాషా డిమాండ్ చేశారు. ఈ సందర్భరేగా ఆయన మాట్లాడుతూ ఈ సబ్ స్టేషన్ పనులు 10 సంవత్సరాల క్రితం మొదలు పెట్టినప్పుడు స్థానిక ప్రజలు వ్యతిరేకించడంతో అప్పటి ప్రభుత్వాలు వెనక్కు తగ్గి పనులు ఆపేయడం జరిగిందనీ, ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికార బలంతో ఈ సబ్ స్టేషన్ పనులు పునప్రారంభించడం పై ఇరాన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత రెండు రోజులుగా సబ్ స్టేషన్ నిర్మాణం ప్రాంతంలో మున్సిపల్ సిబ్బంది కంపనీ తొలగించే క్రమంలో శ్రీనివాస్ నగర్ లోని ప్రజలు సబ్ స్టేషన్ నిర్మాణం గురించి ఇరాన్ బాషా ద ృష్టికి తీసుకెళ్లారు. విషయం తెలుసుకొని తక్షణమే సంఘటన స్థలానికి వెళ్లి స్థానికులతో మాట్లాడారు. ఇక్కడ సబ్ స్టేషన్ నిర్మించడంతో మహిళలకు మరియు చిన్న పిల్లలకు రేడియేషన్ ద్వారా రోగాల బారిన పడే ప్రమాదం ఉందని తెలిపారు. శ్రీనివాస్ నగర్లోని వీధులు చాల చిన్నవి అందులో నుంచి హెవీ పవర్ లైన్స్ నిర్మిస్తే నివాసముండే ప్రజలకు చాలా ప్రమాదకరం. జరగరానిది జరిగి ఎవరన్నా ప్రాణాలు కోల్పోతే దానికి బాధ్యత ఎవరు తీసుకుంటారు?? ఎమ్మెల్యే తీసుకుంటారా, మునిసిపల్ కమిషనర్ తీసుకుంటారా, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ తీసుకుంటారా అని ప్రశ్నించారు ఇరాన్ బాషా. సబ్ స్టేషన్ పనులు వెంటనే ఆపేయాలని డిమాండ్ చేశారు. పనుల ఆపకుంటే ప్రభుత్వ కార్యాలయాలు ముట్టడిస్తామని, ధర్నాలు దీక్షలు కూడా చేస్తామని కూటమి ప్రభుత్వానికి తీవ్రంగా హెచ్చరించిన ఇరాన్ బాషా. ఈ నిరసన కార్యక్రమంలో ఆ ప్రాంత ప్రజలు వందల సంఖ్యలో పాల్గొన్నారు.




# శ్రీశైలానికిపాదయాత్ర గా వెళ్లే వారి కొరకు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు-వైద్యాధికారిణి-



**పాములపాడుఫిబ్రవరి-17 పల్లె వెలుగు** పాములపాడు మండలంలో, శ్రీశైలంకు పాదయాత్ర గా వెళ్లే శివ స్వాముల కొరకు కే.జీ.రోడ్డు వెంట ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల డాక్టర్ ఈ.వీ.నాగలక్ష్మి దేవి విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భరేగా పీహెచ్సీ వైద్యాధికారిణి-ఇ.వి.నాగలక్ష్మి దేవి మాట్లాడుతూ జూటూరు సాయిబాబా దేవాలయం దగ్గర ఏర్పాటుచేసిన వైద్య శిబిరంలో ఏఎన్ఎం ఐ.శ్వేత, రుద్ర వరం ఆశ వర్కర్ ముద్రగడ.లక్ష్మీదేవి, తుమ్మలూరు ఆశ వర్కర్ జి. లలితమ్మ, అదేవిధంగా పాము లపాడు వైద్యశాల దగ్గర ఎంపీహెచ్ఏ (ఫిమేల్)- వై.ఆశీర్వాదమ్మ, ఆశ వర్కర్లు- కే.వెంగమ్మ, ఏ.నాగమణి, మొగిలీశ్వరమ్మ, విజయ్ కుమారి, ఆయా సచివాలయాల ఏఎన్ఎంలు పాదయాత్ర చేసే శివ స్వాములకు, తదితరులకు వారి అనారోగ్య ఇబ్బందులు తెలుసుకొని, ఉచితంగా మం దులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. సీరియస్ కేసులు ఏమైనా ఉంటే పాములపాడు పీహెచ్సీ గానీ, ఆత్మకూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గానీ 108 అంబులెన్స్ ద్వారా తరలించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# కర్నూలు నాల్గవ పట్టణ పోలీసు స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ...

## కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్



**కర్నూలు పల్లె వెలుగు**...కర్నూలు నగరంలోని కర్నూలు నాల్గవ పట్టణ పోలీసు స్టేషన్ ను కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. నేరాలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని పోలీసు అధికారులకు, పోలీసు సిబ్బందికి సూచించారు. సిబ్బంది పని తీరును గురించి అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తగిన సూచనలు, సలహాలు చేశారు. పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. నేను సైబర్ స్మార్ట్ అనే అవగాహన కార్యక్రమంతో ప్రజలకు , విద్యార్థులకు అవగాహన కల్పించి సైబర్ నేరాల బారిన పడకుండా చేయాలని ఆదేశించారు.వివిధ కేసులలో పట్టు బడిన వాహనాలను డిస్పోజబుల్ చేయాలన్నారు. యు ఐ కేసులు తగ్గించాలన్నారు. రాత్రి గస్తీ బాగా పెంచాలన్నారు. ట్రాఫిక్ నిబంధనల పై ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ చేయాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ , ఒపెన్ డ్రింకింగ్ తనిఖీలు నిర్వహించాలన్నారు. పోలీసు స్టేషన్ ఆశ్రయించే బాధితుల పట్ల మర్యాదగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు నాల్గవ పట్టణ పోలీసుస్టేషన్ సిఐ మధుసూదన్ గౌడ్, ఎస్పైలు షమీర్ భాషా, చంద్రశేఖర్, గోపినాథ్ , పోలీసుసిబ్బంది ఉన్నారు.

# ఆధార్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోండి



**మహానంది ఫిబ్రవరి 17 పల్లె వెలుగు.** మహానంది మండలంలోని గ్రామాల్లో అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించే ప్రత్యేక ఆధార్ క్యాంపును ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో మహమ్మద్ దౌలా పేర్కొన్నారు.సోమవారం ఆయన మాట్లాడుతూ..ఈనెల 18 ,19వ తేది మహానంది,20 వ తేదీ బుక్కాపురం,21 వ తేదీ తిమ్మాపురం, 24 వ తేదీ అబ్బీపురం గ్రామాల్లోని గ్రామ సచివాలయాలలో,25,27,28 వ తేదీ గాజులపల్లె గ్రామాల్లోని సిఎస్సి ఆధార్ సెంటర్లో ఆధార్ స్పెషల్ డ్రైవ్ క్యాంపును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అప్పుడే పుట్టిన పిల్లల నుంచి 6 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన చిన్నారులకు,నూతన ఆధార్ కార్డులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అమృత నగర్ ఇంటి నిర్మాణాల ఆపుతూ డబ్బులు డిమాండ్ చేస్తున్న దళారులపై చర్యలు తీసుకోవాలి

## విద్యార్థి యువజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన తాసిల్దార్ కు వినతి పత్రం

ప్రొద్దుటూరు పల్లె వెలుగు ఫిబ్రవరి.17 స్థానిక ప్రొద్దుటూరు పట్టణంలోని అమ ృత నగర్ కు చెందిన లబ్ధిదారులు పట్టాదారులైన వ్యక్తులు తమకు కేటాయించిన ప్లాట్ నందు ఇంటి నిర్మాణాలు చేస్తా ఉంటే అక్కడ కొంతమంది ఉన్న దళారులు ఆ ఇంటి నిర్మాణాలను ఆపి అధిక మొత్తంలో డబ్బులు డిమాండ్ చేస్తూ పేద ప్రజలను పేద లబ్ధిదారులను ఇబ్బందులకు గురి చేయడం జరుగుతోంది. ఈ విషయంపై స్థానిక తాసిల్దార్ గంగయ్య గారి ద ృష్టికి పలుమార్లు తీసుకెళ్లిన వారిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు అలాగే అక్కడ ఉన్న డ్రైవర్ కొట్టాలకు చెందిన ఆ వ్యక్తిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు అతని వెనుకేసుకు రావడం జరుగుతుంది అతను కూడా కొత్తపల్లె సర్పంచ్ చెప్పినారు కావున మీరు ఎటువంటి నిర్మాణాలు కట్టాలన్న చేపట్టాలన్న మేము అడిగిన డబ్బు ఇవ్వాల్సిందే లేకుంటే వచ్చి కొత్తపల్లి సర్పంచ్ గారితో మాట్లాడుకోండి అంటూ లబ్ధిదారులను బండబూతులు తిడుతూ భయభ్రాంతులకు గురి చేయడం జరుగుతోంది ఇతనిపైన స్థానిక రూలర్ పోలీస్ స్టేషన్ నందు ప్రస్తుతం కేసులు కూడా నమోదు కావడం జరిగింది ఇలా అనేక విధాలుగా ఇతను దళారి వ్యవస్థను కొనసాగిస్తూ కప్పం వసూలు చేయడం జరుగుతోంది డబ్బులు ఇవ్వు ఇల్లు కట్టుకో అనే నినాదంతో అమ ృత నగర్ లో అతని ఆహ్వా కొనసాగుతా ఉందని అతనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఇలా సర్పంచ్ పేరు చెప్పి కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధానాలను మానుకోవాలని ఇందులో ఉన్నతాధికారులు ఎంక్వయిరీ జరిపి ప్రభుత్వానికి చెడ్డ పేరు చేస్తున్న ఇలాంటి వ్యక్తులను కూటమి నుండి దూరం పెట్టాలని ఈ విషయంపై స్థానిక ప్రొద్దుటూరు ఎమ్మెల్యే గారు చొరవచూపి ఇలాంటి వ్యక్తులపై విచారణ జరిపి కేసులు కూడా నమోదు చేసే దానికి ముందుకు సాగాలని ప్రజా విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ఈ ప్రభుత్వాన్ని



కోరుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేయడం జరిగింది తాసిల్దారు గంగయ్య గారు కూడా విచారణ చేసి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన ప్రజాసంఘాల నాయకులు ముల్లపాకు ప్రతాపరెడ్డి, బహుజన సమాజ్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిట్ల రవి,కమ్యూనిస్టు నాయకుడు ప్రతాప్, విద్యార్థి యువజన నాయకులు ఓబులేష్ కత్తి, డేవిడ్ రాజ్,బయన్న, బెనర్జీ,దాసు,ఈశ్వరయ్య అమ ృత నగర్ బాధితులు జయమ్మ మల్లీశ్వరి సుగుణ చంద్రకళ ఎలిసమ్మ తదితరులు పాల్గొన్నారు

# తిరుపతి కమిషనర్ ఎన్.మౌర్య ను అభినందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేశ్



తిరుపతి చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 17 పల్లె వెలుగు తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్యను ఎక్స్ వేదికగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, మంత్రి నారా లోకేష్ గారు అభినందించారు. నగరంలోని స్కావెంజర్స్ కాలనీలో అపరిశుభ్ర పరిస్థితులను చూసి చలించిపోయిన కమిషనర్ మౌర్య చొరవ తీసుకుని కాలనీని రంగులతో, గోడలపై చిత్రకథలతో తీర్చిదిద్దారు. అలాగే వారి సమస్యలను తెలుసుకుని పరిష్కార దిశగా అడుగులు వేశారు. ఈ విషయాలను తెలుసుకున్న ఆమెను ముఖ్యమంత్రి, మంత్రి అభినందించారు. పరిసరాలకు కొత్త అందాన్ని తీసుకొచ్చారని కొనియాడారు. స్మార్ట్ సిటీ–స్వఛ్ సర్వేక్షణ్ ద్వారా ఈ అదుతేమైన మార్పు సాధ్యమైందని ముఖ్యమంత్రి, మంత్రి తెలిపారు. తిరుపతి నగరాన్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నట్లు తెలిసింది.

# సాంకేతిక వినియోగంతో సమస్యల పరిష్కారం వేగవంతం

**మంత్రి టి.జి. భరత్, కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**రూ.28.12 కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజ**

**స్కాడ వ్యవస్థ నిర్వహణ కేంద్రం ప్రారంభం**

**ట్రిపుల్ ఐటీకు తాగునీరు అందించే పంపింగ్ స్టేషన్‌కు శంకుస్థాపన**

సమాజంలో మారుతున్న కాలానికనుగుణంగా అధునాతన సాంకేతిక సేవల వినియోగంతో, కష్టతరమైన సమస్యలను సైతం వేగవంతంగా పరిష్కారించవచ్చని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టి.జి. భరత్, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. సోమవారం రూ.28.12 కోట్లకు సంబంధించి కీలకమైన అభివ ృద్ధి పనులకు మంత్రి, కలెక్టర్‌తో పాటు మేయర్ బి.వై. రామయ్య, ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు భూమిపూజ చేశారు. అశోక్ నగర్ నీటి శుద్ధి కేంద్రం వద్ద రూ.4.62 కోట్లతో నీటి వ్యవస్థ నిర్వహణకు సంబంధించి పర్యవేక్షక వ్యవస్థ, సూపర్‌వైజరీ కంట్రోల్ అండ్ డేటా అక్విజిషన్ (స్కాడ) ను, రూ.1.5 కోట్లతో స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ ద్వారా మంజూరైన 3 శుభ్రత పనుల యంత్రాల వాహనాలు, 2 చెత్త సేకరణ ఎలక్ట్రికల్ వాహనాలను ప్రారంభించారు. అదేవిధంగా జగన్నాథ గట్టు మీదున్న ట్రిపుల్ ఐటీకి, కల్లూరు ప్రాంతంలో వివిధ ప్రాంతాలకు తాగునీరు అందించేందుకు, వీకర్ సెక్షన్ కాలనీలోని పుచ్చలపల్లి సుందరయ్య పార్క్ వద్ద రూ.22 కోట్లతో 12 ఎంఎల్‌డి వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్, సంపు, పంపింగ్ స్టేషన్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత ఎనిమిది నెలలుగా నగరంలో దశాబ్దాల నుండి ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. కల్లూరు ప్రాంతంలో వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్మాణానికి సంబంధించి గత ప్రభుత్వంలో నామమాత్రపు జీవో జారీ చేశారని, బడ్జెట్ లేకుండా టెండర్ పిలిచేవారని విమర్శించారు. చిత్తశుద్ధితో నిజంగా క ృషి చేసింటే ఈపాటికి పనులు పూర్తి అయ్యేవని, అయితే గత ప్రభుత్వంలో అది జరగలేదన్నారు. నగరానికి చుట్టూ నదులు ఉన్న నగర ప్రజలకు నీటి సమస్య తప్పలేదని, నూతన కాలనీల్లో నీటి సమస్య అధికంగా ఉందన్నారు. దీని పరిష్కారం కోసం పాణ్యం ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకున్నారని, సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు అర్థం చేసుకుని, ఆర్థిక ఇబ్బందుల్లో సైతం రూ.22 కోట్లు మంజూరు చేశారని, అందుకు ఎమ్మెల్యేకు, సిఎంకు ధన్యవాదాలు తెలిపారు. స్కాడ వ్యవస్థ సైతం గత ప్రభుత్వంలో ప్రచార ఆరాటం చేశారని, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే దీనిని తాత్కాలిక వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ అమలు చేస్తున్న విధంగా భవిష్యత్తులో దీనిని మరింత అభివ ృద్ధి చేయడం జరుగుతుందన్నారు. దీని వల్ల నీటి ప్రవాహం, నీరు ఎక్కడెక్కడికి ఎంత వెళ్తున్నాయి, ఔట్ ఫ్లో, ఇన్ ఫ్లో, పైపు లీకేజీ వంటి వివరాలను స్కాడ నిరంతర పర్యవేక్షణ వల్ల వెంటనే తెలుసుకోవచ్చని తెలిపారు. ఫలితంగా రోజువారీ తాగునీటి అవసరాలు, పరిష్కారాలు కనుకొవచ్చని, ఇవి మంచి సతాలేతాలు వస్తాయని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. కర్నూలు నగర పరిధిలోని మూడు నియోజకవర్గాల్లో తాగునీటి సమస్య పరిష్కారించే బాధ్యత ఎన్డీయే కూటమి ప్రభుత్వంపై ఉందని, కచ్చితంగా పరిష్కారిస్తామని తెలిపారు.కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రభుత్వం ప్రత్యేక ద ృష్టి సారించిందని, వేసవి సమీపిస్తున్న తరుణంలో దీరకాలికంగా ఉన్న తాగునీటి సమస్యలను వెంటనే పరిష్కరిస్తుందన్నారు. ఆధునిక సాంకేతికతను కర్నూలు నగరపాలక సంస్థ వినియోగించుకోవడం హర్షించదగ్గ విషయమన్నారు. నగరంలో తాగునీటి సమస్య పరిష్కారానికి సంబంధించి పలు ప్రాజెక్టులు నిర్మాణానికి చర్యలు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, అవి పూర్తైతే తాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కారం అవుతుందన్నారు.మేయర్ మాట్లాడుతూ.. నగరంలో తాగునీటి సమస్యల పరిష్కారం చాలా ఇబ్బందిగా ఉండేదని, స్కాడ వ్యవస్థ వినియోగం వలన శ్రమ లేకుండా, నీటి వ ృథా లేకుండా చకచకా సులువుగా సమస్యలు పరిష్కరించవచ్చన్నారు. పాణ్యం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ట్రిపుల్ ఐటీ డిఎం యూనివర్సిటీకి త్రాగునీటి సౌకర్యం కోసం రూ.22 కోట్ల రూపాయల వ్యయంతో పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో పనులకు అనుమతులు మాత్రమే మంజూరు చేశారని, నిధులు మాత్రం విడుదల చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే దీనిని ప్రారంభించడం జరిగిందన్నారు. ఫలితంగా కల్లూరు



వార్డులలో త్రాగునీటి సమస్యను నివారించవచ్చన్నారు. అదేవిధంగా స్కాడ ఏర్పాటు వల్ల, తాగునీరు ట్యాంకులను ఏ ట్యాంకులకు నీరు అందుతుందనే వివరాలను తెలుసుకొని సరి చేసుకునే అవకాశం ఉందన్నారు. పనులు పూర్తి అయితే నీటి సమస్య తీరుతుందని, తరువాత ప్రతిరోజు త్రాగునీటిని సరఫరా చేసుకునే అవకాశం వస్తుందని పేర్కొన్నారు. ఈ సమస్యను పూర్తిగా పరిష్కరించుకోవాలంటే గోరకల్లు రిజర్వాయర్ నుండి నీటిని సరఫరా చేసుకోవాల్సిన అవసరం ఉందని, దాని కోసం ప్రణాళికను ప్రభుత్వం సిద్ధం చేయబోతుందని ఎమ్మెల్యే తెలియజేశారు.కమిషనర్ మాట్లాడుతూ.. వీకర్ సెక్షన్ కాలనీ పుచ్చలపల్లి సుందరయ్య పార్కులో 12 ఎంఎల్‌డి వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్, సంపు, పంపింగ్ నిర్మాణం వలన రా వాటర్‌ను శుద్ధి చేసి, ట్రిపుల్ ఐటీ డిఎంకు 5 ఎంఎల్‌డి, మిగిలిన 7 ఎంఎల్‌డి నీటిని కల్లూరు ప్రాంతంలో పెద్దపాడు, ఎల్.పేట, వీకర్ సెక్షన్ కాలనీ, ముజఫర్ నగర్, అబ్బాస్ నగర్, క్రిష? నగర్ తదితర కాలనీల్లో సరఫరా చేయవచ్చని, తద్వారా నీటి కొరత నివారించవచ్చని పేర్కొన్నారు . వీటి నిర్మాణం ఏడాదిన్నర అయినప్పటికీ ప్రజలకు త్వరితగతిన రోజువారీ నీరు అందించాలని లక్ష్యంతో, 6 నెలల్లో పనులు పూర్తి చేస్తామన్నారు. ఇప్పటికే పైపులు, యంత్రాలు వంటి సామగ్రి తెప్పించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక, కార్పొరేటర్లు పరమేష్, రాజేశ్వర్ రెడ్డి, ఎస్ఈ రాజశేఖర్, ప్రజారోగ్య అధికారి కె.విశ్వేశ్వర్ రెడ్డి, ఎంఈలు సత్యనారాయణ, శేషసాయి, డిఈఈలు గిరిరాజు, మనోహర్ రెడ్డి, ఏఈ ప్రవీణ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీవోకు వినతి పత్రం ఇచ్చిన ఎన్ ఎస్ యు ఐ : తెలుగు విజయ్ కుమార్

**డోన్ మండల ఎంఈఓ ను వెంటనే బదిలీ చేయాలి**

**ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్లు చేస్తున్న దోపిడీలను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలి**

**విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వేల రూపాయలు వసూలు**

**ప్రైవేట్ పాఠశాలలపై ఎటువంటి చర్య తీసుకోవడం లేదని వారి దోపిడీకి పరోక్షంగా విద్యాధికారులే సహకరిస్తున్నారు**



పల్లె వెలుగు ఫిబ్రవరి 17డోన్ మండల విద్యాధికారి నీ బదిలీ చేయాలని ఎన్ ఎస్ యు ఐ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు తెలుగు విజయ్ కుమార్ తన బ ృందంతో సోమవారం డోన్ ఆర్ డి ఓ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ డోన్ మండలంలోని ఎంఈఓ గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడే తిష్ట వేసుకొని కూర్చున్నారని డోన్ లోని ఉన్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాల కు సుపరిచితులుగా ఉంటూ ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో కొత్త కొత్త చదువుల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూ వారికి పర్మిషన్లు లేకపోయినా పాఠశాలలో పాఠ్య పుస్తకాలను నోట్ పుస్తకాలను అమ్ముకుంటూ అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల సమాచార యాప్ ల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేల రూపాయలు వసూలు చేస్తూ వారిని దోచుకుంటున్నారని ఎంఈఓ ద ృష్టికి తీసుకువెళ్లిన వారు ప్రైవేట్ కార్పొరేట్ యాజమాన్యానికి కొమ్ము కాస్తున్నారే తప్ప ఆ పాఠశాలలపై ఎటువంటి చర్య తీసుకోవడం లేదని వారి దోపిడీకి పరోక్షంగా విద్యాధికారులే సహకరిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మరి ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ డోన్ ఆర్డీవో చర్యతీసుకుని ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్లు చేస్తున్న దోపిడీలను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని డోన్ మండల విద్యాధికారి ని బదిలీ చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ నాయకులు మధు, అజయ్, నవీన్, మురళి పాల్గొన్నారు.

# చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు దూరంగా ఉండండి- ఎస్సై



పాములపాడు ఫిబ్రవరి 17 పల్లె వెలుగు :-పాములపాడు మండలంలోని, ఇస్కాల గ్రామంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, డి.ఎస్.పి- ఆర్.రామాంజి నాయక్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన గ్రామసభలో ప్రజలు చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని-అందరూ సుఖశాంతులతో జీవించాలని ఎస్సై-కే.సురేష్ బాబు అన్నారు. ఈ సందర్భంగా పాములపాడు ఎస్ఐ- కే.సురేష్ బాబు మాట్లాడుతూ మహిళలపై, బాలికలపై, చిన్న పిల్లలపై జరుగుతున్న నేరాలకు దూరంగా ఉండాలని, రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, ఫైబర్ నేరగాళ్ల మోసాల నుండి జాగ్రత్తగా ఉండాలని, ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు బిగించుకోవాలని కోరారు. మహిళలు, బాలికలు, చిన్నపిల్లలు, ప్రమాదంలో ఉన్నప్పుడు, రక్షణ కొరకు డయల్ 100, 112 నెంబర్లకు ఫోన్ చేసి అడ్రస్ చెబితే పోలీసు వాళ్ళ కాపాడుతారని అన్నారు. ఈ విధంగా అన్ని కాల్ సెంటర్ ల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రవణ, పోలీస్ కానిస్టేబుల్, తదితర పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# ప్రజా సమస్యల పరిష్కారాన్ని సీరియస్ గా తీసుకోవాలి

**సమస్యలను సక్రమంగా పరిష్కరించారా లేదా అని ఆడిట్ చేయాలి**

**రీ ఓపెన్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టి నాణ్యమైన పరిష్కారం చూపాలి**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



కర్నూలు, పల్లె వెలుగు...%ఎ%ప్రజా సమస్యల పరిష్కారాన్ని సీరియస్ గా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి సోమవారం నాడు నిర్వహించే పీజీఆర్ఎస్, సీఎంవో, మంత్రులు,ప్రజా ప్రతినిధులు, ప్రజా వేదిక, ఆన్ లైన్ తదితర సోర్స్ ల నుండి అర్జీలు వస్తున్నాయని, వీటిని నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. అలాగే వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపుతున్నారా లేదా అని ప్రతి ఫిర్యాదును ఆయా శాఖల అధికారులు ఆడిటింగ్ కూడా చేయాలన్నారు..ఆడిట్ లో నాణ్యమైన పరిష్కారం చూపలేదని గుర్తిస్తే, వారికి మెమో లు జారీ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. అలాగే రీ ఓపెన్ ఫిర్యాదులకు త్వరితగతిన పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..లాగిన్ లో వచ్చిన దరఖాస్తులను వెంటనే చూసి పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. సీఎం కార్యాలయం నుండి వచ్చిన అర్జీలు 65 పెండింగ్ లో ఉన్నాయని, వీటిని త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..అత్యధికంగా సబ్ కలెక్టర్ ఆదోని కి సంబంధించి 20, పత్తికొండ ఆర్డీఓకు సంబంధించి 16, కర్నూలు ఆర్డీఓకు సంబంధించి 14, సర్వే కు సంబంధించి 2 పెండింగ్ లో ఉన్నాయని, వీటిని త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.. మిగిలిన శాఖలకు సంబంధించి ఒక్కొక్కటి పెండింగ్ ఉన్నాయని, వాటిని కూడా వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులు, రీ సర్వే గ్రామ సభల్లో వచ్చిన దరఖాస్తులకు సంబంధించి పెండింగ్ లో ఉన్న వాటిని త్వరితగతిన, నాణ్యతతో పరిష్కరించాలని తహాశీల్దార్లను ఆదేశించారు..రీ సర్వే గ్రామ సభల దరఖాస్తులకు సంబంధించి 415 రీ ఓపెన్ ఫిర్యాదులు పెండింగ్ లో ఉన్నాయని, వీటి కి నిర్దేశిత సమయం లేదని జాప్యం చేయకూడదని, జాప్యం లేకుండా వెంటనే పరిష్కరించాలని జేసీ తహసీల్దార్లు ను ఆదేశించారు..ప్రతి ఫిర్యాదును ఆడిట్ చేయాలని, ప్రతి పిటిషనర్ కు ఫోన్ చేసి ఫీల్డ్ కు వచ్చారా, నోటీసులు ఇచ్చారా అని కనుక్కోవాలన్నారు.. సరిగా పరిష్కరించక పోతే మెమో లు జారీ చేయాలని సబ్ కలెక్టర్, ఆర్డీవో లను ఆదేశించారు.ఇలాంటి ఫిర్యాదులకు సంబంధించి కర్నూలు ఆర్డీవో 144, పత్తికొండ ఆర్డీవో 93, ఆదోని సబ్ కలెక్టర్ 19 మెమోలు జారీ చేయవలసి ఉందని, వెంటనే మెమోలు జారీ చేయాలని జేసీ ఆదేశించారు.. రైతు సేవా కేంద్రాల్లో రైతుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని, కేంద్ర ప్రభుత్వ నిధులు రావాలంటే ఈ రిజిస్ట్రేషన్ తప్పని సరి అని, తహసీల్దార్లు ఈ ప్రక్రియ వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని జేసీ ఆదేశించారు.సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బికె.వెంకటేశ్వర్లు, కొండయ్య, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పుట్టినరోజు... ఎర్రవెల్లిలో గ్రామస్తుల యాగం

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖరరావు జన్మదినం సందర్భంగా ఎర్రవెల్లిలో గ్రామస్తులు యాగం నిర్వహించారు. గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు చేసి, యాగం నిర్వహించారు. ఈ యాగంలో కేసీఆర్ దంపతులు, పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**కవిత ప్రత్యేక పూజలు** బీఆర్ఎస్ శ్రేణులు కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. పలు ప్రాంతాల్లో వేదికలు ఏర్పాటు చేసి కేకులు కట్ చేస్తున్నారు, మిఠాయిలు పంచుతున్నారు. కొంతమంది సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. తన తండ్రి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఎమ్మెల్సీ కవిత బంజారాహిల్స్‌లోని నందినగర్‌లో గల వీరాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తన తండ్రి ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ పూజలు చేశారు.




**కేసీఆర్ ఫ్లెక్సీలు తొలగించారంటూ బీఆర్ఎస్ ధర్నా** కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, బ్యానర్లను తొలగించారంటూ బీఆర్ఎస్ శ్రేణులు ఆర్టీసీ క్రాస్ రోడ్డులో నిరసన చేపట్టాయి. ఆర్టీసీ క్రాస్ రోడ్డుతో పాటు పలుచోట్ల ఏర్పాటు చేసిన పుట్టినరోజు శుభాకాంక్షలకు సంబంధించిన ఫ్లెక్సీలను, బ్యానర్లను తొలగించారని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. ఆర్టీసీ క్రాస్ రోడ్డులో ధర్నా చేపట్టిన బీఆర్ఎస్ కార్యకర్తలు... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

# వాల్మీకులందరూ ఆయా పార్టీలపై ఒత్తిడి తెచ్చేందుకు కృషి చేస్తాం

**ఏపీ వాల్మీకి న్యాయవాదుల జెఏసీ కన్వీనర్ శీలం భాస్కర్ నాయుడు**

పల్లె వెలుగు. ఫిబ్రవరి 17వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే వరకు నిర్విరామంగా పోరాడుతామని ఏపీ వాల్మీకి న్యాయవాదుల జేఏసీ కన్వీనర్ శీలం భాస్కర్ నాయుడు స్పష్టం చేశారు. సోమవారం పట్టణంలోని క్లబ్ హౌస్ ఆవరణంలో వాల్మీకి న్యాయవాదుల రాష్ట్ర జేఏసీ కన్వీనర్ గా ఎన్నికైన సందర్భంగా శీలం భాస్కర్ నాయుడు ను నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి వాల్మీకి నాయకులు , న్యాయవాదులు శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్మీకులను ఎస్టి జాబితాలో చేర్చే వరకు పోరాటంలో న్యాయవాదులు మేధావులు ఒక వేదిక ను ఏర్పాటు చేసుకొని ముందుకు వెళ్లడం కీలక పరిణామం ఆయన తెలిపారు.పార్టీలకు అతీతంగా వాల్మీకులందరూ ఆయా పార్టీలపై ఒత్తిడి తెచ్చేందుకు క ృషి చేయాలని ఆయన కోరారు .అదేవిధంగా రాబోయే శాసనసభ సమావేశాలలో వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే అంశంపై చర్చించాలని కోరుతూ ప్రజా ప్రతినిధులను కోరనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి న్యాయవాదులు శివరామక ృష?, క ృష?మూర్తి, వాల్మీకి సంఘం నాయకులు పాలరాజు , శ్రీనివాసులు, నాగేంద్ర ,ఆర్మీ రామయ్య, తిరుపాలు, అగ్గి మోహన్, ఆనంద్, ప్రతాప్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి చొరవతో

## మహానందీశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు మొట్టమొదటిసారిగా సీఎంకు ఆహ్వానం...





### మహానంది క్షేత్రం మాస్టర్ ప్లాన్ అభివృద్ధికి సహకరించండి ఎమ్మెల్యే బుడ్డా వినతి

మహానంది ఫిబ్రవరి 17 పల్లె వెలుగు
మహానంది పుణ్యక్షేత్రంలో జరిగే మహానందీశ్వరుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు రావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు నాయుడును ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి,మహానంది దేవస్థానం ఈవో ఎన్.శ్రీనివాస్ రెడ్డి ఆహ్వానించారు.ముందుగా వెలగపూడి సచివాలయంలోని ఆయన కార్యాలయంలో సీఎం చంద్రబాబును కలిసి ఆలయ వేదపండితులు,అర్చకులు స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి,జ్ఞాపిక,ప్రసాదాలను అందజేశారు.మహానంది క్షేత్రంలో ఈనెల 24 వతేదీ నుంచి మార్చి 1 వతేదీ వరకు జరిగే మహానందీశ్వరుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు రావాలని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి చొరవతో మహానందీశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు మొట్టమొదటిసారిగా సీఎంకు ఆహ్వానం పలికారు.మహానంది క్షేత్రం విశిష్టత,వివిధ అంశాలను సీఎం చంద్రబాబుకు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మరియు ఈవో వివరించారు.అనంతరం ఎమ్మెల్యే, ఈవో,వేద పండితులతో సీఎం మాట్లాడుతూ..మహానంది క్షేత్ర చరిత్ర,నేటి వరకు మహానందిలో జరిగిన అభివ ృద్ధి,భవిష్యత్తులో జరగాల్సినటువంటి అభివ ృద్ధి,బ్రహ్మోత్సవాలలో పాల్గొనే భక్తులకు ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.అనంతరం మహానంది ఆలయం మాస్టర్ ప్లాన్ అభివ ృద్ధికి క ృషి చేయాలని సీఎంను కోరగా సానుకూలంగా స్పందించారని ఈవో తెలిపారు.





# శివనామ స్మరణతో మారుమోవునున్న నల్లమల,







**అడవి మార్గంలో పాదయాత్రలకు మెరుగైన సేవలు,**

**అడవి మార్గంలో 12 ప్రాంతాల్లో భక్తులకు సేవలు,**

**శివ మాలాదారులు. కన్నడ భక్తుల అరాధ్య దైవంగావీరభద్ర స్వామి,**

**నల్లమల లో వెలిసిన నాగలూ టి వీరభద్ర స్వామి ఆలయం,**

**నాగలూటి వద్ద మెట్ల మార్గంద్వారాశ్రీశైలంక్షేత్రానికి,కాలినడకన వస్తున్న భక్తులు.**

**అడవి అధికారులు ఆంక్షలు మధ్య సాగనున్న భక్తుల పాదయాత్ర,**

ఆత్మకూరు ఫిబ్రవరి 17పల్లె వెలుగు ప్రముఖ జైవ క్షేత్రమైన శ్రీశైల క్షేత్రానికి శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి వార్లను దర్శించుకునేందుకు భక్తులు వ్యయ ప్రయాలతో కాలినడకన శివరాత్రికి బయలుదేరుతారు, . మహాశివరాత్రి పర్వదినం సమీపిస్తున్నడంతో ఇప్పటికే శివ స్వాములతో భక్తులు ముక్కంటేశుని దర్శించుకునేందుకు పాదయాత్రకు సిద్ధమవుతున్నారు, నంద్యాల జిల్లాలో ప్రసిద్ధి శైవ క్షేత్రమైన శ్రీశైలం క్షేత్రానికి చేరుకున్నందుకు హర మహాదేవ శంభో శంకర అంటూ భక్తులు నల్లమల అడవుల్లో కొండగుట్టల మధ్య మెలికలు తిరుగుతూ దట్టమైన అడవి మార్గంలో కాలినడకన సాగిస్తూ మామ బ్రో అంటూ పరమేశ్వరి దివ్య దామ మై శ్రీశైలం శైవ క్షేత్రాన్ని చేరుకుంటారు.మహాశివరాత్రి లింగోదవే సమయానికి చేరుకొని ఆ మహా శివలింగాన్ని దర్శించుకునేందుకు అష్ట కష్టాలను మరిచి ఆధ్యాత్మిక తన్మయంతో భక్తులు శ్రీశైలం చేరుకునేలా లక్ష్యంతో ముందుకు సాగుతారు, ప్రతి ఏడాది లక్షలాది మంది భక్తులు శివస్వాములు నల్లమల అందాలను తిలకిస్తూ పచ్చి సెట్లు పర్యావరణాన్ని స్వఛమైన వాతావరణంలో ఆశీర్వదిస్తూ కొండలు చెట్లు పేక లిల్లీల శివనామ స్మరణ చేసుకుంటూ యాత్రగా వెళ్తారు

**శ్రీశైల క్షేత్రాన్ని ఇలా చేరుకోవాలి,...** నంద్యాల జిల్లా నల్లమల్ల అడవిలో కొండ శిఖరాల మధ్య వెలసిన ముక్కటేశుని చేరుకోవాలంటే ఆత్మకూరు రావాల్సిందే, ఆత్మకూరుకు 7,కి, మి దూరంలో ఉన్న వెంకటాపురం ( పిన్నాపురం), కు రోడ్డు మార్గం ద్వారా చేరుకోవాలి, వెంకటాపురం గ్రామం నుంచి అడవి మార్గంలో పాదయాత్ర మొదలవుతుంది, ఇక్కడి నుంచి 6,కి మి, నడక సాగిస్తే గోసాయికట్టు వీరాంజనేయ స్వామి గుడి చేరుకుంటారు, అక్కడి నుంచి 9 కి, మి, వెళ్తే శ్రీశైలం గా పిలువబడే నాగులోటి వీరభద్ర స్వామి దేవాలయం చేరుకుంటారు, ఇక్కడ భక్తులకు తాగునీరు భోజన వసతి విశ్రాంతి తీసుకుంటారు, అక్కడి నుంచి, 8 కి మి, మిట్ట మార్గం ద్వారా వెళ్లే దామర్లకుంట చేరుకోగానే అక్కడ భక్తులకు నీటి వసతి ఉంటుంది, అటవీ మార్గంలోనే 2,కిమీ ప్రయాణం చేస్తే పె చ్చెరువు గూడెం చేరుకుంటారు, ఇక్కడ భక్తులకు అన్ని వసతులతో పాటు విసిరాతి తీసుకునేందుకు అధికారులు భారీ ఎత్తుగా ఏర్పాట్లు చేస్తారు, కొండ మార్గం ద్వారా 6.కిమీ, వెళ్తే మట్టం బావి చేరుకుంటారు, ఇక్కడ విశ్రాంతి తీసుకోవడంతో పాటు నీటి వసతి ఉంటుంది, ఇక్కడి నుంచి 3కిమీ, ప్రయాణం చేస్తే భీముని కొలను చేరుకోవచ్చు, ఇక్కడ ప్రక ృతి అందాలు చూపించే రమణి యమైన స్థలం ఇక్కడ వసతి నీటిసౌకర్యం ఉంటుంది, ఇక్కడ నుంచి అత్యంత కీలకము కష్టమైన మెట్ల మార్గం మొదలై 2.కిమీ సాగితే కైలాస ద్వారం చేరుకుంటారు, ఇక్కడ నీటి సౌకర్యం ఉంటుంది, ఇక్కడ నుంచి 4కిమీ, రోడ్డు మార్గం ద్వారా నడక సాగిస్తే శ్రీశేల క్షేత్రాన్ని చేరుకుంటారు, శ్రీశైల మల్లన్నను చేరుకోవాలంటే వెంకటాపురం నుంచి శ్రీశైలానికి 47 కిమి, దూరం నడక సాగించాల్సి ఉంటుంది,

**నల్లమల్లలో వెలసిన నాగులుటి వీరభద్రస్వామి క్షేత్రం.....** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లనుదర్శించు కునేందుకు కాలినడకన వెళ్లే భక్తులు తప్పనిసరిగా ఈ ఆలయంలో ముందుగా స్థానమాచరించి ప్రత్యేక పూజలు నిర్వహించి వెళ్తారు, శ్రీ భ్రమరాంబ మల్లి కార్జున స్వామి అమ్మవార్లకు ముందుగానే నాగులుటి వీరభద్ర స్వామివారిని భక్తులుదర్శించు కుంటారు, భీముని కొలను కైలాస ద్వారం హాట్ కేస్వరం మీదుగా సాక్షి గణపతి ని దర్శించుకుని దర్శించుకుని శ్రీశైల క్షేత్రానికి చేరుకుంటారు, శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లనుదర్శించుకునేందుకు ఎలాంటి ఆటంకాలు ఎదురుగా కాకుండాచూడాలనిస్వామివారినిమొక్కుకుంటారు.

**శివనామస్మరణంతో మారుమోగునున్న నల్లమల,...** మరి కొద్ది రోజుల్లో నల్లమల అడవి ప్రాంతం శివనామ స్మరణంతో మారుమోగ నుంది భక్తులు నల్లమల అందాలను తిలకిస్తూ చల్లని వాతావరణంలో హరహర శంభో శంకర అంటూ ఆధ్యాత్మిక తన్మయంలో మునిగీ తేలనున్నారు, లింగోదవే సమయానికి నల్లమల కొండల్లో వెలసిన శ్రీశైలం భక్తులు ఒడి ఒడిగా అడవి మార్గంలో సాగనున్నారు,

**అటవీ అధికారుల ఆంక్షలు..,..,..** శ్రీశైలం పాదయాత్రగా వెళ్లే భక్తులు ప్రతి ఏటా స్వేఛగా కాలి నడకన ముక్క %శీ%టేశుని చేరుకునేవారు అయితే ఈ ఏడాది అడవి అధికారులు ఆంక్షలు మధ్య నడక సాగనుంది, కేవలం కాలినడకన వెళ్లే భక్తులను మాత్రమే అడవిలోకి అనుమతి స్తున్నామని కాలినడక సాగించాలంటే కేవలం వెంకటాపురం గ్రామం నుంచి మాత్రమే అనుమతించడం జరుగుతుందని ఖరాఖండిగా చెబుతున్నారు, గతంలో బైర్లుటి, ఎస్ ఎన్ తాండ, తదితర ప్రాంతాల్లో ఎక్కడ వీలుంటే అక్కడ నుంచి అడవి మార్గంలోకి చేరుకొని పాదయాత్ర చేసేవారు ఏది ఏమైనా అడవి శాఖ అధికారుల ఆంక్షలు భక్తులకు ఇబ్బందికరంగా ఉంటాయని పలువురు భక్తులు చర్చించుకుంటున్నారు, ఎన్ని అడ్డంకులు వచ్చినా ఆ శివయ్య తోడుంటే చాలన వ్యయ ప్రసాలకు నోచుకొని జ్యోతిర్లింగాన్ని దర్శించుకోవడమే లక్ష్యంగా భక్తులకు పాదయాత్రకు సిద్ధమవుతున్నారు, శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల ను దర్శించుకునేందుకు ఏ లాంటి ఆటంకాలు ఎదురుగా కాకుండా చూడాల స్వామి వారిని మొక్కుకుంటారు,

## శ్రీ రేణుకాయల్లమ్మ అవ్వ రధోత్సవం

### జిల్లా ఉపాధ్యక్షులు వై ప్రదీప్ రెడ్డి,,,,

కోసిగి పల్లె వెలుగు ఫిబ్రవరి 17 కర్నూలు జిల్లాలో కోసిగి మండలంలో శ్రీ రేణుక ఎల్లమ్మ అవ్వ రథోత్సవం సోమవారం సాయంసంధ్య వేళ రమణీయంగా సాగింది. ముందుగా అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీస్సులు పొంది, తీర్థ ప్రసాదాలను స్వీకరించిన తరువాత అమ్మ వారి రథోత్సవంలో ముఖ్య నాయకులు వైయస్సార్ పి జిల్లా ఉపాధ్యక్షులు వై ప్రదీప్ రెడ్డి అమ్మవారిని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి వేలాదిమంది భక్తులు తరలివంచారు కోసి గి మండల అధ్యక్షులు మురళి రెడ్డి గ్రామ వైయస్సార్ నాయకులు



మహిళలు యువ నాయకులు డి.ఎస్.పి ఉపేంద్ర ఎస్సైలు కానిస్టేబుల్ పాల్గొన్నారు



## భారతీయ జనతా పార్టీ ప్రొద్దుటూరు టౌన్ రూరల్ రాజుపాలెం మండల అధ్యక్షులు నియామకం



ప్రొద్దుటూరు పల్లె వెలుగు . ఫిబ్రవరి. 17 భారతీయ జనతా పార్టీ గత కొన్ని రోజులుగా చేస్తున్నటువంటి సభ్యత్వ నమోదు కార్యక్రమం అయిన తర్వాత క్రియాశీలక సభ్యత్వాలను పూర్తిచేసుకుని తర్వాత కార్యక్రమంలో భాగంగా ప్రొద్దుటూరు టౌన్ అధ్యక్షులు, రూరల్ మండల అధ్యక్షులు, రాజుపాలెం మండల అధ్యక్షులు కు సంబంధించి ఎన్నిక నిర్వహించడం జరిగింది. స్థానిక గీతా ఆశ్రమం నందు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు వంగల శశి భూషణ్ రెడ్డి గారు మరియు జిల్లా క్రియాశీలక సభ్యత్వాల ప్రముఖ్ శ్రీనాథ్ రెడ్డి గారు సభ్యత్వాల ఆర్వో ప్రదీప్ రెడ్డి గారు జిల్లా ప్రధాన కార్యదర్శి సుబ్బారెడ్డి గారు, ప్రొద్దుటూరు పట్టణ సభ్యత్వాల ప్రముఖ్ జయలక్ష్మి గారు ఈ ఎన్నిక భాగాన్ని సమీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జరిగినటువంటి పోటీ నందు ప్రొద్దుటూరు టౌన్ 1 విభాగానికి వంకధార నరేంద్రరావు అధ్యక్షులుగా ఎన్నికయ్యారు పొద్దుటూరు టౌన్ 2 విభాగానికి పాలెం కిరణ్ కుమార్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు మండల అధ్యక్షులుగా సుదీర్ గారు ఎన్నిక కావడం జరిగింది. పొద్దుటూరు అసెంబ్లీ నియోజకవర్గం లో భాగంగా రాజుపాలెం మండలం అధ్యక్షులుగా ముళ్ళ అస్మత్ గారు ఎన్నిక కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అరకటవేముల హరినారాయణ గారు ప్రొద్దుటూరు అసెంబ్లీ కో కన్వీనర్ పర్లపాడు గౌరీ శంకర్ బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్ గారు ఎన్నిక కార్యక్రమంలో పాల్గొని అధ్యక్షులను ప్రకటించడం జరిగింది .అధ్యక్షుల నియామకం తర్వాత జిల్లా అధ్యక్షులు శశి భూషణ్ రెడ్డి గారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ భిన్నత్వంలో ఏకత్వంగా అందరినీ కలుపుకొని ముందుకెళ్తుంది అందుకే పొద్దుటూరు నియోజకవర్గ పరిధిలో ఉన్నటువంటి అధ్యక్షులను కుల మత భేదం లేకుండా నిష్పక్షపాత వైఖరితో పార్టీకి వారు చేసినటువంటి సేవలను ద ృష్టిలో పెట్టుకొని నియమించడం జరిగిందని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో గురు ప్రసాద్, రవిశంకర్, రామసుబ్బయ్య కొండయ్య, సుధాకర్ రెడ్డి, విక్రాంత్ ,ప ృథ్వినారాయణ మరియు భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## రీఓపెన్ అయిన ప్రజా దరఖాస్తులను తక్షణమే పరిష్కరించండి

**-పిజిఆర్ఎస్ కు 187 దరఖాస్తులు -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 17 . పల్లె వెలుగు ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించి నాణ్యతతో నిరీ?త కాల వ్యవధిలోపు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి.విష?చరణ్, డిఆర్ఓ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రత్యేక ద ృష్టి సారించి నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. 67 దరఖాస్తులు రీఓపెన్ అయ్యాయని వెంటనే క్షేత్రస్థాయిలో క్షుణ?ంగా పరిశీలించి అర్జీదారులకు సరైన రీతిలో పరిష్కార మార్గాలు చూపాలని సంబంధిత ఆర్డీఓలు, సర్వే అధికారులు, జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. దరఖాస్తులు రీఓపెన్ కాకుండా సంబంధిత అధికారులు ప్రజా సమస్యలను నిరీ?త వ్యవధిలోపు పరిష్కరించి తప్పనిసరిగా అర్జీదారునికి పరిష్కార నివేదికను అందజేసి అర్థమయ్యే విధంగా వివరించాలన్నారు. జిల్లాలో ఇంకా 7,644 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని పెండింగ్లో ఉన్నాయని వీటన్నింటిని బియాండ్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.జాయింట్ కలెక్టర్ సి. విష?చరణ్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ దరఖాస్తుల తో పాటు రెవెన్యూ సదస్సులు, రీసర్వేకు సంబంధించిన దరఖాస్తులు కూడ అధికంగా పెండింగ్ లో ఉన్నాయని వీటన్నింటిపై ప్రత్యేక ద ృష్టి సారించి నేపథ్యంలో నిరీ?త కాల పరిమితిలోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలు, తాసిల్దార్లను ఆదేశించారు.

## బళ్లారి, బెంగళూరు నూతన సర్వీసులు ప్రారంభం,,,,

### కూటమి ప్రభుత్వం వచ్చాక 23 ఆర్టీసీ బస్సులను తీసుకొచ్చాం,,,,

### నూతన ఆర్టీసీ బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ,,,,



ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 17 ఎమ్మిగనూరు ఏపీయస్ ఆర్టీసీ డిపో నందు నాలుగు నూతన బస్సులను (ఎక్స్ప్రెస్) ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి, జండా ఊపి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఈ బస్సులను బళ్ళారి, బెంగళూరు సర్వీసులుగా, ఈ బస్సులే కాకుండా ఇంకా 15 పల్లె వెలుగు బస్సులను తెప్పించి పల్లె పల్లెకు బస్సును ప్రారంభిస్తామని, ఇది వరకు ప్రభుత్వం బస్సులు కాదు కదా బస్సుల టైర్లు కూడా తెప్పించలేక పోయారని తన హయాంలో ఇది ఐదవ విడతగా బస్సులను తెప్పించామని ఏపీఎస్ఆర్టీసీ ఎమ్మిగనూరు డిపోకు 12 బస్సులు ఎక్స్ప్రెస్ అందులో నాలుగు శ్రీశైలం సర్వీసులకు నాలుగు బెంగళూరు సర్వీసులకు నాలుగు బళ్ళారి సర్వీసులకు వాడుకుంటున్నామని ఒకటి సూపర్ లగ్జరీ సర్వీసును హైదరాబాద్ కు వాడుతున్నామని తెలిపారు. ఇది ఏ కాకుండా హెయిర్ విత్ బస్సులుగా రెండు పల్లె వెలుగు సర్వీస్ లను గూడూరు కర్నూలుగా రెండు ఎక్స్ప్రెస్ సర్వీసులను సింగల్ స్టాప్ కర్నూల్ గా ఆరు సూపర్ లగ్జరీ బస్సులలో రెండు తిరుపతి రెండు బెంగళూరు రెండు నెల్లూరు సర్వీసులుగా వాడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ సి. మద్దిలేటి నాయుడు, మండల పట్టణ టీడీపీ నాయకులు, బందే నవాజ్, కౌన్సిలర్లు ఇస్సాకు, చంద్రన్న నందవరం మండల టిడిపి నాయకులు దేశాయ్ గురురాజ్, క్లస్టర్ ఇన్చార్జి కాసింవలి, ఈరన్న గౌడ్, రైస్ మిల్ నారాయణరెడ్డి చిన్న రాముడు, ఎస్సీ సెల్ అధ్యక్షులు దావీదు, శంకరమ్మ భార్గవ్ యాదవ్, పేట సామిల్ , డీలర్ దుబ్బన్న , మనోహర్ , పాల్గొన్నారు.

## విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులను అందజేసిన ఎన్ఎండి ఫిరోజ్



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 17 .పల్లె వెలుగు ఒంగోలు లోని పి వి ఆర్ గ్రౌండ్స్ లో నిర్వహించిన ప్రకాశం బాలోత్సవము ద్వితీయ పిల్లల పండుగ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి సుమారు 5 వేల మంది విద్యార్థులు తమ నైపుణ్యాలను కనబరిచేందుకు పోటీ పడ్డారు. ఈ పోటీల్లో స్ప్రింగ్ బోర్డు స్కూలు మరియు ఇండొ హై స్కూల్ విద్యార్థులు వివిధ విభాగాలలో పాల్గొని బహుమతులు గెలుపొందారు. ఎస్సే రైటింగ్ మరియు స్పెల్ బీ పోటీల్లో అస్మా తబస్సుం మొదటి బహుమతి గెలుపొందగా, మెమరీ టెస్ట్ పోటీల్లో జహియ అంజుం, ఈనోష్ మరియు మాన్విత్ కార్తీ ద్వితీయ బహుమతి గెలుపొందారు. విజేతలను అభినందించడానికి నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు టీడీపీ రాష్ట్ర యువనాయకులు ఎన్ఎండి ఫిరోజ్ హాజరై విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ పిల్లలు చదువుతో పాటు అన్ని రంగాలలో రాణించాలని, గెలుపు ఓటములతో సంబంధం లేకుండా ప్రతీ పోటీలలో పాల్గొనాలని, తల్లిదండ్రులకు మరియు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని, పిల్లలు మొబైల్ ఫోన్ వాడకం తగ్గించి బాగా చదివి రాబోయే పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర?త సాధించాలని అన్నారు. పాఠశాల కరస్పాండెంట్ డా. జె. వి. నారాయణ మాట్లాడుతూ విద్యార్థులకు బహుమతులు అందించి వారిని ప్రోత్సహించడానికి విచ్చేసిన ఎన్ఎండి ఫిరోజ్ గారికి క ృతజ్ఞతలు తెలియజేశారు. వచ్చే సంవత్సరం మరిన్ని విజయాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ చైతన్య, ప్రిన్సిపల్ శ్వేత, విద్యార్థినీ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు

మంగళవారం 18-02-2025

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు 71వ జన్మదిన వేడుకలు



## గ్రీన్ ఇండియా కార్యక్రమంలో భాగంగా చెట్లు నాటిన బి ఆర్ ఎస్ నాయకులు ముఖ్యఅతిథి పెద్ది సుదర్శన్ రెడ్డి

## చేతుల మీదుగాచీరలు పంపిణీ

**ములుగు జిల్లా బ్యూరో 17 పల్లె వెలుగు** ఈరోజు బి ఆర్ ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు ఆధ్వర్యంలో భాగ్య తండాలో మాజీ ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి 71వ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది.. ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి వేడుకలు పాల్గొన్నారు. ఈ సందఠరేగా బి ఆర్ ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం జరుగుతున్న సమయంలోకెసిఆర్ భాగ్యతండా లో జరిగిన విషాదం చూసి సంకల్పించిన సంకల్పం తో పుట్టిన కల్యాణలక్ష్మి కార్యక్రమం మరియు ఎన్నో సంక్షేమ పథకాలను మన రాష్ట్రానికి ఇవ్వడం జరిగింది. కానీ ప్రస్తుత ప్రభుత్వం కే. సి. ఆర్ ఆనవాళ్లు లేకుండా చెయ్యాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కుట్రలు చేస్తుంది. కానీ మీరు కాదు కదా మీ హై కమాండ్ వచ్చిన కూడా కే. సి. ఆర్ ఆనవాళ్లు చేరిపివెయ్యలేరు అని ఈ సందర్బంగా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం అనంతరం బి ఆర్ ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ బాబు చేతుల మీదగా మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది. అలాగే గ్రీన్ ఇండియా కార్యక్రమంలో భాగంగా లక్ష్మణ్ బాబు మరియు పెద్ది సుదర్శన్ రెడ్డి అలాగే నాగజ్యోతి భూక్య జంపన్న మొక్కలు నాటి ప్రతి ఒక్కరూ ప్రక ృతికి సహకరించాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి మాజీ గ్రంథాలయ చైర్మన్ గోవింద్ , ములుగు జిల్లా నియోజకవర్గ నాయకులు లిభూక్య జంపన్న మసరగాని



వినయ్ కుమార్ అడ్వకేట్ మాజీ సర్పంచ్ , మండల అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్ గారు, వివిధ తాజా మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు, టిఆర్ఎస్ యువ నాయకులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# రీ వ్యాస ప్రతిష్టాన్ సేవా సంఘం -వరంగల్ వారి ఆధ్వర్యంలో శ్రీ భండారు సదశివారావు స్మరకార్థం కవి సమ్మేళన

## సమ్మేళనం లో పాల్గొన్న ములుగు కవులు(రచయితలు )



**ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 17 పల్లె వెలుగు** శ్రీ వ్యాస ప్రతిష్టాన్ సేవా సంఘం – వరంగల్ వారి ఆధ్వర్యంలో శ్రీ భండారు సదశివారావు స్మరకార్థం కవి సమ్మేళనం నిర్వహించడం జరిగింది. ఇందులో ములుగు నుండి కొ%శీ%డ్లే శ్రీనివాస్, కొత్తపల్లి పోషన్న మరియు బైకని రాజు పాల్గొని" హిందువుగా జీవించు – హిందువునని గర్వించు అనే అంశం పై తమ కవితలు వినినిపించారు. విజేతలుగా నిలిచిన వీరికి ముఖ్య అతిథుల చే సన్మానం పొంది బహుమతులు అందుకున్నారు.ఈ కార్యక్రమం వరంగల్ హంటర్ రోడ్ లోని శ్రీ వ్యాస ఆవాసం లో నిర్వహించడం జరిగింది. మొదట బండారు ఉమామహేశ్వర్ రావు అధ్యక్షత వహించగా, నగర ప్రధాన కార్యదర్శి తాడి చెర్ల రవి కవి సమ్మేళనం నిర్వహించడం జరిగింది. కార్యక్రమం లో ఇంకా వరంగల్ విభాగ్ సంఘ చాలకులు ( ఆర్ ఎస్ ఎస్ ) ఆచార్య శ్రీ చిలుకమారి సంజీవ, ప్రముఖ వైద్యులు డాక్టర్ బి శివసుబ్రహ్మణ్యం తో పాటు రచయిత లు ఐతా చంద్రయ్య, వరిగొండ కాంతారావు పాల్గొని స్మారకోపన్యాసం చేశారు.





# ఉద్యమ పోరాట ఫలితమే ములుగు జిల్లా ఏర్పాటు ములుగు జిల్లా సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ముంజాల బిక్షపతి గౌడ్





## ములుగు జిల్లాను ప్రకటించి ఆరు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందఠరేగా స్వీట్స్ పంపిణీ

**ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 17పల్లె వెలుగు**

ఈరోజు ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ములుగు జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసిన ములుగు జిల్లా సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ అనంతరం ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లా ఉద్యమం మొదటగా విద్యార్థుల ఆధ్వర్యంలో ములుగు జిల్లా ఉద్యమం ప్రారంభించినాము అని ముంజల అన్నారు ములుగు జిల్లా సాధన ఉద్యమానికి ప్రారంభంలో ఉపాధ్యాయులు లాయర్లు డాక్టర్లు విద్యార్థి సంఘాలు మొదటగా ఉద్యమంలో పాల్గొన్నారని ఆయన అన్నారు మేధావులు ములుగు జిల్లా ఉద్యమంలో ప్రారంభంలో ఉన్నారని ముంజల అన్నారు ములుగు జిల్లా ఉద్యమంలో అక్రమ అరెస్టులు కేసులు నిత్య నిర్బంధం ఎదుర్కొన్నాం ఎన్నో అవమానాలు పడ్డాం ధర్నాలు రాస్తారోకోలు అమరనా దీక్షలు సెల్ టవర్ ఎక్కడం పెట్రోల్ మీద పోసుకోవడం ఎన్నో ఉద్యమ పోరాట ఫలితమే ములుగు జిల్లా చివరకు మంత్రి చందులాలతో గొడవ చంద్రలతో మంత్రి చందులాలతో గొడవ రాష్ట్ర సంచలనం అని ముంజల అన్నారు తరువాత మలిదశ ఉద్యమంలో రాజకీయ నాయకులు రావడం జరిగింది మేడారం సమ్మక్క సారక్క సన్నిధిలో రాజకీయ జేఏసీ ఏర్పాటు రాజకీయ జేఏసీ అఖిలపక్ష అధ్యక్షులుగా ముంజాల బిక్షపతి గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది అప్పుడు సీతక్క పోడెం వీరయ్య ఆధ్వర్యంలో సమ్మక్క సారక్క వనదేవుల సాక్షిగా ఎన్నుకోవడం జరిగినది మరో తెలంగాణ ఉద్యమాన్ని నడిపినము అందుకే అంటున్నాం ఉద్యమ పోరాట ఫలితమే ములుగు జిల్లా ప్రజల ఆకాంక్ష మేరకే ములుగు జిల్లా ములుగు జిల్లాతో పాటుగా మల్లంపల్లి మండలం పోరాట ఫలితమే మల్లంపల్లి మండలం గిరిజన యూనివర్సిటీ మెడికల్ కళాశాల ములుగు మున్సిపాలిటీ బస్సు డిపో పోరాట ఫలితమే అని ముంజల బిక్షపతి గౌడ్ అన్నారు

ములుగు జిల్లా సాధన సమితి వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి నూనె శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులను ములుగు జిల్లా ఉద్యమకారులను ఏ ప్రభుత్వము గుర్తించడం లేదని ఆయన అన్నారు ఉద్యమకారులను గుర్తించి నామినేట్ పోస్టులు ఇవ్వాలని ఆయన అన్నారు వచ్చే స్థానిక ఎన్నికలలో కూడా మాకు అవకాశం కల్పించాలని నూనె శ్రీనివాస్ అన్నారు మేము చిన్నప్పటినుండి ఉద్యమకారులమే ముంజల బిక్షపతి గౌడ్ కూడా చిన్నప్పటినుండి ఉద్యమకారుడే కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తిస్తామని హామీ ఇవ్వడం జరిగినది ఇచ్చిన హామీని అమలు చేయాలని నూనె శ్రీనివాస్ అన్నారు ఈరోజు ములుగు జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసిన వారిలో పాల్గొన్నవారు ఆ ఉద్యమకారులు గుండ మీది వెంకటేశ్వర్లు ములుగు జిల్లా సానసమితి నాయకులు పల్లెర్ల సతీష్ మొగల్చర్ల రమేష్ కలువల సంజీవ కాకి రవిపాల్ గార్ల ఆధ్వర్యంలో ములుగు జిల్లా ఏర్పడి ఆరు సంవత్సరాలు పూర్తి చేసుకుని ఏడవ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందఠరేగా ములుగు జిల్లా ఆవిరావే ఉత్సవాలు ములుగు జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది

# ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను మర్యాదపూర్వక కలిసిన ఎస్సై

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి పల్లె వెలుగు** దొర్నిపాడు మండలంకు నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన హనుమంత రెడ్డి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భార్గవ్ రామ్ దంపతులను మర్యాదపూర్వకంగా కలిసి క ృతజ్ఞతలు తెలిపి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు అనంతరం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ నూతనంగా నియమితుడైన ఎస్సై హనుమంత రెడ్డికి అభినందనలు తెలుపుతూ దొర్నిపాడు మండలం మా సొంత మండలం ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించాలని అసాంఘిక కార్యకలాపాలు చేసే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు...





# వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి పరీక్షలు

**ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 17పల్లె వెలుగు**

రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మరియు కుటుంబ సంక్షేమ కమిషనర్ ఆదేశానుసారము రాష్ట్రవ్యాప్తంగా స్కూల్ విద్యార్థులకు ఐ స్క్రీనింగ్ ను ఆర్ బి ఎస్ కే ప్రోగ్రాం కార్యక్రమం ద్వారా ఈరోజు వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం సమావేశ మందిరంలో పాఠశాల విద్యార్థులకు ఐస్క్రీనింగ్ నిర్వహించడము జరిగింది. ములుగు జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరెంటెంట్ డాక్టర్. జగదీశ్వర్ మాట్లాడుతూ, కంటి సమస్యలున్న స్కూల్ విద్యార్థులను నిర్దిష్టమైన ప్రణాళికలను తయారు చేసుకొని ,ప్రణాళిక బద్ధంగా ఒక్కొక్క రోజు 100 మంది విద్యార్థులకు స్క్రీనింగ్ నిర్వహించాలని, సూచించారు. స్కూల్ విద్యార్థుల ఐ స్క్రీనింగ్ వైద్య ఆరోగ్యశాఖ, వైద్య విద్య శాఖ మరియు వైద్య విధాన పరిషత్ లు సంయుక్తంగా నిర్వహిస్తున్నామని, మొదటి రెండు దఫాలలో ప్రభుత్వ స్కూల్లో ఆశ్రమ, బీసీ వెలేర్, ఎస్సీ వెలేర్, ట్రైబల్ వెలేర్, మైనార్టీ వెలేర్ మరియు కస్తూరిబా గాంధీ బాలిక స్కూళ్లలో కంటి సమస్యలపై స్క్రీనింగ్ నిర్వహించి 1427 మంది పిల్లలకు కంటి సమస్యలు ఉన్నట్లు గుర్తించి నామని, ఆర్ బి ఎస్ కే వాహనాల ద్వారా స్కూలు విద్యార్థులను జిల్లా కేంద్రంలోని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి తీసుకువచ్చి రీ – స్క్రీనింగ్ చేస్తున్నామని ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆర్ బి ఎస్ కే ప్రోగ్రాం అధికారి డాక్టర్. రణధీర్ తెలిపారు. ములుగు ప్రధాన ఆస్పత్రి కంటి వైద్య నిపుణులు డాక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి ,డాక్టర్. ఆఫ్రిన్, ఆప్తల్మిక్ ఆఫీసర్స్ తిరుపతి, గోపాల్ రెడ్డిలు స్కూల్ విద్యార్థులకు ఐ,రీ– స్క్రీనింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కే కోఆర్డినేటర్ డాక్టర్. నరహరి ఆర్ బి ఎస్ కే వైద్యులు డాక్టర్. శ్రీనివాస్, డాక్టర్. వెంకటేష్ డాక్టర్. నవీన్ , డెమో సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర? సంపత్ రావు, సబ్ యూనిట్ ఆఫీసర్ సాంబయ్య, ఫార్మసిస్టులు, డీఈవో అనిల్ మరియు ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



# కుంభమేళాలో కొనసాగుతున్న భక్తుల తాకిడి... 52 కోట్ల మంది పుణ్య స్నానాలు

### ప్రయాగ్‌రాజ్ లో జరుగుతున్న మహాకుంభమేళాకు రికార్డుస్థాయిలో భక్తులు

### జనవరి 13న ప్రారంభమైన మహాకుంభమేళా

### ఈ నెల 26 వరకు కొనసాగనున్న ఆధ్యాత్మిక కార్యక్రమం

యూపీలోని ప్రయాగ్‌రాజ్ లో జరుగుతున్న మహా కుంభమేళాకు దేశ విదేశాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు పోటెత్తుతున్నారు. కోట్లాదిగా త్రివేణి సంగమంలో పవిత్ర స్నానాలు ఆచరిస్తున్నారు. ఈ క్రమంలో కుంభమేళా ప్రారంభమైన గత నెల 13వ తేదీ నుంచి ఇప్పటి వరకూ రికార్డు స్థాయిలో భక్తులు ప్రయాగ్‌రాజ్‌ను సందర్శించినట్లు అధికారులు వెల్లడించారు.

త్రివేణి సంగమంలో ఇప్పటి వరకూ 52 కోట్ల మందికిపైగా భక్తులు పుణ్య స్నానాలు ఆచరించినట్లు యోగి ఆదిత్యనాథ్ సర్కార్ ప్రకటించింది. దీంతో ప్రపంచంలోనే ఇంత మంది భక్తులు పాల్గొన్న మొదటి కార్యక్రమంగా కుంభమేళా రికార్డు స ృష్టించింది. కాగా, జనవరి 13న ప్రారంభమైన మహాకుంభమేళా... ఈ నెల 26 వరకు కొనసాగనుంది. దాదాపు 45 రోజుల పాటు జరిగే ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ప్రపంచం నలుమూలల నుంచి దాదాపు 40 కోట్ల మంది భక్తులు వస్తారని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ముందుగా అంచనా వేసింది. అయితే, అంచనాలకు మించి భక్తులు తరలివస్తున్నారు.



# మృతుడు కొండయ్య కుటుంబాన్ని పరామర్శ..

### ములుగు నియోజకవర్గ మాజీ జడ్పీ చైర్ పర్సన్ %ఠ% ములుగు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బడే నాగజ్యోతి

**ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 17 పల్లె వెలుగు** ములుగు జిల్లా మదనపల్లి గ్రామ వాస్తవ్యులైన పోలబోయిన కొండయ్య మరణించగా వారి యొక్క కుటుంబాన్ని పరామర్శించి వారి యొక్క భార్య అయిన సమ్మక్కకు మనో ధైర్యం చెప్పి బిఆర్ఎస్ పార్టీ మీ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటుందని జెడ్పి చైర్ పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల



బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సానికొమ్ము రమేష్ రెడ్డి ఎంపీటీసీల ఫోరం ములుగు జిల్లా మాజీ అధ్యక్షులు పోరిక విజయరామ్ నాయక్ మండల ప్రధాన కార్యదర్శి భూక్య మురళి ఆకుతోట చంద్రమౌళి మాజీ మండల పార్టీ అధ్యక్షులు గరిఘ రఘు వేములపల్లి బిక్షపతి గొర్రె సమ్మయ్య తాళ్ల సాంబయ్య లక్ష్మీనరసయ్య తదితరులు పాల్గొన్నారు

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com